

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 247, పేజీలు : 12 వెల : 6.50


**మణిపూర్‌లో మళ్లీ హింస: ఇళ్లు దగ్ధం చేసిన దుండగులు** 5లో

**సిక్కింలో తగ్గని వరదలు: 100మందికి పైగా అదృశ్యం**

# పెండింగ్ నిధులివ్వండి

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం జగన్

## సంక్షేమ కార్యక్రమాలకు సహకరించాలని వినతి

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి ఇంకా పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు. గురువారం ఢిల్లీలో రెండు రోజుల పర్యటన నిమిత్తం సీఎం జగన్ తాడేపల్లి నుంచి ఉదయం 10గంటలకు బయలు దేరి,10.30గంటలకు విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ నుంచి మధ్యాహ్నానికి ఢిల్లీ చేరుకున్న సీఎం జగన్‌కు పార్టీ ఎంపీలు,ఇతర నాయకుల నుంచి ఘనస్వాగతం లభించింది.అక్కడ నుంచి ఆయన జనపథ్‌లోని తన నివాసగృహానికి చేరుకున్నారు. నిర్దేశిత షేడ్యూల్‌ను అనుసరించి ఆయన సాయంత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకోవాల్సి ఉంది.రేపు వామపక్ష ఉగ్రవాదానికి వ్యతిరేకంగా హోంశాఖ నిర్వహించే ముఖ్యమంత్రుల సదస్సులో ఆయన పాల్గొంటారు.ముందుగా నిర్ణయించినట్లే తన ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం జగన్ ఈ రోజు సాయంత్రం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు.ఆమెతో సుమారు గంటపాటు పలు అంశాలు చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు కేటాయించాలని కోరారు.కీలకంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టు ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి నిధులు సుమారు రూ.రెండువేల కోట్లు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వాలని సీఎం జగన్ ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని,ఇందుకు కేంద్రం నుంచి నిధులను ఇచ్చి సహకరించాలని కోరారు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబం ధించి నిధులను సద్వినియోగం చేస్తుందన్నారు.రాష్ట్రం ఈ విద్యా సంవత్సరం నుంచి అయిదు వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభించామని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం నుంచి అవసరమైన నిధుల విషయంలో సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.మరో మూడు వైద్యకళాశాలల నిర్మాణం పూర్తయినందున వాటిలో తరగతుల ప్రారంభానికి సహకరించాలని కోరారు. వచ్చే విద్యాసంవత్సరంలో ఇవి అందు ≫2



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను అందచేస్తున్న సీఎం జగన్

# సాహిత్య నోబెల్ విజేత

## నార్వే రచయిత జాన్ ఫోస్సే




**స్టాక్‌హోం, అక్టోబరు 5:** ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మంగా భావించే నోబెల్ పురస్కారాల ప్రకటన కొనసాగుతోంది. తాజాగా సాహిత్యం కేటగిరిలో 2023 సంవత్సరానికి నోబెల్ బహుమతిని గురువారం ప్రకటించారు. నార్వేకు చెందిన రచయిత జాన్ ఫోస్సేను ఈ యేడాది సాహిత్య నోబెల్ అవార్డు వరించింది. ఇప్పటికే రసాయన శాస్త్రం, భౌతిక, వైద్య రంగాల్లో నోబెల్ అవార్డులను ప్రకటించారు. తాజాగా సాహిత్యంలో నోబెల్ ప్రకటించారు. శాంతి కేటగిరిలో నోబెల్ ప్రకటించాల్సి ఉంది. రచయిత జాన్ ఫోస్సే రాసిన వినూత్ననాటకాలు, గద్యాలు మాటల్లో చెప్పలేని ఎన్నో అంశాలకు గళంగా మారాయని స్వీడిష్ అకాడమీ తెలిపింది. జాన్ ఒలావ్ ≫2

# చంద్రబాబు రిమాండ్ 19 దాకా పొడిగింపు

## బెయిలు పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితునిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిమాండ్‌ను మరో రెండు వారాలపాటు విజయవాడ ఏసీబీ కోర్టు గురువారం పొడిగించింది. ఈ కేసులో చంద్రబాబు ఇప్పటికే 20రోజులపైగా రిమాండ్‌లో ఉంటున్నారు. వాస్తవానికి విజయవాడ ఏసీబీ కోర్టు పూర్వపు ఉత్తర్వులను అనుసరించి ఆయన బెయిల్ గడువు నేడు ముగియవలసి ఉంది.ఈ క్రమంలో చంద్రబాబు రిమాండ్‌ను పొడిగించాలని ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు చేసింది.దీనిని పరగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు జ్యూడిషియల్ కస్టడీని ఈ నెల 19కి వరకు పొడిగించింది.రిమాండ్ పొడిగింపుకు ముందు చంద్రబాబును రాజమండ్రి జైలు అధికారులు వర్చువల్‌గా ఏసీబీ కోర్టు న్యాయవాది ఎదుట ప్రవేశపెట్టారు.ఆయనకు రిమాండ్‌లో లభిస్తున్న ఇతరంశాలపై న్యాయవాది వివరంగా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.తనకు జైలులో సదుపాయాలు సక్రమంగానే ఉన్నాయని,ఈ కేసులో తాను నిర్దోషినని,రాజకీయ కక్షలతో ఇరికించారని బాబు న్యాయమూర్తికి మరో పర్యాయంతో తెలిపినట్లు సమాచారం.కేసులో అభియోగాల విచారణ క్రమంలోనే ఆయనను రిమాండ్‌లో ఉంచినట్లు, బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరుగుతున్నట్లు న్యాయమూర్తి ఆయనకు వివరించినట్లు సమాచారం. ఈ పరిణామాలకు ముందు చంద్రబాబు బెయిల్ పిటిషన్,సీఐడీ కస్టడీకి అనుమతి పిటిషన్లపై ఏసీబి కోర్టులో వాదోపవాదాలు జరిగాయి.చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయ వాది ప్రమోద్‌కుమార్ దూబే ≫2





ఫైబర్‌నెట్ కేసు: బాబు ముందస్తు

# బెయిల్‌పై తీర్పు రిజర్వు

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. గురువారం చంద్రబాబుకు బెయిల్ మంజూరు అంశంపై వాద,ప్రతివాదనలు జరిగాయి. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్ద లూథ్రా, సిద్దార్ద అగర్వాల్ హైకోర్టులో వాదనలు వినిపించారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ వాదనల వినిపించారు..ప్రభుత్వ విధాన నిర్ణయాలకు బాబును బాధ్యుడిని చేయడం సరికాదని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించారు. రాజకీయ కక్షతో మాత్రమే కేసు నమోదు చేసారని కోర్టుకు వివరించారు.రెండేళ్ళ కితం కేసు పెట్టి చంద్రబాబుకు నోటీసులు ఇవ్వలేదని, హఠాత్తుగా ఆయన పేరును చేర్చారని న్యాయస్దానం దృష్టికి తీసుకొ ≫2

# జగన్ పాపాలు 'సీమ'కు శాపాలు

## సర్కారు వైఫల్యం వల్లనే కృష్ణానదీ జలాల కేటాయింపులపై పునఃసమీక్ష: లోకేష్

**అమరావతి, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి చేస్తున్న పాపాలు రాయలసీమకు శాపాలుగా మారుతున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేస్తున్న నేరాలు, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకి ఉరివేస్తున్నాయని వ్యాఖ్యానించారు. అక్రమాస్తుల కేసుల మాఫీ కోసం రాష్ట్రానికి 'ప్రత్యేకహోదా' వదులుకున్నారని అన్నారు. రుషికొండ గుండు కొట్టిన కేసు తప్పించుకునేందుకు విశాఖ రైల్వేజోన్‌కి నీళ్లొదిలారన్నారు. బాబాయ్‌ని చంపించేసిన కేసులో తమ్ముడిని రక్షించుకునేందుకు ఏకంగా ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేశారన్నారు.. రాయలసీమ బిడ్డనంటూ కేన్సర్ గడ్డలా పీడిస్తున్నారని అన్నారు. జగన్ సర్కారు దారుణ వైఫల్యం వల్లే కృష్ణాజలాల కేటాయింపులపై పున:సమీక్ష జరుగుతోందని అన్నారు. ప్రజలారా జగన్‌కు ఇచ్చిన ఒక్క చాన్స్‌తో ఏమేమి కోల్పోయారో గుర్తించాలని, రాయలసీమ సాగు, మంచినీటి అవసరాలు తీర్చేకృష్ణా జలాల్లో న్యాయబద్ధమైన వాటా కోల్పోతే రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు.

**జగన్ సైకోయిజం ఆయన కార్యకర్తలకూ అంటుకుంది: నారాయణపై దాడి అమానుషం :** జగన్‌రెడ్డి సైకోయిజం వైకాపా కార్యకర్తలకూ అంటుకుందని, రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసానికి పాల్పడుతూ ప్రశ్నించే ప్రతిపక్షనేతల్నే కాకుండా ప్రజల్ని కూడా హింసిస్తూ సైకో జగన్ తన శాడిజం చూపిస్తున్నారని టిడిపి ≫2





## ప్రభుత్వ చీఫ్‌విప్‌గా గ్రంధి శ్రీనివాస్

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై గత ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన గ్రంధి శ్రీనివాస్‌కు ఎట్టకేలకు సీఎం జగన్ కీలక పదవిని ఇచ్చారు.ఆయనకు శాసనసభలో ప్రభుత్వచీఫ్ పదవి లభించింది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆ మేరకు గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేసారు.2019లో పవన్ కల్యాణ్‌పై గ్రంధి శ్రీనివాస్ అనుహ్య విజయం సాధించారు.త్రిముఖ పోటీని తట్టుకుని పవన్‌పై విజయం సాధించారు.ఇటీవల పవన్ భీమవరం వారాహియాత్రలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తిప్పికొట్టారు.చేతనైతే తనపై మళ్ళీ పోటీ చేసి, గెలిచితీరాలని చాలెంజ్ చేసారు. సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే శ్రీనివాస్‌కు రాష్ట్రమంత్రివర్గంలో స్దానం లభిస్తుందని అందరు భావించారు. ఎన్నికల సమయంలో గ్రంధిని మంత్రివర్గంలో చేర్చుకుంటానని సీఎం జగన్ స్వయంగా తెలిపారు.అయితే కారణాంతరాల వలన అది సాధ్యం కాన్పటికి గ్రంధి పార్టీ పట్ల,సీఎం జగన్ పట్ల అతి విదేయతతో ముందుకు సాగుతున్నారు. ఆ క్రమంలో గ్రంధికి ప్రభుత వ్విప్ పదవి లభించింది.శాసన మండలిలో ప్రభుత్వ విప్‌లుగా లేళ్ళ అప్పిరెడ్డి,మెరిగ మురళీధర ,పాలవలస విక్రాంత్‌ను ప్రభుత్వవిప్‌గా నియమించారు.

# టిడిపి-జనసేన కూటమికి భయపడుతున్న అధికార పార్టీ

**ముదినేపల్లి బహిరంగసభలో పవన్**

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ తెలుగుదేశం- జనసేన కూటమికి భయపడుతుందని జెఎస్పీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ అన్నారు.వారాహి యాత్రలో భాగంగా ఆయన ముదినేపల్లిలో జరిగిన బహిరంగ సభలో గురువారం మాట్లాడుతూ రాష్ట్రంలో 175కి 175 సీట్లు సాధిస్తామని జగన్‌రెడ్డి పార్టీ చెబుతుందన్నారు.మరి టీడీపీతో తమ పార్టీ పొత్తు పెట్టుకుంటే ఎందుకు జంకుతుందన్నారు.మొత్తం సీట్లు మీకు వస్తే మా గురించిన ఆలోచన మీకేందుకు అన్నారు.ఎన్డీయే కూటమిలో తాముంటే మీకెందుకు,ఉండకపోతే మీకెందుకు అన్నారు.సీఎం జగన్ అద్భుతంగా పరిపాలిస్తే,వచ్చే ఎన్నికల్లో గెలవాలికదా అన్నారు. మీరు మా పొత్తును చూసి భయపడుతున్నారంటే,మాకు బలం ఉందని అంగీకరించినట్లు కదా అంటూ అధికార పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్రంలో అభివృద్ధి అంటూ జరుగలేదన్నారు.రోడ్లు వేయలేని దుస్దితిలో ఏపీ ప్రభుత్వం ఉందన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని ముఖ్యమంత్రి జగన్‌కు ఓట్లు వేయాలా? అన్నారు.వైకాంగ్రెస్ పార్టీకి ఇంకా అయిదునెలల సమయమే ఉందన్నారు.ఎన్నికలు వచ్చే నాటికి ఆ పార్టీ జనంలో బలహీనపడుతుందన్నారు.వైకాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు, తమకు సలహాలు ఇస్తున్నారన్నారు.2009లో వైఎస్ రాజశేఖరరెడ్డిని ఎదుర్కొని నిలబడిన వాడినన్నారు.ఓడిపోయినా హైదారాబాద్‌లోనే ఉన్నా ఎక్కడికి పారిపోలేదన్నారు.జగన్ పరిస్దితి ఓటమికి ముందు హిట్లర్ పరిస్దితిలా ఉం దన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 175 కాదు, 15 సీట్లు కుడా రావన్నారు. ఏపీలో పరిస్దితులు దారుణంగా ఉన్నా,తానేప్పుడు ప్రధానికి వైఎస్ జగన్ ఇబ్బంది పడుతున్నారని చెప్పలేదన్నారు.నా నేల కోసం నేను పోరాడుతాను,అంతే కాని దేహీ అని ఎవ్వర్ని అడగనన్నారు.ఓట్లు కొనడానికి నా దగ్గర డబ్బులు లేవని పునరుద్ఘాటించారు.తమ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం ధరలు తగ్గిస్తామన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ రహిత ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.మద్యం మొత్తం నిషేదిస్తామని అబద్దపు మాటలు చెప్పనన్నారు.మహిళలు ముందుకొచ్చి అడిగినచోట మద్యం నిషేదిస్తామన్నారు.సర్పంచిలు మద్య నిషేదం కోరితే అదనపు నిధులిస్తామన్నారు.వారసత్వపు రాజకీయాలతో తనకేం ఇబ్బంది లేదన్నారు. అదే వారసత్వంతో పంచాయితీలు పెద ≫2



# హైకోర్టులో బుద్దా వెంకన్నకు ఊరట



**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో టీడీపీ మాజీ మాజీ ఎంఎల్సీ బుద్దా వెంకన్నకు ఊరట లభించింది.ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ,కొడాలి నానిపై అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ పేర్ని నాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణాజిల్లా ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ కేసులో తనను అక్రమంగా అరెస్ట్ చేసే ప్రయత్నం జరుగుతుం దని బుద్దా వెంకన్న హైకోర్టును ఆశ్రయిం చారు.తనపై నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలంటూ బుద్దా వెంకన్న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్దానం వెంకన్నను అరెస్ట్ చేయకుండా 41ఏ నోటీసు ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది.బుద్దా వెంకన్న మాజీ మంత్రి కొడాలినాని,ఎమ్మెల్యేలపై చేసిన ఆరోపణలుతీవ్రవివాదస్పదంగా మారాయి. ఈ క్రమంలో ఆయనపై కొందరు చేసిన ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసారు.తనపై అక్రమంగా రాజకీయకక్షతో కేసు నమోదు చేసారని బుద్దావెంకన్న మీడియాఎదుట వాదించారు.

# భార్య, పిల్లలను కాల్చి చంపి హెడ్‌కానిస్టేబుల్ ఆత్మహత్య

**కడపలో కలకలం రేపిన ఘటన, వివాహేతర సంబంధమే కారణం!**

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ, ఉప ముఖ్యమంత్రి, మేయర్**

**అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం : జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్**

**కడప క్రైం, అక్టోబరు 5, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధం, ఆర్థికపరమైన ఇబ్బందులు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలుకడప నగరంలోని ఓ హెడ్‌కానిస్టేబుల్ కుటుంబాన్ని బలి తీసుకున్నాయి. రెండో భార్యకు ఆస్తి చెందాలనే కారణంతో అగ్రిమెంట్లు, డాక్యుమెంట్లు రాయించిన హెడ్‌కానిస్టేబుల్ తన మొదటి భార్య, ఇరువురు పిల్లలను బుధవారం అర్ధరాత్రి తుపాకీతో కాల్చి చంపాడు. ఆపై తాను అదే తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడం సంచలనం కలిగించింది.



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పి సిద్ధార్థ్ కౌశల్

రెండో భార్య ఒత్తిళ్ల కారణంగానే కానిస్టేబుల్ ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కడప నగరంలో సంచలనం రేకెత్తించిన ఈ హృదయ విదారక హత్యలు, ఆత్మహత్యలపరంపరకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కడప జిల్లా పులివెందుల ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు 1993లో కానిస్టేబుల్‌గా పోలీసుశాఖలో విధుల్లో చేరాడు. కడప జిల్లాలోని సిద్దవటం, చిన్నచౌకు, టుటౌన్‌లో పని చేశారు. రెండు సంవత్సరాలుగా టుటౌన్‌లో హెడ్ కానిస్టేబుల్ (రైటర్‌గా) పని చేస్తున్నాడు. కడపలోని స్థానిక కోఆపరేటీవ్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య మాధవి, కుమార్తెలు లిఖిన్య, అభిఘ్న ఉన్నారు. పెద్దకుమార్తె తిరుపతిలో మెడిసిన్ చదువుతుండగా 2వ కుమార్తె స్థానికంగా ఓ స్కూల్లో పదో తరగతి చదువుతోంది. అయితే వెంకటేశ్వర్లు భార్యకు తెలియకుండా స్థానిక రాజారెడ్డివీధిలో రమాదేవి అనే మహిళను 2వ వివాహం చేసుకున్నట్లు సమాచారం. బుధవారంరాత్రి 10.30 గంటల సమయంలో విధులు నిర్వహించుకొని ఇంటికి వచ్చాడు. తిరిగి 12గంటల ప్రాంతంలో పోలీసు స్టేషన్‌కువెళ్లి సర్వీసు రివాల్వర్ తీసుకొని ఇల్లు చేరాడు. పోలీసు స్టేషన్‌లో తుపాకులు, ఇతర ఆయుధాలకు కస్టోడియన్‌గా ఉండడంతో ఆయన దగ్గరే ఆ గదికి చెందిన తాళాలు పెట్టుకునేవాడు. ఆ కారణంచేతనే నేరుగా ఆయుధాల గదిలోకి వెళ్లి తుపాకీ తీసుకొని అర్ధరాత్రి ఇల్లు చేరుకున్న వెంకటేశ్వర్లు ఆ సమయంలో నిద్రమత్తులో ఉన్న భార్య మాధవి, ఇద్దరు కుమార్తెలను తుపాకీతో నుదుటిపై మూడు రౌండ్లు ≫2



భార్య మాధవితో వెంకటేశ్వర్లు(ఫైల్)



సెంట్రల్ పవర్ ఇంజినీరింగ్ సర్వీసు అధికారులు గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలుసుకొన్న దృశ్యం

# చంద్రబాబు రిమాండ్ 19 దాకా పొడిగింపు

≫ వాదనలు వినిపించారు.సీఐడీ తరపున ఏఏజీ పొన్నవేలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.ఈ కేసులో నేరారోపణను ఎదుర్కొంటున్న చంద్రబాబు తరపు సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్ కుమార్ దూబే వాదిస్తూ స్కిల్ స్కామ్ కేసంతా ఆధారాలు లేనిదన్నారు.సీఐడీ సరైన ఆధారాలు లేకుండా.ముందస్తు నోటీసులు ఇవ్వకుండా చంద్రబాబును అరెస్ట్ చేసిందన్నారు,ఈ కేసులో ఎటువంటి తప్పిదాలు లేవన్నారు.చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని వాధించారు.చంద్రబాబుకి బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు వాదిం చారు.ఈ కేసులో రూ.341కోట్లు వరకు అవినీతి జరిగిందని,ఆ మొత్తంలో కొంత టీడీపీ ఖాతాకు జమ అయినట్లు పొన్నవోలు ఏసీబీ న్యాయమూర్తికి వివరించారు.ఎట్టి పరిస్దితుల్లో బాబుకు సీఐడీ పూర్తి విచారణ చేసేంతవరకు బెయిల్ ఇవ్వకూడదని పొన్నవోలు వాదించారు. సీఐడీ ఆరోపణలన్ని కట్టుకధలు లాంటివని,దేనికి రుజువు ఉండదని,రెండు రోజుల సీఐడీ కస్టడీ చంద్రబాబు అన్ని ప్రశ్నలకు సూటిగా బదులిచ్చారని సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే వాదించారు.ఈ కేసుపై పూర్తి వాద నలను శుక్రవారం వింటామంటూ ఏసీబీ న్యాయమూర్తి విచారణను ఈ నెల 6వ తేదీకి అంటే రేపటికి వాయిదా వేసారు.

# భయపడుతున్న అధికార పార్టీ

≫ తామంటే ఒప్పుకోనని పవన్ కల్యాణ్ తెలిపారు. కులధ్రు వీకరణ పత్రం కావాలంటే లంచం, బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్తే, న్యాయం జరగని పరిస్దితి ఉందన్నారు.పోలీసులను పనిచేయనివ్వడం లేదన్నారు.ఏ పోలీసులను ఇబ్బంది పెడుతు న్నారో,అదే పోలీసులతో మక్కెలు విరగొట్టిస్తాం అన్నారు.కొల్లేరు ప్రజలకు తెలుగుదేశం పార్టీ- జనసేన ప్రభుత్వంలో న్యాయం చేస్తామన్నారు. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్దులకు ఇప్పటి వరకు సర్టిఫికెట్లు ఇవ్వలేదన్నారు.భవిష్యత్తులో మన ఆస్తుల దస్తావేజులు మన దగ్గర ఉండ వన్నారు. అవి జగన్ దగ్గర ఉంటాయన్నారు.మా ఆస్తి పత్రాలతో మీకేంటి సంబంధం అని అడి గారు.10 గ్రామాలకు వైకాంగ్రెస్ పార్టీ గ్రామాలని పేర్లు పెడతారటన్నారు. రాష్ట్రంలో అసలు వై కాంగ్రెస్‌పార్టీలేకుండా చేస్తామన్నారు.భవిష్యత్తులో అధికారం మారిన రోజున మిమ్మల్ని కొల్లేరు చుట్టూ తిప్పుతున్నామన్నారు.ు.నాకు డబ్బుమీద వ్యామోహం లేదు.లోకం పచ్చగా కనబడినట్లు కనబడుతుంది.రెండు దశాబ్దాలు రాజకీయాల్లో పనిచేస్తానన్నారు.ఈ ప్రాసెస్‌లో సీఎం పదవి వచ్చినా స్వీకరిస్తాను,అలా అని పదవుల కోసం వెంపర్లాడన్నారు.జగన్ ఇప్పుడు ఓటమి భయంతో ఉన్నారన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తులు కొరుతున్నానన్నారు.జనం తన వెంట ఉంటారనే భ్రమల్లో జగన్ ఉన్నారన్నారు సీఎం జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ పార్టీ లక్ష్యమని జెఎస్పీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఇందుకోసం పలు పార్టీలతో పొత్తులు పెట్టుకుంటామన్నారు.ఇందులో భాగంగానే బలమున్న తెలుగుదేశంతో కలిసి ముందుకు నడవాలని భావించామన్నారు.వైకాంగ్రెస్ దాష్టీకాన్ని బలీయంగా ఎదుర్కొంటామన్నారు.ప్యూడలిస్టిక్ సిద్దాంతాలతో రాష్ట్రాన్ని వైకాంగ్రెస్ పార్టీ నలిపేస్తోందన్నారు.ఎన్నికల్లో మనకు జగన్ ప్రత్యర్ది అని గుర్తుపెట్టుకోవాలన్నారు.ఆయన పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసింది. రాష్ట్రంలో గుండాయిజాన్ని పెంచి పోషించిందన్నారు.రైతులు,నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.వైకాంగ్రెస్‌పార్టీనేనన్నారు. నిరు ద్యోగులను మోసగించిన వైకాంగ్రెస్‌ను ప్రత్యర్దిగా భావించాన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం ఇకపై ఉండదన్నారు.ముదినేపల్లి ఎంఎల్ఏ తన కొడుకు ద్వారా పోలీసులఅండతో పంచాయతీలు, దందాలు చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో దుర్మార్గపు.అరాచక పాలన అంతమవ్వడంతో ఖాయమన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న హెడ్‌కానిస్టేబుల్

≫ కాల్చి చంపినట్లు తెలుస్తోంది. అనంతరం తాను కూడా పాయింట్ బ్లాక్‌లో కాల్చుకొని ఆత్మహత్య చేసుకు న్నాడు. గురువారం ఉదయం పని మనిషి ఇంటికి వెళ్లి చూడగా వారు విగతజీవులుగా పడి ఉన్నారు. దీంతో ఆమె పోలీసులకు తెలిపింది. కడప డీఎస్పీ షరీఫ్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌కు సమాచారమందించారు. ఘటనా స్థలం వద్ద డిఎస్‌పి తుపాకీతో పాటు పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. 2 బుల్లెట్లు కూడా సీజ్ చేశారు. నాలుగు రౌండ్లు కాల్పులు జరిగినట్లు డీఎస్పీ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు షేర్ మార్కెట్‌లో పెట్టుబడుల కారణంగా ఆర్థికంగా నష్టపోయినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వర్లు రెండవ భార్య రమాదేవి తనకు పరిచయం ఉన్న వారితో రూ.20లక్షల మేరకు వెంకటేశ్వర్లుకు అప్పులు ఇప్పించినట్లు సమాచారం. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిల్లు, రమాదేవి ఒత్తిళ్ల వల్ల వెంకటేశ్వర్లు ఈ అఘాయిత్యానికి వచ్చినట్లు పోలీసులు ఓనిర్ధారణకు వచ్చారు. మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

**అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం - ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్:** హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన భార్య, పిల్లలను హతమార్చి తాను కూడా ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. ఘటనా స్థలంలో లభించిన సర్వీసు తుపాకీతో పాటు ఇంట్లోని కొన్ని డాక్యుమెంట్లు, కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు సేకరించినట్లు ఎస్పీ తెలిపారు. వెంకటేశ్వర్లు 2వ భార్యగా భావిస్తున్న రమాదేవి, ఆమె కుమారున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. హత్య, ఆత్మహత్యలపై ఎన్నో అనుమానాలు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన భార్య పిల్లలను చంపి ఆపై తాను కూడా కాల్చుకొని చనిపోయిన ఘటనకు సంబంధించి పలు అనుమానాలు ఉన్నాయి. సంఘటనా స్థలంలో దొరికిన ఆధారాలు పరిశీలిస్తే వెంకటేశ్వర్లు రాసిన డాక్యుమెంట్లలో తన భార్య, పిల్లలు చనిపోయారని, వారి మరణానంతరం తమకు సంబంధించిన బ్యాంకు ఖాతాలో డబ్బులు, ఇతర ఆస్తులు, ఉద్యోగ రీత్యా తనకు రావల్సిన అన్ని బెనిఫిట్స్ తన 2వ భార్య రమాదేవికి చెందేలా చూడాలని ఎస్పీకి రాసిన లేఖలో ఉండడం చర్చనీయాంశంగా మారింది. భార్య పిల్లలను హత్య చేసిన తరువాత ఒత్తిడిలో ఉన్న వెంకటేశ్వర్లు డాక్యుమెంట్‌లో అంత స్పష్టంగా లావాదేవీలు, బ్యాంకు ఖాతాల డబ్బును 2వ భార్యకు చెందేలా ఎలా రాస్తారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి? తన మరణానంతరం బెనిఫిట్స్ 2వ భార్య రమాదేవికి, తన ఉద్యోగం 2వ భార్య కుమారుడు నాగలోకేశ్వర్‌రెడ్డికి వచ్చేలా చూడాలని ఎస్పీకి విన్నవించడం పట్ల అనుమానాలకు మరింత బలాన్ని చేకూరుస్తోందని పలువురు భావిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని పలువురు ఘటనా స్థలంలో పేర్కొనడం చర్చనీ యాంశం. లోతైన దర్యాప్తులో వాస్తవాలు వెల్లడి కావాల్సి ఉంది.

**వెంకటేశ్వర్లు తన ఆస్తులను రమాదేవికి రాయించారు : డీఎస్పీ షరీఫ్:** సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు డాక్యుమెంట్లు, స్టాంప్ పేపర్లు పరిశీలిస్తే రాజారెడ్డివీధిలోని రమాదేవికి రూ.10 స్టాంప్ పేపరుతో ఉన్న ఈ ఏడాది జూన్ 26 కొనుగోలు చేసి భద్రపరచుకున్నట్లు తేలిందన్నారు. ఆ స్టాంప్ పేపర్‌లో వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీకి లేఖ రాశారు. అందులో తన భార్య, పిల్లల మరణానం తరం ఉద్యోగ రీత్యా రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ తన 2వ భార్య రమాదేవికి చెందాలని పొందుపరిచాడు. మరో డాక్యుమెంట్‌లో ఎస్‌బీఐ మేనేజర్ పేరుతో లేఖ రాశారు. బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బు మొత్తం 2వ భార్య రమాదేవికి చెందాలని డాక్యుమెంట్లో రాశారు. తాను, తన మొదటి భార్యా, పిల్లల మరణించినందున తదుపరి లావాదేవీలన్నీ కూడా రమాదేవి ఖాతాలోకి మళ్లించాలని విజ్ఞప్తి చేసినట్లు డీఎస్పీ తెలిపారు. 2023 జూన్ 26న పులివెందుల మండలం ఉలిమెల్ల గ్రామంలోని పులివెందుల మండలం ఉలిమెల్ల గ్రామంలో రూ. 20లక్షల విలువ చేసే తన సొంత పొలంలోని భూమిని రమాదేవికి విక్రయించినట్లు రూ.10 స్టాంప్‌పై రాయించినట్లు డాక్యుమెంటులో పేర్కొన్నారు. అయితే అదే రోజు కొనుగోలు చేసిన మరో రెండు రూ.10ల స్టాంప్ పేపర్లపైన భార్య, బిడ్డలను చంపిన తరువాత తన బెనిఫిట్స్ అన్నీ రెండవ భార్యకు చెందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొనడం పలు అనుమానాలకు తావిస్తోంది. 2వ భార్య ఒత్తిళ్లతోనే ఈ దారుణ పరిస్థితికి వెంకటేశ్వర్లు ఒడిగట్టి ఉంటారని డీఎస్పీ తెలిపారు. 2వ భార్య ఉన్నట్లు తమకు తెలియదని ఘటనా స్థలంలో బంధువులు తెలిపినట్లు డీఎస్పీ తెలిపారు.

**హెడ్ కానిస్టేబుల్ కుటుంబం మరణం బాధాకరం-ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు:** స్థానిక టుటౌన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన భార్య పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబు అన్నారు. వెంకటేశ్వర్లు తమకు సుపరిచితులని సౌమ్యంగా ఉంటూ విధులు నిర్వర్తించేవాడని ఇంత ఘోరమైన ఘటనకు పాల్పడడం బాధాకరమన్నారు. తాను జడ్పీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో వెంకటేశ్వర్లు తనకు గన్‌మెన్‌గా ఉన్నట్లు మేయర్ సురేష్‌బాబు గుర్తు చేశారు.



గురువారం రాయ్‌పూర్‌లో యువజనోత్సవాలలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# పెండింగ్ నిధులివ్వండి

≫ బాటులోకి వచ్చేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వం విద్యా.వైద్యం.వ్యవసాయరంగంలో, పారిశ్రామిక రంగాల్లో ముందడుగులు వేస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను గ్లోబల్ ఏడ్యుకేషన్ దిశలో తీర్చిదిద్దుతున్నామన్నారు.ఇందుకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.విద్యారంగంలో పూర్వ ప్రాథమిక విద్యాస్దాయి నుంచి ఉన్నత విద్య వరకు అమలు చేస్తున్న కార్యక్రమాలను సీఎం జగన్ కేంద్ర ఆర్ధిక మంత్రికి వివరించారు.రామయపట్నం పోర్టు,కడప స్టీల్‌ప్లాంటులు ఇతరంశాల్లో నిధులు,,అనుమతులు పరంగా కేంద్ర సహకారాన్ని సీఎం జగన్ అందించాలని కోరారు.నిర్మలా సీతారామన్‌ను సీఎం జగన్ ఏపీ ప్రభుత్వం తరపున సముచిత రీతిన సత్కరించారు. మిఠాయిలు.జ్ఞా పికను అందించారు.వైకాంగ్రెస్ పార్ల మెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి,మిధున్‌రెడ్డిలు సీఎం జగన్‌ను అనుసరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్ధిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం జగన్ బేటీలో ఏపీలో తాజా రాజకీయ పరిస్దితులపై ప్రస్తావన వచ్చినట్లు సమాచారం.

## బెయిల్ తీర్పు రిజర్వు

≫ చ్చారు.ఏజీ శ్రీరామ్ సీఐడీ తరపున వాదనల వినిపిస్తూ, ప్రాథమిక విచారణలో చంద్రబాబు పేరులేదు కాబట్టి కేసులో ఆయన లేరనడం సరికాదన్నారు.పూర్తిస్దాయిలో విచారణ చేసిన తరువాతనే చంద్రబాబు ప్రమేయాన్ని గుర్తించినట్లు కోర్టుకు వివరించారు.టెరాస్టాప్ పనులు ఇవ్వడం మొదలు అన్ని చంద్రబాబుకు తెలిసే జరిగాయన్నారు.అందుకే ఈ కేసులో చం ద్రబాబుకు బెయిల్ మంజూరు చేయవద్దని ఏజీ శ్రీరామ్ ధర్మాసనానికి విజ్ఞప్తి చేసారు.ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం ముం దస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది.

## 'సీమ'కు శాపాలు

≫ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. అధినేత చూపి న ఫ్యాక్షన్ బాటలో వైకాపా కేడర్ పయనిస్తూ సామాన్యులను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. చంద్ర బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శాంతియుత పోరాటం చేస్తున్న భువనేశ్వరికి సంఘీభావం తెలుపుతూ నంద్యాల నుంచి రాజమహేంద్రవరం వరకూ పాద యాత్రగా వెళ్తున్న నారాయణ అనే టిడిపి అభిమానిపై దాడిఅమానవీయం అన్నారు. వృద్ధుడు అని చూడకుండా దాడిచేశారంటే వీరు వైకాపా సైకోలే అని లోకేష్ మండి పడ్డారు.

## సాహిత్య నోబెల్ విజేత

≫ ఫోస్సే 1959లో నార్వేలో హేగ్ సండ్ ప్రాంతంలో జన్మించారు. ఏడేళ్ల వయస్సులో ఘోర రోడ్డు ప్రమాదానికి గురై మరణం అంచుల వరకు వెళ్లొచ్చారు. రచయితగా మారేందుకు ఈ ఘటన ఆయనకు స్ఫూర్తిగా నిలిచిందని అం టారు. సాహిత్యంపై ఆసక్తి పెంచుకున్న ఆయన లిటరేచర్‌లో పట్టా పొందారు. 1983లో ఆయన 'రెడ్, బ్లాక్' పేరుతో తొలి నవల రాశారు. ఆ తర్వాత అనేక నాటకాలు, చిన్న కథలు, కవిత్వాలు, చిన్నారుల పుస్తకాలను రచించారు. ముఖ్యంగా తన గద్యాలతో ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్న ఫోస్సె తన రచనల్లో ఎక్కు వగా మానవ జీవన స్థితిగతులను ప్రస్తావిం చారు. మన వ్యక్తిగత జీవితాల్లో జరిగే రోజువారీ సంఘటనలను స్ఫూర్తిగా తీసుకుని గద్యాలు, నాటకాలు రాస్తుంటారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:05/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 947138
2nd Prize Rs.7000/- 43977
3rd Prize Rs.3500/-
08560 19032 24071 27482 29562
37810 63326 67059 69994 88688
4th Prize Rs.200/-
2235 2855 3040 3494 3700 4596 5175
8411 8733 9648
5th Prize Rs.100/-
0832 1037 1643 3541 4732 6570 7266
7978 9419 9931
6th Prize Rs.50/-
0152 2056 3214 4293 6304 7984 9252
0237 2160 3281 4392 6318 8070 9319
0380 2211 3522 4689 6501 8314 9385
0500 2229 3524 4788 6687 8405 9423
0751 2366 3621 5034 6744 8437 9439
0774 2439 3655 5051 6751 8486 9504
0997 2474 3694 5295 6798 8489 9564
1076 2543 3704 5410 7007 8679 9629
1361 2636 3819 5532 7049 8683 9673
1581 2644 3870 5588 7097 8699 9775
1781 2727 3897 5855 7127 8713
1851 2854 3940 6033 7173 8728
1882 2989 3990 6160 7293 8843
1887 3133 4030 6257 7460 8848
1993 3193 4267 6302 7770 9070

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 615415
2nd Prize Rs.7000/- 90633
3rd Prize Rs.3500/-
10614 19878 24014 55406 59542
59873 71438 89556 91623 97940
4th Prize Rs.200/-
0003 0332 0997 1576 3035 4131 4186
6995 7088 9151
5th Prize Rs.100/-
0031 2555 3925 4216 4518 5631 6763
6990 7272 9350
6th Prize Rs.50/-
0094 1194 2521 3874 6007 7315 9114
0187 1434 2640 3880 6027 7407 9139
0206 1494 2726 3901 6098 7429 9256
0246 1522 2867 3974 6209 7484 9261
0271 1572 3003 4182 6322 7517 9480
0382 1638 3038 4191 6478 7638 9545
0444 1654 3049 4425 6480 7730 9576
0586 1810 3076 4729 6635 7809 9622
0640 1908 3156 4943 6696 8053 9667
0708 1919 3248 4967 6713 8062 9763
0857 1946 3283 5383 6953 8524
0987 2106 3297 5503 7066 8577
1056 2355 3481 5691 7090 8851
1061 2397 3739 5886 7139 8976
1119 2454 3841 5913 7142 9095

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:05/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 821580
2nd Prize Rs.7000/- 13426
3rd Prize Rs.3500/-
06575 09750 10375 32988 35820
41473 66758 72570 78438 96833
4th Prize Rs.200/-
3185 5209 5659 5912 6240 7379 7673
8091 8155 9711
5th Prize Rs.100/-
0029 1150 1859 4859 5075 5097 5207
5418 8411 9518
6th Prize Rs.50/-
0086 1215 2704 3945 5296 6723 9014
0144 1594 2705 4029 5500 6947 9229
0160 1639 2833 4079 5532 6993 9329
0168 1698 2946 4121 5557 7296 9392
0234 1776 2974 4135 5608 7615 9404
0333 1792 2984 4385 5736 7779 9582
0338 1824 3091 4492 5945 7817 9669
0350 1999 3161 4538 5977 7868 9701
0398 2182 3215 4589 5983 7931 9871
0493 2455 3309 4633 6089 8484 9942
0584 2459 3314 4892 6178 8591
0614 2585 3412 4924 6179 8684
0672 2656 3546 5077 6506 8765
0920 2695 3696 5144 6564 8848
1136 2697 3848 5230 6690 8862

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 154271
2nd Prize Rs.7000/- 23991
3rd Prize Rs.3500/-
12230 20273 39939 51525 52912
53768 55549 60174 72518 86552
4th Prize Rs.200/-
0314 0726 0846 0866 4249 4848 5987
7708 8778 9585
5th Prize Rs.100/-
0315 0883 1628 2311 3788 4370 4609
6715 7810 7860
6th Prize Rs.50/-
0065 2841 3858 5349 6918 7958 8638
0110 2977 3925 5410 6920 8002 8776
0233 3083 3926 5427 6978 8034 8887
0269 3126 3938 5563 7053 8060 8923
0287 3138 4168 5605 7080 8061 9045
0590 3245 4278 5670 7160 8062 9283
0817 3303 4322 5756 7275 8093 9455
1033 3366 4350 5841 7283 8112 9551
1088 3392 4525 5934 7370 8121 9632
1288 3448 4581 6058 7403 8150 9807
1328 3480 4913 6468 7455 8180
1455 3523 4935 6514 7457 8271
2607 3568 4949 6711 7548 8312
2721 3766 5138 6725 7585 8343
2776 3836 5207 6812 7787 8358

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:05/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 467305
2nd Prize Rs.7000/- 54523
3rd Prize Rs.3500/-
05792 15001 17039 23153 26831
53869 64552 87616 89189 98184
4th Prize Rs.200/-
0433 0461 2384 3236 4918 4919 8137
9095 9372 9963
5th Prize Rs.100/-
0785 1079 1951 2881 3146 3923 6518
6746 6976 7577
6th Prize Rs.50/-
0049 2149 3231 4546 5716 7030 8581
0121 2286 3251 4559 5890 7064 8691
0240 2319 3314 4597 5904 7204 8782
0264 2370 3388 4770 5995 7214 8962
0302 2400 3486 4810 5997 7217 8969
0528 2414 3533 4830 6101 7284 9093
0730 2512 3754 5002 6144 7289 9199
0919 2648 3864 5196 6232 7333 9460
1210 2778 4032 5248 6280 7478 9592
1261 2848 4181 5275 6321 7661 9805
1425 2865 4309 5341 6542 8192
1516 3033 4314 5353 6680 8345
1808 3069 4518 5481 6695 8384
1876 3124 4526 5486 6797 8441
2044 3172 4534 5701 6936 8463

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 214853
2nd Prize Rs.7000/- 23926
3rd Prize Rs.3500/-
04610 12760 22317 23900 27366
42933 49415 63650 74293 83808
4th Prize Rs.200/-
0409 1762 2840 3894 6153 6527 6962
7630 7959 9273
5th Prize Rs.100/-
0105 0554 1749 2039 2697 3506 3971
4015 5009 5018
6th Prize Rs.50/-
0095 1871 3174 4715 6092 7283 8867
0271 1926 3219 5064 6121 7345 9145
0294 1953 3225 5173 6211 7372 9473
0383 2000 3250 5281 6232 7414 9543
0559 2145 3358 5284 6350 7530 9712
0639 2252 3436 5377 6454 7576 9718
0834 2293 3440 5391 6612 7590 9764
0843 2318 3457 5506 6743 7762 9793
0986 2341 3970 5632 6849 8022 9925
1047 2356 4014 5638 6860 8173 9946
1052 2358 4046 5659 6876 8409
1220 2638 4132 5726 7149 8554
1334 2992 4381 5807 7151 8706
1372 3127 4649 5876 7193 8710
1550 3170 4708 5927 7232 8765

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:05/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 792313
2nd Prize Rs.7000/- 89201
3rd Prize Rs.3500/-
19333 30665 40794 48320 50643
55326 70578 73433 78661 84760
4th Prize Rs.200/-
0098 0892 3002 3179 3254 7329 8125
8905 9231 9503
5th Prize Rs.100/-
2057 2304 2644 5074 5551 6045 7285
7463 8693 9305
6th Prize Rs.50/-
0005 0867 2666 3794 5404 6883 8339
0047 1090 2671 3807 5485 6985 8622
0117 1121 2941 3856 5623 7046 8738
0145 1263 2985 4114 5699 7188 9137
0199 1267 3017 4210 5747 7189 9374
0220 1518 3104 4332 6008 7277 9385
0297 1643 3231 4455 6084 7284 9459
0384 1883 3248 4519 6329 7370 9468
0391 2002 3256 4546 6396 7386 9605
0410 2131 3284 4634 6549 7629 9772
0493 2153 3352 4880 6600 7806
0531 2163 3418 5136 6676 7862
0635 2476 3449 5138 6691 7954
0810 2532 3563 5335 6705 8254
0861 2607 3726 5392 6723 8327

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 347935
2nd Prize Rs.7000/- 21502
3rd Prize Rs.3500/-
01073 24207 24877 29497 71946
77018 81240 83654 84875 87926
4th Prize Rs.200/-
0035 2669 3606 4100 4519 7761 8544
8600 8729 9100
5th Prize Rs.100/-
0279 0507 1699 3625 4011 4104 4537
5435 7657 8777
6th Prize Rs.50/-
0241 1599 3047 4471 5808 7736 8954
0256 1622 3136 4606 6007 7832 8968
0357 1767 3175 4769 6180 7968 9133
0360 1857 3222 4821 6238 8013 9146
0391 1891 3421 4860 6268 8152 9358
0574 2134 3476 4912 6269 8177 9584
0615 2195 3520 5087 6294 8206 9835
0703 2199 3608 5152 6959 8316 9942
0977 2201 3638 5162 7102 8434 9962
1143 2343 3664 5196 7205 8438 9984
1232 2527 3686 5210 7293 8464
1348 2833 4356 5528 7308 8543
1507 2846 4396 5537 7405 8652
1508 2887 4447 5606 7604 8727
1510 2964 4452 5749 7630 8815

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:05/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 928118
2nd Prize Rs.7000/- 53210
3rd Prize Rs.3500/-
06229 19271 22096 35982 41603
48773 61477 67587 73886 98916
4th Prize Rs.200/-
0208 0290 0479 3039 5064 6167 6283
7671 7999 8665
5th Prize Rs.100/-
0148 1955 2807 5537 5653 5749 6122
7564 8548 8615
6th Prize Rs.50/-
0021 1175 2580 3854 6025 7760 9458
0073 1195 2738 3868 6082 7840 9474
0195 1241 2981 4300 6248 7979 9516
0198 1278 3060 4352 6403 8078 9608
0405 1475 3072 4615 6444 8192 9624
0484 1494 3177 4800 6737 8299 9652
0529 1593 3208 4809 6835 8334 9654
0572 1820 3334 4881 7105 8367 9763
0580 1918 3390 5036 7119 8379 9802
0814 2072 3425 5067 7313 8500 9959
0825 2187 3587 5209 7400 8542
0908 2215 3595 5280 7404 8728
0912 2228 3681 5520 7420 8871
0968 2347 3808 5790 7643 9093
1104 2398 3812 5958 7673 9160

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 137549
2nd Prize Rs.7000/- 62406
3rd Prize Rs.3500/-
16280 20091 30042 44614 57553
61031 69806 81138 90274 99968
4th Prize Rs.200/-
0418 2393 3507 6364 6489 7492 8396
8682 9084 9452
5th Prize Rs.100/-
2846 4423 4991 5035 7077 7392 7913
8366 8519 9659
6th Prize Rs.50/-
0211 1764 3148 5128 6515 7397 9142
0533 1856 3251 5266 6688 7548 9202
0554 1994 3431 5313 6802 7673 9362
1023 2019 3477 5444 6840 7733 9504
1091 2028 3553 5456 6849 8318 9580
1145 2083 3608 5595 6887 8410 9676
1177 2111 3886 5756 6915 8525 9699
1218 2151 3925 5880 6916 8635 9791
1257 2168 4062 5895 6921 8672 9972
1370 2381 4146 5932 6967 8721 9989
1382 2550 4207 5998 7063 8809
1463 2691 4314 6001 7166 8851
1530 2727 4693 6204 7286 8880
1639 2817 4826 6233 7383 9000
1720 2932 5104 6366 7394 9031

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:05/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 315823
2nd Prize Rs.7000/- 72712
3rd Prize Rs.3500/-
15136 26371 37735 48534 59270
59539 61211 72238 83438 94419
4th Prize Rs.200/-
0069 0164 1360 2889 3134 3217 4439
5055 6440 7577
5th Prize Rs.100/-
0484 1623 3635 5092 7383 7805 8598
8710 9115 9402
6th Prize Rs.50/-
0017 1784 3189 4151 6165 7711 8957
0318 1800 3202 4169 6307 7745 9166
0346 1842 3259 4186 6699 7770 9201
0564 1866 3433 4225 6728 7823 9251
0579 1981 3489 4408 6764 7956 9600
0637 1997 3559 4586 6800 8007 9660
0826 2031 3579 4864 6880 8220 9662
0866 2128 3588 4949 6888 8236 9756
0945 2205 3678 5027 7063 8431 9814
0950 2486 3760 5160 7326 8442 9844
1158 2636 3793 5345 7339 8608
1193 2685 3856 5398 7395 8682
1389 2741 3882 5594 7464 8816
1487 2995 4031 5602 7603 8820
1779 3029 4076 6131 7685 8918

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 836202
2nd Prize Rs.7000/- 14895
3rd Prize Rs.3500/-
14448 25782 36522 47560 58435
58887 69938 71565 82544 93108
4th Prize Rs.200/-
0570 0675 3335 3662 4585 4636 5381
6083 7661 7841
5th Prize Rs.100/-
0638 1431 1444 1826 4867 5139 6827
7058 8549 9934
6th Prize Rs.50/-
0112 1238 3147 4361 6860 7811 8769
0137 1270 3396 4573 6861 7822 8788
0140 1580 3434 4651 6877 7840 8907
0283 1587 3532 4707 7119 7938 9207
0299 1685 3651 4804 7129 7984 9245
0334 1726 3691 4863 7150 8017 9417
0410 1878 3854 4916 7166 8047 9500
0594 2042 3906 5124 7345 8124 9715
0614 2171 3907 5163 7440 8203 9735
0679 2208 4001 5201 7553 8364 9759
0765 2220 4029 5238 7663 8392
0769 2369 4129 6283 7720 8399
0810 2524 4133 6471 7724 8641
1121 2845 4339 6674 7731 8683
1155 3099 4344 6724 7745 8752



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్‌ను సత్కరిస్తున్న సీఎం జగన్

# కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రితో సీఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం జగన్ గురువారం రాత్రి కేంద్ర విద్యుత్తు శాఖా మంత్రి ఆర్కే సింగ్‌ను కలుసుకుఉన్నారు.విద్యుత్తురంగంలో రాష్ట్రంలో తీసుకుని వచ్చిన సంస్కరణలను గురించి సీఎం జగన్ కేంద్ర మంత్రి ఆర్కేసింగ్‌కు వివరించారు.ఆర్డీఎస్ఎస్ రీవ్యాంప్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్‌పై సీఎం జగన్ కేంద్రమంత్రి ఆర్కేసింగ్‌తో సీఎం జగన్ చర్చిం చారు.ఈ పథకానికి కేంద్రం తగిన రీతిలో నిధులు ఇస్తోందని ఆర్కేసింగ్ తెలిపారు.తెలంగాణా నుంచి రాష్ట్రానికి విద్యుత్తు బకాయిల గురించి సీఎం జగన్ ఆర్కే సింగ్‌తో చర్చించారు.ఈ విషయంలో కేంద్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తోందని కేంద్ర మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేసారు.గ్రీన్ ఎనర్జీ అంశాల్లోను ఏపీ ప్రభుత్వానికి సహకరిస్తామని కేంద్రమంత్రి సీఎం జగన్‌కు తెలి పారు.కేంద్రమంత్రిని సీఎం జగన్ సముచిత రీతిన సత్కరించారు.

# ఆధ్యాత్మిక నగరానికి 'రోప్ వే'!

## కేంద్రం సహకారంతో కార్యాచరణ దిశగా అడుగులు



**తిరుపతి, అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ పెరుగుతున్న యాత్రికుల సంఖ్య...నగర జనాభాను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాల కోసం ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో "రోప్ వే"ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఆ దిశగా తిరుపతి నగరంలో నాలుగుకిలోమీటర్లు వరకు ఈరోప్‌వే తీసుకురావాలనే ఆశయంతో తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి గత ఏడాది డిసెంబర్‌నెలలో జాతీయ రహదారుల లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ముఖ్య నిర్వహణాధికారి ప్రకాష్‌గౌర్‌తో చర్చించారు. ఈ ప్రాజెక్టు తీసుకువచ్చే దిశగా అడుగులు వేస్తున్నారు. అయితే పర్వతమాల పరియోజన కార్యక్రమం క్రింద తిరుపతి నగరంలో"రోప్ వే' ఏర్పాటు చేసే విషయం ఎంతవరకు సాధ్యమనే అంశంపై కూడా రానున్న రోజుల్లో కేంద్ర బృందం పరిశీలించే అవకాశం ఉందనితెలుస్తోంది. తిరుపతి యాత్రాస్థలంగానేగాక పుణ్యక్షేత్రంగా భాసిల్లుతుండటం, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిచెందడంతో పలు ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు తమతమ కంపెనీలను ఏర్పాటుచేశాయి. ఐఐటి, ఐఐఎస్ఇఆర్, ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలు, ముఖ్యంగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య రెట్టింపవుతుండం వంటివి ఇక్కడ రోప్‌వే అవసరాన్ని తీసుకువస్తున్నాయి. నగరజనాభా దాదాపు 5లక్షలపైగా చేరింది. రోజుకు సరాసరి లక్షమందికిపైగా యాత్రికులు దేశ విదేశాల నుంచి తిరుపతికి వస్తున్నారు. తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయం అంతర్జాతీయంగా రూపుదిద్దుకోవడంతో విమానాల సంఖ్య, ప్రయాణీకుల రాకపోకలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతి నగరం మీదుగా తిరుమలకు వెళ్ళే భక్తులు కూడా రెట్టింపవుతున్నారు. అటు యాత్రికులు ఇటు నగరవాసులు సాఫీగాప్రయాణానికి నూతనమార్గాలను అన్వేషించాల్సిన అవసరం కూడా ఏర్పడుతోంది.

**-ఇప్పటికే శ్రీనివాససేతు...తోడు"రోప్‌వే"!?:** విస్తరిస్తున్న తిరుపతి నగరంతోబాటు పెరిగిపోతున్న నగరజనాభా,యాత్రికుల సంఖ్యకు తగ్గట్లు రానున్న రోజుల్లో తిరుపతిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఇప్పటికే 600కోట్ల రూపాయల అంచనాతో తిరుచానూరు మార్గం నుంచి కపిలతీర్థం కూడలి సమీపం వరకు శ్రీనివాససేతు వారధి ఏర్పాటుచేశారు. 2019 సంవత్సరం లో శంఖుస్థాపనచేసిన ఈ ప్రాజెక్టుకు ఇటీవల పూర్తిస్థాయిలో పూర్తవడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించి తిరుపతి వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇదే సమయంలో తిరుపతికి రోప్‌వే తీసుకువచ్చే దిశగా ఎంపి డాక్టర్ గురుమూర్తి కృషి ఎంతవరకు ఫలిస్తుందనేది ముందుముందు చూడాల్సిందే. ఈ రోప్‌వే నాలుగుకిలోమీటర్లు వరకు ఎక్కడ నుంచి ఎక్కడకు ఏర్పాటుచేస్తారనేది కార్యాచరణ రూపొందించాలి. మరీ కేంద్రం నుంచిరానున్న ప్రతినిధులు తిరుపతిలో రోప్‌వేకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి రానున్న ఆర్థికసంవత్సరంలో బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సి ఉంది. దేశంలోని పలు నగరాల్లో,పట్టణాల్లో ఈ రోప్‌వే ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్న సమయంలో తిరుపతిలో కూడా ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం కావాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 06-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
సప్తమి ఉ.6.35, ఆరుద్ర రా.9.31,
వర్జ్యం లేదు. దు.ఉ.8.21-9.09,
2)మ.12.19-1.06
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకుని లాభపడతారు.

**వృషభం:** కుటుంబ వాతావరణం ఉత్సాహ పూరితంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

**మిథునం:** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. కార్యాలయంలో అధికారుల మెప్పు పొందుతారు.

**కర్కాటకం:** వ్యాపార లావాదేవీలు బాగుంటాయి. పొదుపు పథకాలు ముందడుగులో ఉంటాయి.

**సింహం:** ఓర్పు సహనం అధికంగా కలిగి ఉంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కన్య:** సంవృద్ధికరమైన ఆర్థికవనరులు సంతోషానికి కారణం అవుతాయి.

**తుల:** కార్యాలయంలో మీ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదగిస్తారు. వస్తులాభం.

**వృశ్చికం:** బ్యాంకు లావాదేవీలు పరిశీలించుకుంటారు. సంతృప్తి పడతారు. హోదా పెరుగుతుంది.

**ధనుస్సు:** దీర్ఘకాలిక ఆశయాలను నెరవేర్చుకొనడానికి కీలక స్థానాలలో ఉన్న వ్యక్తులతో సంభాషణలు సాగిస్తారు.

**మకరం:** సంతాన పురోగతి బాగుంటుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**కుంభం:** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** సంఘంలో మీకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటారు. చెల్లింపుల విషయంలో మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బండారు కేసులో కౌంటరు దాఖలు చేయాలి: హైకోర్టు

**విజయవాడ,అక్టోబర్5,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మంత్రి రోజాను దూషించిన కేసులో ఆయనను నిందితునిగా అభియోగిస్తూ పోలీసులు అరెస్ట్ చేసిన సందర్భంలో చోటు చేసుకున్న పరిణామాలపై ఏపీ హైకోర్టు గురువారం విచారించింది.ఈ కేసులో నిందితునికి 41ఏ(ఎ) నోటీసులపై ప్రభుత్వ న్యాయవాదిని ఈ సందర్భంలో హైకోర్టు ప్రశ్నించింది.ఈ కేసులో కౌంటర్ వేస్తామని చెప్పి ఎందుకు వేయలేదని ప్రశ్నించింది. 41ఎ నోటీసులు తీసుకోకపోతే వెంటనే ఎలా అరెస్ట్ చేస్తారని, ఇందుకు కోర్టు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది.


ఈక్రమంలో కౌంటరు దాఖలుకు ప్రభుత్వన్యాయవాది కొంత సమయం ఇవ్వాలని హైకోర్టును కోరారు. దీంతో బండారు సత్యనారాయణ అరెస్ట్‌పై దాఖలైన కేసు విచారణను న్యాయస్థానం ఈ నెల 12కి వాయిదా వేసింది.మంత్రి రోజాపై బండారు చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి.ఈ ఆరోపణలపై మంత్రి రోజా మీడియా ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ క్రమంలో బండారుపై ఒకరి ఫిర్యాదుపై గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.ఈ కేసులో బండారుకు మొబైల్ కోర్టు రూ.25వేల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో బండారును అరెస్ట్ చేసిన నేపథ్యంలో పోలీసులు అనుసరించిన విధానంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.

# జగన్ ప్రజాబలం చూసి పవన్‌కు అసహనం పెరుగుతోంది: మంత్రి జోగి రమేష్



**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జగన్ ప్రజాబలం చూసి జనసేన నేత పవన్ కల్యాణ్‌కు రోజా,రోజుకు అసహనం పెరిగిపోతుందని ఏపీ మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు.గురువారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రమేష్ తీవ్ర స్వరంతో పవన్‌పై విరుచుకుని పడ్డారు.జగన్ వారాహి యాత్రకు పెడనలో పట్టుమని రెండువేల మంది జనం రాలేదన్నారు. టీడీపీ,జనసేన కార్యకర్తలు కలిసి వచ్చిన జనంలేరన్నారు. అవనిగడ్డలో జగడి ఫ్లాప్‌షో అన్నారు.వంగవీటి రంగాని ఘోరంగా నరికి చంపిన వారిని పవన్ భుజాన వేసుకొని మోస్తున్నారు.మీలాంటి వారిని ప్రజలు నమ్మరుగాక నమ్మరు. చంద్రబాబు,పవన్,మరి కొందరు బ్రోకర్లు పావలాలు పంచుకున్నారు.పవన్ వారాహి యాత్ర మాట్లాడుతుంటే కొల్లు రవీంద్ర ఇతర టీడీపీ నేతలు కిందపడి ఉండల్సి వచ్చిందన్నారు.కాపు ప్రజలకు దమ్ము ధైర్యం ఉందన్నారు. చంద్రబాబు పాలన అవినీతి రాజ్యం అంటూ గతంలో పవన్ మాట్లాడారు.టీడీపీ ప్రజాద్రోహి అన్నారు.ఆ సందర్భంలో టీడీపీ ఏమీ వాగిందో, సామాజిక మాధ్యమాల్లో ఏం రాయించిందో పవన్‌కు గుర్తులేక పోతే కాపులు దరికి గుర్తుందన్నారు. పౌరుషానికి ప్రతీక కాపులన్నారు. పవన్ ముఖ్యమంత్రి కావాలంటే తమ రక్తం ఎక్కించుకోవాలన్నారు,పవన్ వాళ్ళతో అంటకాగుతున్న తరువాత వాళ్ళు ఇదేమాట అన్నారు. ఇవన్ని కాపులు గమనిస్తున్నారన్నారు. మొన్న రాజమండ్రి జైల్లో పవన్ ఏం చేసి, చంద్రబాబును కలుసుకున్నారోగాని,కాపులు మాత్రం దమ్ము, ధైర్యంతో ఉన్నారన్నారు. వాళ్ళు పవన్ లాగా వ్యవహరించరన్నారు.పెడనలో అటెన్షన్ స్టే చేయాలని జనసేన అధినేత పవన్ తీవ్రంగా ప్రయత్నించారన్నారు. సినిమా స్టైల్లో రాళ్లదాడి జరుగుతుందంటూ డైలాగులు వేసారన్నారు.తీరా చూస్తే సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మండిపడ్డారు.టీడీపీ,జనసేన కలిసినా రెండువేలమందిని కూడా సభకు తెచ్చుకోలేకపోయారన్నారు. పవన్ భారతీయుడో,రష్యావాడో తెలియడం లేదన్నారు.రష్యా వాడైతే ఏపీ రావాలంటే కచ్చితంగా పాస్‌పోర్టు కావాల్సిందే అన్నారు. పేదల పక్షాన జగన్,పెత్తందార్ల పక్షాన పవన్,చంద్రబాబు ఉన్నారన్నారు.చంద్రబాబు పని అయిపోయిందని పవన్ చెప్పుతున్నారు.టీడీపీ వారు ఇప్పటికైనా మైండ్‌సెట్ మార్చుకోవాలన్నారు.

# నేడు డయల్ యువర్ ఇఒ



**తిరుమల,అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు కలిగే ఇబ్బందులు, అసౌకర్యం వివరాలను నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దృష్టికి తీసుకురావడానికివీలుగా ప్రతి నెలా మొదటి శుక్రవారం 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం జరుగుతుంది.భక్తులు తమ సూచనలు,సలహాలు, ఫిర్యాదులను 0877-2263261 నంబరుకు కాల్‌చేసి తెలియజేయవచ్చు. నేడు శుక్రవారం ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు ఇఒ ధర్మారెడ్డి ఫోన్‌లో భక్తులకు అందుబాటులో ఉంటారు.

# వైఎస్సార్సీ రౌడీమూక దాడిని ఖండిస్తున్నాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మూలాలను జగన్‌మోహన్‌రెడ్డి ధ్వంసం చేస్తున్నారని, అణచివేతే రాజ్య విధానంగా పాలన సాగిస్తున్నారని ఏపీ తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు.. ప్రజా నాయకుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఆయన సతీమణి భువనేశ్వరికి సంఘీభావం తెలిపేందుకు పాదయాత్రగా వస్తున్న తెదేపా కార్యకర్త నారాయణ మీద వైకాపా రౌడీమూక దాడి చేయటం దుర్మార్గం అన్నారు.. నంద్యాల నుంచి పాదయాత్రగా వస్తున్న నారాయణపై పల్నాడు జిల్లా వినుకొండ మండలం విఠంరాజుపల్లి వద్ద ఇద్దరు వైకాపా రౌడీమూక విచక్షణారహితంగా దాడిచేశారన్నారు. తీవ్రగాయాలపాలైన నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని అన్నారు. అతనికి జరగరానిది జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు. అసలు నారాయణ చేసిన తప్పేంటి అని అన్నారు.. జగన్‌రెడ్డిలా విధ్వంసాలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడా? అని అన్నారు. గతంలో చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని భగవంతుడిని ప్రార్థించేందుకు ఆలయాలకు వెళ్తున్న టిడిపి నేతలను కూడ ఇలాగే అడ్డుకున్నారని అన్నారు. పలువురు నేతలను హౌస్‌అరెస్టులు చేశారన్నారు. జగన్‌రెడ్డి చర్యలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయన్నారు. టిడిపి కార్యకర్తపైదాడి చేసిన వైకాపా రౌడీమూకపై పోలీసులు తక్షణమే చర్యలుతీసుకోవాలని, కేసు నమోదు చేయాలని అన్నారు.



పూతరేకులు, కూరగాయలతో..

# 'ఐయామ్ విత్ సిబిఎన్'అంటూ.. చంద్రబాబుకి రైతుల మద్దతు: మాజీ ఎమ్మెల్యే బండారు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో 23వ రోజు రావులపాలెంలో రిలే నిరాహార దీక్ష చేపటారు. ఆత్రేయపురం మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కలిసి రైతులు కూరగాయలతో, చిరు వ్యాపారులు పూతరేకులతో 'ఐయామ్ విత్ సిబిఎన్ ' అని చంద్రబాబు నాయుడికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ అన్ని వర్గాల వారు అధినేతకు మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. సాధారణంగా ఎవరినైనా అరెస్టు చేసి జైలుకు పంపితే అతని యొక్క అవినీతి మరింత బయట పడుతుందని, కానీ చంద్రబాబు విషయంలో ఆయన విజన్, అభివృద్ధి బయటపడి రాష్ట్ర, దేశవిదేశాల నుండి మద్దతు పెరిగి నిరసనలు వెల్లువెత్తుతున్నాయని, అది చంద్రబాబు యొక్క గొప్పతనమని బండారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో పాటు రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మెప్పుకోసమే పరిటాల సునీత డ్రామాలు

## 8న ధర్మసంకల్ప సభను జయప్రదం చేయండి: ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం, అక్టోబర్5, ప్రభాతవార్త బ్యూరో:** వివిధ కేసులపై అరెస్ట్ అయిన దివంగత టిడిపి నేత పరిటాల రవి జైలులో ఉన్నప్పుడు మాజీమంత్రి పరిటాల సునీత ఎప్పుడూ ధర్నాలు చేయలేదని, తనపై అక్రమంగా కేసులు బనాయించారని ఎప్పుడూ ధర్నాలుచేయలేదని, అలాంటిది ప్రజా ధనాన్ని దోచుకున్న చంద్రబాబును అరెస్ట్ చేస్తే ధర్నాలుచేసి వెంటనే విడుదల చేయాలని పరిటాల సునీత అడగడం విడ్డూరంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యానించారు.గురువారం రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల ఎందుకు ఆంధ్రకు జగనే కావాలని కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, కేవలం చంద్రబాబు మెప్పు కోసమే పరిటాల సునీత డ్రామాలు అడుతోందని, ఇప్పటికైనా వాస్తవంలోకి వచ్చి చంద్రబాబు ప్రజలకు చేసిన మేలు చెప్పుకోవాలని,లేదా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పేదో చెప్పాలన్నారు. 25 యేళ్ళపాటు ప్రజలను నమ్మించి గొంతుకోశారని, తప్పు చేశాడు కాబట్టే జైలుకెళ్ళాడన్నారు. గత ప్రభుత్వంలో ప్రకాష్ రెడ్డి అనే వాడిని 5 యేళ్ళపాటు రామగిరిలోకి అడుగు పెట్టనివ్వలేదని, కుంటిమద్ది నుండి అలాగే వెనక్కు పంపించారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి వర్షాలు మొదలయ్యాయని, అయితే మహానుభావుడు లోకేష్ పాదయాత్ర చేపట్టినప్పటి నుండి వర్షం రాకుండా ఆగిపోయిందని, తిరిగి చంద్రబాబును జైలుకు పంపించినతరువాతే వర్షాలు మొదలయ్యాయని ఎద్దేవా చేశారు. గత 25 యేళ్ళుగా లేని విధంగా శాంతిభద్రతలు చాలా ప్రశాంతంగా ఉన్నాయని, చాలా గ్రామాల్లో మహిళలు భయంభయంగా గడిపి రోజులు చాలా ఉన్నాయన్నారు. భర్తబయటకు వెళితే భార్య భయపడే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఈ నెల 8వ తేదిన నిర్వహించే ధర్మ సంకల్ప సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు హయాంలో జరిగిన దోపిడి, న్యాయవ్యవస్థలో ఆధ్వర్యంలో జరగుతున్న పరిణామాలు గమనించాలని, ప్రజలతీర్పు కోసం ఈ నెల 8న అనంతపురంలో ధర్మసంకల్ప సభ పేరుతో భారీ ర్యాలీ చేపడుతున్నామన్నారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

# ఇస్రో శాస్త్రవేత్తలకు ఇతర రాష్ట్రాల్లోనూ సన్మానాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 5 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఘన విజయంతో షార్ శాస్త్రవేత్తలకు ఇతర రాష్ట్రాల్లోనూ ఘనస్వాగతాలు లభిస్తున్నాయి. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023లో భాగంగా రెండోరోజు గురువారం తమిళనాడు, ఒడిస్సాలలోని పలుచోట్ల షార్ శాస్త్రవేత్తలకు సన్మానించారు. తమిళనాడు విల్లుపురంలోని ఐఎఫ్ఇటి ఇంజనీరింగ్ కాలేజిలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ కళాశాల ముందు ఇస్రో రాకెట్లతో భారీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కళాశాల లోపల భారీ వేదికతో పాటు పెద్దసంఖ్యలో అక్కడి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఇస్రో శాస్త్రవేత్తలు మాటాడుతూ రాకెట్లు, ఉపగ్రహాల వల్ల దేశాభివృద్ధికి జరుగుతున్న ఉపయోగాల గురించి వివరించారు. ప్రత్యేకించి జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంతో పాటు స్థానిక ప్రముఖులు శాస్త్రవేత్తలను సన్మానించారు. ఒడిస్సాలోని పూరీ జగన్నాథ్ సంస్కృత విశ్వవిద్యాలయంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. అక్కడకు హాజరైన శాస్త్రవేత్తలకు ఎదురెళ్లి విద్యార్థులు, అధ్యాపకులు ఘనస్వాగతం పలికారు. సంస్కృత విశ్వవిద్యాల యంలో అందంగా అలంకరించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే తమిళనాడులో ఉన్న కోయంబత్తూరు కొంగునాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో కూడా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో షార్ శాస్త్రవేత్తలను సన్మానించారు. ఈ కార్యక్రమాలు మరో రెండురోజుల పాటు కొనసాగనున్నాయి. శ్రీహరి కోటలో గురు వారం విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించారు.



ఒడిస్సా అంతరిక్ష వారోత్సవాల్లో పాల్గొన్న షార్ శాస్త్రవేత్త

# 'జగనన్న ఆరోగ్య సురక్ష 'ను సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత




**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పిలుపునిచ్చారు. గురువారం రాజమహేంద్రవరం రూరల్ మండలం మురమండ -2 గ్రామ సచివాలయంలో ప్రజలకు వైద్య సేవలందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత , వైద్యాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విచ్చేసిన వారికి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని స్వయంగా పరిశీలించారు. రక్తహీనతను నివారణకు ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని రుచి చూశారు. కలెక్టర్ స్వయంగా దగ్గరుండి వృద్దులకు కళ్ల జోళ్లను అందించారు. అనంతరం వైద్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకు వచ్చిన పలువురుతో కలెక్టర్ ముఖాముఃఖ మాట్లాడారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి, రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెల్సుకున్నారు. కళ్లద్దాలను పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల్లో రక్తహీనతను నివారణకు వైద్యులు చెప్పిన సూచనలు పాటించాలని, ఇందుకోసం మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన చిన్నారి తల్లికి బాలుడు ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారం ఎలా అందించాలనే అంశంపై పలు సూచనలు ఇచ్చి, ఐసిడిఎస్ పిడికి పలు ఆదేశాలు జారీ చేశారు. టోకెన్లు జారీకి చెందిన నూతన మాడ్యుల్ ఇవ్వడం ఆమేరకు టోకెన్లు జారీ చేయాలని స్పష్టం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్య వివరాలను తెల్సుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వేని నిర్వహించడం జరిగిందన్నారు. అయితే నేరుగా శిబిరానికి వచ్చిన వారికి కూడా టోకెన్లు జారీ చేసి ఆరోగ్య డేటా ఎంట్రీ పూర్తి చెయ్యాలన్నారు. ఇంటి వద్దే ఏడు రకాల పరీక్షలను నిర్వహించి హెల్త్ ప్రొఫైల్‌లో వార వివరాలను నమోదు చేసి, అవసరమైన వారికి కేస్ షీట్లను రూపొందించినట్లు తెలిపారు. కంటి పరీక్షలను కూడా నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలను కూడా అందజేస్తామన్నారు. ప్రతీ గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, నిర్ణిత సమయం కేటాయించి, వారికి వైద్యం అందిస్తున్నట్లు ఏపి గ్రీనింగ్ సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ తెలిపారు. ప్రతీ శిబిరంలో ఇద్దరు పిహెచ్‌సి వైదుయ్యలతో పాటు మరో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు కూడా వచ్చి ఈ శిబిరాల్లో వైద్యాన్ని అందిస్తారని ఆయన తెలిపారు. వైద్య శిబిరాల్లో ఇసిజితో సహా మొత్తం 14 రకాల పరీక్షలను నిర్వహించి, 105 రకాల మందులను ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిసిహెచ్‌ఓ డాక్టర్ ఎన్ సనత్ కుమారి, ఐసీడీఎస్ పిడీ డాక్టర్ కె.విజయలక్ష్మి, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, జిల్లా క్షయ, ఎయిడ్స్ నివారణా అధికారి డాక్టర్ ఎన్.వసుంధర, డాక్టర్ ఆనంద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటి దశ మాస్టర్‌ప్లాన్ పనులకు ప్రాధాన్యత ఇవ్వండి

## 'ద్రోణ' ప్రతినిధితో ధర్మకర్తల మండలి సమీక్ష

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతిపాదనలు పరిశీలనలకే పరిమితమౌతున్న మాస్టర్ ప్లాన్ పనుల్లో మొదటి దశ పనులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సంబందించి ప్రభుత్వం 'ద్రోణా కన్సల్టెన్సికి' బాధ్యతలు అప్పగించారు. వారు ఏ ఆలయంలో ఏమేమి ఎక్కడెక్కడ ఉండాలనే అంశాలను పరిశీలించి ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి అందిస్తారు.ఈ నేపథ్యంలో గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'ద్రోణ కన్సల్టెన్సి' ఈ ప్రాంత ప్రతినిధి శ్రీకర్ ప్రతిపాదనలు తెచ్చారు. దీనిని దేవస్థానం పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో దేవస్థానం అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మెతో సమీక్షించారు.

**మూడు దశల్లో మాస్టర్ ప్లాన్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2016లో



మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి సమీక్షిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వంలో హైదరాబాదుకు స ంబంధించిన ఓ కన్సల్టెన్సికి బాధ్యతలు అప్పగించారు.ఆ కన్సల్టెన్సి రూపొందించిన ప్రతిపాదనలను నిపుణుల కమిటి కూడా పరిశీలించి పలు మార్పులు చేర్పులకు సమీక్షించారు. 2019లో ప్రభుత్వం మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయం మాస్టర్‌ప్లాన్ అటకెక్కింది. తరువాత మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం ముంబాయిలోని 'ద్రోణ కన్సల్టెన్సికి' రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో మాస్టర్ ప్లాన్‌లను రూపొందించే బాధ్యతను అప్పగించారు.నాలుగేళ్ళులో మాస్టర్‌ప్లాన్‌కు సంబందించి పరిశీలనలకే పరిమతమౌతుంది.ఈనేపథ్యంలో గురువారం ద్రోణ కన్సల్టెన్సి ప్రతినిధి శ్రీకర్ ప్రతిపాదనలు తెచ్చారు.వాటిని కంప్యూటర్లలో ప్రదర్శించారు.మూడు దశల్లో ప్రణాళికలు రూపొందించారు. మొదటి దశలో తేరువీధికి సమీపంలోని భిక్షాల గాలిగోపురం, శివయ్య గోపురం, మోక్ష గోపురం వరకు రూపొందించారు. ఇందులో గేట్‌లు, రాహుకేతుదోష నివారణ టిక్కెట్లుకు సంబంధించిన క్యాకాంప్లేక్సులు,కార్‌పార్కింగ్,జలవినాయక ఆలయం నుంచి దూర్జటి కళాప్రాంగణం వరకు రాహుకేతుదోష నివారణ పూజల మండపాలు ద్యూయల్ భవనాలు అంటే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా నిర్వహించుటకు లేని సమయంలో ఒకే సారి 600 మందికి పూజలు నిర్వహించుటకు మండపాలు నిర్మించుటకు ప్రతిపాదించారు. ఇందుకు సంబంధించిన అంశాలను ప్రదర్శించారు.

**రెండవ దశలో స్వర్ణముఖి 3వ దశలో లోబావి ఆధునీకరణ:** మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా రెండవ దశలో స్వర్ణముఖి పరిసరాల్లో అభివృద్ధి ఆధునీకరణను రూపొందించారు. 3వ దశలో లోబావి ఆధునీకరణ పనులను ప్రతిపాదించారు.ఇందులో భాగంగా త్రినేత్ర అతిధి గృహం నుంచి గంగా సదన్ వరకు కొత్తగా రోడ్డును ప్రతిపాదించారు.అలాగే లోబావిలో పరిపాలనా భవనాలు,అన్నదాన మండపాలను రూపకల్పన చేసారు.వాటిని పరిశీలించిన మీదట ఒకే చేస్తే దేవాదాయశాఖ కమిషనర్‌తో చర్చిస్తారు. తరువాత సంబంధిత మంత్రితో సమీక్షించి అంచనాల ప్రతిపాదనలు రూపొందిస్తారు.వీటిని పరిశీలించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రస్తుతం మొదటి దశ పనులకు అమోదించారు. యుద్ధ ప్రాతిపదికపై పనులను ప్రారంభించుటకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ సమీక్షల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ కె.వి సాగర్‌బాబు, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇలు కిషోర్,రాజేశ్వరి,శోభారాణి, మురళి, ఎఇఓ ఏకే ధనపాల్,డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్షతో పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం: సామినేని

**జగ్గయ్యపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకోసం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టి పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, తిరుమల తిరు పతి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తొర్రగుంటపాలెం అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ముంగిటకు మెరుగైన వైద్యం తీసుకురావటం ప్రధాన లక్ష్యంగా, తన తండ్రి డాక్టర్ వైఎస్ఆర్ అందించిన స్ఫూర్తితో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వైద్యనిపుణుల పర్యవేక్షణలో వైద్యప రీక్షలు నిర్వహిస్తూ, ఉచితంగా ఔషధాలు పంపిణీచేస్తు న్నట్లు ఉదయభాను అన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, విజయవాడ శ్రీదుర్గామాత ఆలయ డైరెక్టర్ నంబూరి రవి, కౌన్సిలర్లు కొలగాని రాము, నూకల సాంబ, గింజుపల్లి వెంకట్రామయ్య, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మెపల్లి నరేంద్రరావు, ప్రభుత్వవైద్యశాల అభివృద్ధి కమిటి సభ్యులు కఠారి హరిబాబు, వైద్యాధికారులు షేక్ సైల, వి మోతిబాబు, సి సీతారామ్, బి రాజ్‌కుమార్ తదితర వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ ప్రతినిధులు ప్రభుత్వవిప్ ఉదయభానును కలుసుకుని ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో కెభరద్వాజ్, షేక్ కాలేశా, బోనం ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష కిట్స్ పంపిణీచేస్తున్న ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

**1100ల మందికి రాజన్న అన్నదానం:** దివంగత సిఎం డాక్టర్ వైఎస్ఆర్ ఆశయస్ఫూర్తితో జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద 65 రోజుల క్రితం ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుండగా గురువారం వెజ్‌బిర్యాణీ, ఆలూకూర్మా, గోంగూర చట్నీలతో ఉచిత భోజనం పంపిణీచేశారు. ప్రభుత్వవిప్ ఉదయభాను స్వయంగా పాల్గొని పేదలు, కార్మికులకు వడ్డించారు. బుధవారం చేపల కూరలు వడ్డించి పేదల క్షుద్బాధను తీర్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పిచ్చిచెట్ల తొలగింపు:** జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లోగల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో పెరిగిపోయిన పిచ్చిమొక్కలు, పొదలు, అడ్డదిడ్డంగావున్న రాళ్ళను ప్రభుత్వవిప్ ఉదయభాను సొంత ఖర్చుతో జెసిబి ఏర్పాటుచేసి తొలగింపజేశారు. 600ల మంది విద్యార్థినులు ఈపాఠశాలలో చదువుతుండగా వారి సంక్షేమం కోసం గురువారం అప్పటికప్పుడే జెసిబిని ఏర్పాటుచేసి పాఠశాల ప్రాంగణమంతా పరిశుభ్రం చేయించారు.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(b) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(c) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(d) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-10-23) అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL5071594, 5089419. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5079488, 5094092. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5107730. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5108740, 5108803, 5114510. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; P566GOL5083287, 5083344, 5089898, 5089841, 5090691. (14-10-23): గూడూర్; P5N7GOL5106493. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL5094477. (16-10-23) కంచర పాలెం జీఎల్; PI54GOL5071167, 5090638, 5090709. కాసీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; P6X9GOL5079173. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL5082899. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482GOL5083729, 5083849. మధురవాడ జీఎల్; PI93GOL5090090. (17-10-23): మార్కాపూర్; PW03GOL5089939. నెల్లూర్; P468GOL5089575, 5094365. నెల్లూరు జిఐ; P19IGOL5072732, 5079427, 5091890, 5107088. కొత్త గాజువాక జీఎల్; PI53GOL5105760, 5113519. పాత గాజువాక జీఎల్; PB47GOL5073875, 5072078, 5072344, 5072594, 5072403, 5106368, 5106060. (18-10-23) పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL5083126, 5113622. పెందుర్తి జీఎల్; PI92GOL5106893. పీలేరు కడప రోడ్ జీఎల్; P6U9GOL5079334. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5105459, 5105587, 5105245. (19-10-23) శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్; P525GOL5084357, 5084242, 5084447, 5084716, 5084633, 5094607, 5094665, 5093916. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; P25WGOL5104818, 5105043. తణుకు; P6I4GOL5096546, 5096375, 5107239, 5107419, 5107632. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8GOL5070067, 5091708. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9GOL5073376, 5073617, 5073754, 5090651, 5090748. (20-10-23) విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL5114037, 5113660. VIZAG; P408GOL5084918, 5098864, 5107536. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL5105562, 5106823, 5106745. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; P470GOL5075142, 5075461, 5075593, 5075896, 5075670, 5075323, 5083173, 5083331, 5082709, 5082847, 5083903, 5083701, 5088489, 5097792.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

రాజకీయవేత్తలు ఎక్కడైనా ఒక్కటే. నదులు లేనిచోట వంతెనలు నిర్మిస్తామని హామీ ఇస్తారు.

-నికిటా కృశ్చేవ్

# వ్యయం మూరెడు, వ్యర్థం బారెడు

శక్తికిమించిన సహాయంకానీ, సహకారం కానీ చివరకు కార్యక్రమాలు చేయడం అంత శ్రేయస్కరం కాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వస్తుందనే విషయాన్ని విస్మరించకూడదు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో ఎందరో పెద్దల విషయంలో ఇది రుజువు అయింది. ఏదో ఒకటి రెండు సందర్భాల్లో అంటే అర్థంచేసుకోవచ్చు. కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా నమ్మిన కాడికి అప్పుతెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ ప్రభుత్వానికికానీ ఏదో ఒక నాటికి చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేమీ కొత్త విషయం కాదు. ఎన్నో సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలాకు సంకేతం ఆస్తులు కుదువ బెట్టుకోవడం, అమ్ముకోవడం అవి కూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిగణిస్తారు. ఒకరకంగా సమాజ బహిష్కరణకు గురైనట్లే. దివాలా తీసిన వ్యక్తిని కానీ, కుటుంబాన్ని కానీ సమాజం ఎలా చూస్తుందో వేరే చెప్పక్కర్లేదు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటురాష్ట్రాల పాలకులు ఇష్టానుసారంగా అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. కార్యక్రమాలకు హద్దూపద్దు లేకుండా వెచ్చిస్తున్నారు. ఒకనాడు మిగులు నిధులతో ఉన్న రాష్ట్రాలు ఎన్నో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీకే యేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇక పన్నుల మీద పన్నులు వేసి ప్రజల నడ్డి విరిచే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నది. ఫలితంగా అదుపు లేకుండా ధరలు పెరిగిపోతున్నాయి. సంక్షేమ కార్యక్రమాల పేరుతో చేస్తున్న వ్యయం ఎటు దారితీస్తుందోననే ఆందోళనలు ఆర్థికనిపుణులే వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇందుకు భిన్నంగా లేవు. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. దారిద్ర్య రేఖకు దిగువనున్న లక్షలాది మంది నిరుపేద బడుగు, బలహీన వర్గాలను చేయూత నివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. ఇందులో మరో వాదనకు తావేలేదు. ప్రజాస్వామ్య వాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. వ్యతిరేకించలేరు కూడా. కానీ వారి పేరుమీద జరుగుతున్నదేమిటి? వారిని చూపి జరుగుతున్న వేలాది కోట్ల రూపాయల దేశవ్యాప్తంగా దోపిడీకి అడ్డుకట్ట వేసేదెవరు? ఈ కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి తెచ్చుకుంటున్న డబ్బులు ఇలా దుర్వినియోగం కావడం ఎంతవరకు న్యాయమో పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధి శాఖ దేశవ్యాప్తంగా ఇప్పటికే లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించారు. వెచ్చిస్తున్నారు. అసలు ఏ పద్దుకింత ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కోట్లాది మంది కుటుంబాలను ఆదుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ఆ దుర్భర పరిస్థితుల నుంచి దాటించామని అంకెలతోసహా వెల్లడిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలనే తీసుకున్నా గ్రామీణాభివృద్ధి శాఖ లెక్కల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి సంఖ్య ఇరవైశాతానికి మించదని స్పష్టం చేస్తున్నారు. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా కానీ నిరుపేదలకు ఇచ్చే తెల్లకార్డుల సంఖ్య చూస్తే దారిద్ర్యరేఖ దిగువనున్నవారి సంఖ్య ఎనభైశాతానికిపైగా ఉంటుంది. ఇంకా కార్డుల కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. రెండూప్రభుత్వ విభాగాలే. ఒకదానికొకటి పొంతన ఉండదు. ఇందులో ఏది సత్యం, ఏది అసత్యం అన్న విషయం పాలకులకు తెలియంది కాదు. దేశవ్యాప్తంగా ఎన్నివేల కోట్ల రూపాయలు యేటా దళారుల కైవసం అయిపోతున్నదో అంతుబట్టదు. బినామీ కార్డులు ఏరివేతకు గతంలో శ్రీకారం చుట్టారు. లక్షలాది బోగస్ కార్డులు బయటపడ్డాయి. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌లు, బియ్యం ఒకటేమిటి సంక్షేమ కార్యక్రమాల్లో జరుగుతున్న దోపిడీ అంతా, ఇంతా కాదు. దళారుల పాత్ర గురించి ఇక్కడ ప్రస్తావించక తప్పదు. ఇదంతా అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అనర్హులను ఏరివేయలేని నిస్సహాయ పరిస్థితి. దళారులను అరికట్టలేని దౌర్భాగ్యపరిస్థితి. ఈ కార్యక్రమంలోనే కాదు దళారులు అన్ని కార్యక్రమాల్లోనూ భాగస్వాములు అవుతున్నారు. వ్యవసాయరంగంలో అయితే చెప్పలేని పరిస్థితి. రైతులకు ఏమాత్రం గిట్టుబాటుకావాలనా దళారులకు మాత్రం కల్పతరువుగా మారిపోతున్నది. లాభాల కోసం వ్యాపారులు వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వారు వ్యవహారాల్లో పెద్దగా తప్పుపట్టలేని పరిస్థితి. నెలనెలా వేలాది రూపాయలు ప్రజాసొమ్ము జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారులు ఏమంటారు? అన్నింటికంటే ముఖ్యంగా దీన్ని పెంచి పోషిస్తున్న రాజకీయ నేతలను నిలదీయాలి. గతంలో పాలకులు వీరిని ప్రోత్సహించడంతో ఎన్నో పవిత్ర ఆశయాలతో ప్రవేశపెట్టిన పథకాలు నీరుగారిపోయాయి. ఈ లోపాలన్నింటిని సరిదిద్దకొని ప్రజాసొమ్ము వృధా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. ఏదిఏమైనా ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లోనూ దళారుల పాత్రను నిర్మూలించేందుకు రాజకీయాలకు అతీతంగా నేతలు అందరూ నడుం కడితేతప్ప మాటల్లోని సంక్షేమం చేతల్లోకి రాదు. ఆశించిన ఫలితాలు దక్కవు.

ఉన్నత స్థానానికి ఎదగడానికి సాధనంగా ఉపయోగపడటమే రాజకీయాల లక్షణం.



శామ్యూల్ జాన్సన్

గొప్ప గొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

## ప్రజావాక్కు



### అపరిష్కృతంగా కావేరి వివాదం

కావేరి నదీ జలాల పంపిణీపై సుదీర్ఘకాలంగా ఇరుగుపొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకల మధ్య వివాదం కొనసాగుతుంది. కావేరి బోర్డు తాజా ఆదేశాల కారణంగా ఈ వివాదం మరింత వేడెక్కింది. కావేరిజలాలు కర్ణాటకకుఎంతో అవసరం. ముఖ్యంగా బెంగళూరు నగరంలోని 1.4కోట్ల మంది తాగునీటి అవసరాలను తీర్చేది కావేరి నదిజలాలే. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటంవల్ల కర్ణాటకవాటాను పెంచడానికి బదులు కోత విధించడం అన్యాయమని కన్నడ ప్రజల వాదన. కర్ణాటక ప్రభుత్వం కావేరినీటిని విడుదల చేయకపోతే తమిళనాడులోని డెల్టా ప్రాంతంలో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతాయని తమిళనాడు రైతాంగం ఆందోళన చెందుతున్నారు. ఇరు రాష్ట్రాల నీటి యాజమాన్య బోర్డు నిర్ణయాలను ఇరువురూ వ్యతిరేకిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం లేదా?

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### జవాన్ల సేవలు మరువరాదు

రాత్రనక,పగలనక ఎండనక,వాననక,చలి అనక అనుక్షణం భారతదేశం రక్షణకై అలుపెరుగని పోరాటం సల్పుతూ తుపాకి గుండ్లకు ఎదురొడ్డి కోట్లాదిమంది దేశ ప్రజానీకానికి శత్రువుల నీడ కూడా తాకకుండా చేస్తున్న మన వీర జవాన్ల త్యాగనిరతిని మనమెప్పుడు మరచిపోకూడదు. పెడచెవిన పెట్టకూడదు. ఒక విధంగా చెప్పాలంటే మన తల్లిదండ్రులతో సమానంగా మనవీర జవాన్లను ఆదరించాలి. శత్రు దేశాలతో జరిగే యుద్ధ రంగంలో కాలుమోపి, సమరభేరి మ్రోగించి తమపరాక్రమాన్ని, ప్రతాపాన్ని ప్రదర్శించేందుకు ఎల్లవేళలా ఉద్రిక్తులయ్యే మన వీరజవాన్ల తెగువ,అంచెలంచెల దేశభక్తికి ప్రతిఒక్కప్రజానీకం శిరస్సు వంచి శతకోటి నమస్కారాలు తెలియచేయాలి.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### కబ్జాలను అరికట్టండి

గతకొన్నేళ్లుగా పలువురు చెరువులను ఆక్రమించుకుంటున్నారు. యంత్రాలు పెట్టి చదును చేసి నిర్మాణాలను చేపడుతున్నారు. భూముల ధరలు పెరగడంతో చివరికి రహదారులను కూడా కబ్జా చేసి దారుణాలకు పాల్పడుతున్నారు. కబ్జా కారణంగా చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. వర్షాకాలంలో ఈ కబ్జాల కారణంగా పైప్‌లైన్‌లు పగిలిపోయి నీరంతా బయటకు వస్తుంది. దీంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానిక అధికారులు సర్వే చేసి ఆక్రమణలను తొలగించాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ప్రభుత్వం చొరవ చూపాలి

తెలంగాణ రాష్ట్రంలో టీచర్ల బదలీలు, ప్రమోషన్లు ప్రహసనంగా మారాయి.ఒకే రాష్ట్రంలో ఒకమల్టీజోన్‌లో ప్రమోషన్లు నిలిచిపోగా మరొక మల్టీజోన్‌లో జరుగుతున్నాయి. హైస్కూల్ విద్యలో కీలక పర్యవేక్షక అధికారులు అయిన గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులు రెండో మల్టీజోన్‌లో 750 వరకు ఖాళీగా ఉన్నాయి. విద్యాశాఖలో ఇన్నిపోస్టులు ఏళ్లతరబడి ఖాళీగాఉంటే అనుకున్న ఫలితాలు ఎలాసాధ్యం అవుతాయి? ఎలిమెంటరీ విద్యలో కీలక పర్యవేక్షక అధికారులు అయిన ఎంఈవో వ్యవస్థ సరైన సర్వీస్ నిబంధనల కొరవడి రెండు దశాబ్దాలుగా ఇంఛార్జీలతోనే నెట్టుకొస్తున్నారు. ఇప్పుడు పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోవడంతో కొన్ని జిల్లాల్లో అసలు ఎంఈవోలు లేని పరిస్థితి ఏర్పడింది. పాఠశాల విద్య గాడిన పడాలంటే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కోర్టు స్టేను తొలగించి రెండో మల్టీజోన్‌లో నిలిచిపోయిన ప్రమోషన్‌ల ప్రక్రియను వెంటనే చేపట్టాలి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

### సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 164 మండలాల్లో ఆంగ్ల మాధ్యమ మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ఇందులో రెగ్యులర్ ప్రిన్సిపల్స్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ విధానంలో నియామకం అయినారు. ఈ రెగ్యులర్ టీచర్స్‌కు హెల్త్‌కార్డులు,010పద్దు కింద జీతాలు అందించాలి. కారుణ్య నియామకాలు అమలు చేయాలని సర్వీస్‌లో చనిపోయిన రెగ్యులర్ సిబ్బంది కుటుంబాలు కోరుతున్నాయి.

-బి. సురేష్, శ్రీకాకుళంజిల్లా

### అడవులను సంరక్షించుకోవాలి

ఆదివాసులు అడవుల్లో నివసిస్తుండడం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకోటూరిజం అనిచెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవుల ధ్వంసం కారణంగా జంతువుల మనుషుల నివాస ప్రాంతాల్లోకి వస్తున్నాయి. వీటివల్ల కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. అడవులు ఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది. కనుక అడవులను సంరక్షించుకోవాలి. అడవులు అంతరించిపోకుండా చూసే బాధ్యత అందరిది.

- ఎన్.సీతారామయ్య, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశాన్ని ప్లాస్టిక్ రహితం చేయడం అవసరం

**ప్లాస్టిక్‌వల్ల వచ్చే నష్టాలలో భూసారం పెరగకుండా అడ్డుపడుతుంది. మట్టిలో విషరసాయనాలు చేరుతాయి.అవి భూగర్భ జలాల్లో కలిసి మానవాళి ప్రాణికోటికి హానిచేస్తున్నాయి. యేటాపక్షులు చేపలు, జంతువులు ప్లాస్టిక్‌వల్ల చనిపోతున్నాయి. అంతరించిపోతున్న ప్రాణుల్లో దాదాపు 700జాతులు ప్లాస్టిక్ వల్ల ప్రభావితమైనట్లు గుర్తించారు. మనం తినే జలచరాల్లో మైక్రోప్లాస్టిక్, నానో ఫైబర్ వ్యర్థాలను కూడా కొనుగొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను మండించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా 20 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉత్పత్తి అవుతోంది. ఇది 60 లక్షల మంది మరణాలకు కారణమవుతున్నట్లు అంచనా.బహిరంగ ప్రదేశాల్లో కాల్చడంవల్ల శ్వాసకోశ రుగ్మతలు వస్తున్నాయి.క్యాన్సర్, ఎండోక్రైన్‌గ్రంధి దెబ్బతినడం, చర్మవ్యాధులు సోకుతున్నాయి.**

మోటె చిరంజీవి

ప్లాస్టిక్ మన నిత్యజీవితంలో భాగమైపోయింది. బకెట్లు, డబ్బాలు, సంచులు ఇంకా ఇంట్లో ఏ మూల చూసినా ఖచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉంటుంది. అయితే ప్లాస్టిక్ వస్తువుల కన్నా ప్లాస్టిక్ సంచుల వాడకమే ప్రమాదం. పలుచగా ఉండే ఈ ప్లాస్టిక్ సంచులను అతిగా వాడి ఎక్కడ పడితే అక్కడ పడేయడం, వీటిని రీసైకిల్ చేసే అవకాశం లేకపోవడం వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదమే ఎదురవుతుందని పర్యావరణ హితులు భయపడుతున్నారు. ప్లాస్టిక్ అనే పదం ప్లాస్టికో అనే గ్రీకుపదం నుంచి పుట్టింది. దీనిని మొదటిసారి అలెగ్జాండర్ పార్క్స్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త తయారు చేశాడు. దీనిని క్రూడాయిల్‌తో తయారు చేస్తారు. అంటే ముడి చమురు అన్నమాట. ప్రపంచవ్యాప్తంగా సుమారు వంద మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. ప్లాస్టిక్‌ను 1898లో కనిపెట్టినా, అది భారీస్థాయిలో ఉత్పత్తి చేయడం 1939లోనే సాధ్యమైంది. అప్పటి నుంచి ప్లాస్టిక్ మన జీవితాలను పూర్తిగా ఆవహించింది. ఒక్కసారి మాత్రమే వాడి పారేసే ప్లాస్టిక్ సామాగ్రితోపాటు అనేక ఇతర పనులకు ప్లాస్టిక్ వాడడం విస్తరించింది. ప్లాస్టిక్ చౌక, తేలిక,ఎలా కావాలంటే అలా వంగుతుంది. ప్లాస్టిక్ స్థానంలో మరో పదార్థాన్ని వినియోగించడం సులభం కాదు. ప్లాస్టిక్ వాడకం ఒక రకంగా ఆర్థికాభివృద్ధికి చిహ్నం. ప్లాస్టిక్ వాడకాన్ని పారిశ్రామిక దేశాల నుంచి అలవాటు చేసుకున్నాం. వాడి పారేయడానికి అనువుగా ఉంటుందని ప్లాస్టిక్ వాడుతున్నాం. ప్లాస్టిక్ కార్బన్, అధిక పరమాణు ద్రవ్యరాశి కలిగిన ఇతర మూలకాల సింథటిక్ పాలిమర్‌లు. పాలిమర్‌లు మోనోమర్‌ల పొడవైన గొలుసులు, సున్నితంగా ఉంటాయి.ఘన వస్తువులుగా కూడా మార్చబడతాయి. ఇదిపెట్టెలు, ప్యాకేజింగ్, క్యారీ బ్యాగ్‌లు, స్విచ్‌లు, పాత్రలు, విద్యుత్ వైర్లు, ఫైర్ రెసిస్టెంట్ ఫాబ్రిక్ మొదలైన వాటిలో ఉపయోగించబడుతుంది. అనేక రకాల పాలిమర్‌లు ఉన్నప్పటికీ సాధారణంగా ప్లాస్టిక్‌లు తేలికగా బలంగా ఉంటాయి.ప్లాస్టిక్‌లు అచ్చువేయబడి, వెలికితీయబడి, తారాగణం చేయబడి, అనంతమైన ఆకారాలు, చలనచిత్రాలు, వస్త్ర ఫైబర్‌లలోకి లాగబడవచ్చు. పూతలు, సీలాంట్లు, జిగురులలో కూడా ప్లాస్టిక్‌లు ఎక్కువ భాగం ఉంటాయి. ప్లాస్టిక్ అనేది ఒక పాలీమెరిక్ పదార్థం. అనగా అణువులు చాలా పెద్దవిగా ఉండే పదార్థం. తరచుగా అంతంలేని ఇంటర్‌కనెక్ట్ లింక్‌ల శ్రేణితో రూపొందించబడిన పొడవైన గొలుసులను పోలిఉంటుంది. రబ్బరు, పట్టువంటి సహజ పాలిమర్‌లు సమృద్ధిగా ఉన్నాయి. అయితే ప్రకృతి ప్లాస్టిక్‌లు పర్యావరణ కాలుష్యంలో చిక్కుకోలేదు. ఎందుకంటే అవి పర్యావరణంలో కొనసాగవు. అయితే నేడు సగటు వినియోగదారుడు సహజ క్షయం ప్రక్రియలను ఓడించడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడిన అన్నిరకాల ప్లాస్టిక్ పదార్థాలతో రోజువారీ సంప్రదింపులు జరుపుతాడు. ప్రధానంగా పెట్రోలియం నుండి ఉత్పన్నమైన పదార్థాలు దానిని అచ్చు వేయవచ్చు. తిప్పవచ్చు లేదా పూతగా వర్తించవచ్చు.సింథటిక్ ప్లాస్టిక్స్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి జీవ అధోకరణం చెందని, అవి సహజ వాతావరణంలో కొనసాగుతాయి.అంతేకాకుండా ఉత్పత్తి చేయబడిన మొత్తం ప్లాస్టిక్‌లలో దాదాపు 50 శాతం వాటా కలిగిన అనేక



తేలికైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు, ప్యాకేజింగ్ మెటీరియల్‌లను ల్యాండ్‌ఫిల్‌లు, రీసైక్లింగ్ సెంటర్‌లు లేదా ఇన్‌సినరేటర్‌లకు తదుపరి తొలగింపు కోసం కంటైనర్‌లలో జమ చేయలేదు. ప్లాస్టిక్ వస్తువులను వాడిన తర్వాత వాటిని చేతకుప్పల్లో కుప్పలు వేయబడి, లేదా అనుకోకుండా గాలి వీచినప్పుడు, అవి వెంటనే పర్యావరణాన్ని కలుషితం చేయడం ప్రారంభిస్తాయి. నిజానికి ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌తో నిండిన ప్రకృతి దృశ్యాలు ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో సర్వసాధారణంగా మారాయి. ప్లాస్టిక్‌ను అక్రమంగా డంపింగ్ చేయడం, కంటైన్‌మెంట్ నిర్మాణాల పొంగిపొర్లడం కూడా ఒక పాత్రను పోషిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అధ్యయనాలు ఏ నిర్దిష్ట దేశం లేదా జనాభా సమూహాన్ని అత్యంత బాధ్యతాయుతంగా చూపించలేదు. అయినప్పటికీ జనాభా కేంద్రాలు అత్యధిక చెత్తను ఉత్పత్తి చేస్తాయి. ప్లాస్టిక్ కాలుష్యం కారణాలు ప్రభావాలు నిజంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి. దేశంలోని 60నగరాలలో సరాసరి రోజుకు మనం 18వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడేస్తున్నాం. అందులో కేవలం 10వేలకు పైగా టన్నుల వరకు మాత్రమే తిరిగి రీసైక్లింగ్ చేస్తున్నాం. కాని 8వేల టన్నులపైగా ప్లాస్టిక్‌ను పూర్తిగా చెత్తరూపంలో వదిలిపెడుతున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లేదా డిస్పోజబుల్ ప్లాస్టిక్ అనేది సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లో ప్లాస్టిక్ సంచులు, స్ట్రాస్, కాఫీ, టీ కలపడానికి ఉపయోగించే చిన్నముక్కలు. నీటి సీసాలు, ఆహారం, శీతలపానీయాలు చుట్టడానికి ఉపయోగించే ప్లాస్టిక్‌ఉన్నాయి. ప్రపంచం ప్రతి సంవత్సరం దాదాపు 300 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేస్తుందని అంచనా.వీటిలో సగం ఒకే ఉపయోగం కోసం వాడతారు.తమిళనాడు, తెలంగాణ,మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్ సింగ్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించాయి. ప్లాస్టిక్‌ల ఉత్పత్తిలో స్టెబిలైజర్‌లు లేదా కలరెంట్‌లుగా జోడించబడే సంభావ్య హానికరమైన రసాయనాల ఉపయోగం కూడా ఉంటుంది. వీటిలో చాలావరకు పర్యావరణ ప్రమాద అంచనాకు గురికాలేదు. మానవ ఆరోగ్యం పర్యావరణంపై వాటి ప్రభావం ప్రస్తుతం అనిశ్చితంగా ఉంది. అటువంటిదే ఒక ఉదాహరణ పివిసి తయారీలో ఉపయోగించే థాలేట్స్. పివిసి గతంలో చిన్న పిల్లల కోసం బొమ్మలలో ఉపయోగించబడింది. ఈ బొమ్మలను వాడినప్పుడు థాలేట్లు విడుదలవుతాయని ఆందోళనలు ఉన్నాయి. పర్యావరణంపై థాలేట్‌ల ప్రభావాల ప్రమాద అంచనా ప్రస్తుతం నిర్వహించబడుతోంది. అవి నేలమట్టం అయిన తర్వాత అవి విచ్ఛిన్నం కావడానికి చాలా సమయం పట్టవచ్చు. ఎక్కువ ప్లాస్టిక్ ఉత్పత్తులు ముఖ్యంగా ప్లాస్టిక్ ప్యాకేజింగ్, వాటిని కొను గోలు చేసిన వెంటనే పారవేయడం వలన నేలను, నీటిని, గాలిని కలుషితం చేస్తూ అత్యంత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ప్లాస్టిక్‌వల్ల వచ్చే నష్టాలలో భూసారం పెరగకుండా అడ్డుపడుతుంది. మట్టిలో విషరసాయనాలు చేరుతాయి.అవి భూగర్భ జలాల్లో కలిసి మానవాళి ప్రాణికోటికి హానిచేస్తున్నాయి. యేటాపక్షులు చేపలు, జంతువులు ప్లాస్టిక్‌వల్ల చనిపోతున్నాయి. అంతరించిపో తున్న ప్రాణుల్లో దాదాపు 700జాతులు ప్లాస్టిక్ వల్ల ప్రభావితమై నట్లు గుర్తించారు. మనం తినే జలచరాల్లో మైక్రోప్లాస్టిక్, నానో ఫైబర్ వ్యర్థాలను కూడా కొనుగొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను మండించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా 20 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉత్పత్తి అవుతోంది. ఇది 60 లక్షల మంది మరణాలకు కారణమవుతున్నట్లు అంచనా.బహిరంగ ప్రదేశాల్లో కాల్చడంవల్ల శ్వాసకోశ రుగ్మతలు వస్తున్నాయి.క్యాన్సర్, ఎండోక్రైన్‌గ్రంధి దెబ్బతినడం, చర్మవ్యాధులు సోకుతున్నాయి.ఇది ఒకవిధంగా ప్రమాదకర హెచ్చరికలాంటిది. కాబట్టి ప్రతిఒక్కరూ బాధ్యతగా ఆలోచించి తగినచర్యలు తీసుకొనిదేశాన్ని ప్లాస్టిక్‌రహిత దేశంగా చేయడమే లక్ష్యంకావాలి.ఆదిశగా ప్రయత్నం చేయాలి.●

# పాఠశాలల్లో అల్పాహార పథకం!

లకావత్ చిరంజీవి నాయక్

విద్యార్థులకు శారీరక, మానసిక ఎదుగుదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కారుబడులలో విద్యనభ్యసించే బాలబాలికలను ఆకలిబాధ నుంచి దూరం చేసేందుకు అక్టోబరులో అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయానికి విద్యార్థులు, తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 27,147 పాఠశాలల్లో మొత్తం 23 లక్షల మంది విద్యార్థులు ఈపథకం ద్వారాబ్రేక్‌ఫాస్ట్ చేయబోతున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతోపాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండే విధంగా ప్రభుత్వం అల్పాహారం పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచడం పిల్లలను సామాజిక సమభావననుపెంపొందించడం పోషకాహారం లోపానికి రక్తహీనతకు చెక్‌పెట్టడం మధ్యాహ్నభోజన పథకాన్ని విద్యార్థులలో ప్రోటీన్ లోపాన్ని నివారించుటకు, వారి ఎదుగుదలకు పోషక పదార్థాలు అందించుటకు వారానికిమూడు రోజులు గుడ్లు, మూడు రోజులుగా రాగిజావ అందిస్తున్నది. ప్రభుత్వబడులలో విద్యనభ్యసించే పిల్లల కుటుంబాల నేపథ్యాన్ని ఒక్కసారి పరిశీలిస్తే రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబాలది. వారి తల్లిదండ్రులు దినసరి కూలీలు, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటారు. ఉదయాన్నే వ్యవసాయ, కూలీ పనులకు వెళ్లిపోతారు. అల్పాహారం తమ పిల్లలకు అందించే ఆర్థికస్తోమత వారికి అసలుకేఉండదు. అల్పాహారం తినకుండానే విద్యార్థులు బడికి వచ్చేస్తున్నారు. అందువలన ఆకలితో టీచర్లు బోధించే పాఠాల పట్ల వారికి ఏకాగ్రత ఉండటం లేదు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వ తరహాలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇటువంటి చారిత్రక నిర్ణయంతో దేశంలో రెండవ తెలంగాణ రాష్ట్రంగా చరిత్రలోనే నిలిచిపోతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో అల్పాహారం ప్రతి రోజు ఉదయం 9.30నిమిషాలకు విద్యార్థులకు అందించను



న్నారు. సోమవారం గోధుమ ర్వ ఉప్మా, చట్నీ, మంగళవారం బియ్యం రవ్వ,చట్నీ, బుధవారం బొంబాయి రవ్వఉప్మా సాంబార్, గురువారం రవ్వపొంగల్, శుక్రవారం రవ్వకిచిడి, సాంబార్, శనివారం గోధుమ రవ్వకిచిడి, సాంబార్ ఇవే కాకుండా ఆ రక్త హీనతను నిరోధించే చిక్కి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెంచే ఆకుకూరలతో కూడిన పదార్థాలు చేరిస్తే బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వం బడులలో అమలవుతున్న మధ్యాహ్నభోజన పథకానికి అయ్యేఖర్చును తెలంగాణ ప్రభుత్వమే భరిస్తుంది. ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక పాఠశాల 1వ నుండి 5వ తరగతి విద్యార్థులకు 5:45 రూపాయలు. ప్రాథమికోన్నత పాఠశాలలో 6వ నుండి 8వ తరగతి విద్యార్థులకు 8:45 రూపాయలు, ఉన్నత పాఠశాల 9,10 తరగతి విద్యార్థులకు 10:67రూపాయల చొప్పునఖర్చు చేస్తున్నది. అదనంగా ఒకటి నుండి 8వ తరగతుల విద్యార్థులకు కోడిగుడ్డ ఖర్చును ప్రభుత్వమే అదనంగా 5:00 రూపాయలు చెల్లిస్తున్నది. ప్రస్తుత నిత్యావసర కూరగాయల ధరలు ఆకాశం అంటుతున్న తరుణంలో ప్రభుత్వం ఏమేరకు ధరలు ఖర్చుచేస్తుందో అర్థం అవుతుంది. నిర్ణయం గొప్పది అయినా ఆచరణలో ఏ మేరకు అల్పాహారం పథకం సత్ఫలితాలు ఇస్తుందో వేచి చూడాలి. మధ్యాహ్నభోజన పథకం బిల్లులుచెల్లింపులు కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవం.ఈ నేపథ్యంలో అల్పాహారం పేరుతో మరో కొత్తపథకాన్ని ప్రవేశపెట్టడంతో వారికి పనిగంటలు, వంట సమయం పెరుగుతుంది. మధ్యాహ్నభోజన నిర్వహణ అల్పాహారం రాగిజావా పంపిణీ తదితర కార్యక్రమాలను ఉపాధ్యాయుల తలకుమించిన భారంగా మారే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నారు. బియ్యం పంపిణీ వాటిలెక్కలు బిల్లులు తదితర పనులకే సమయం వెచ్చించడంతో బోధన సజావుగా సాగడం లేదు. తెలంగాణలో 'మన ఊరు, మనబడి, మన బస్తీ-మనబడి పథకంద్వారా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారు.విద్యాబోధనలో మార్పులు తెస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటుపుస్తకాలు, యూనిఫాం అందించడంతోపాటు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నభోజనంతోపాటు అల్పాహారం సౌకర్యంతో మెరుగైన ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. ●

# అంతరిక్ష రంగంలో భారత్ ముందంజ



రామ కిష్టయ్య సంగనభట్ల

మానవ ప్రగతిని మెరుగుపడటానికి కారణం అవుతున్న సైన్స్ అండ్ టెక్నాలజీకి గుర్తుగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ప్రపంచ అంతరిక్ష వారం ప్రతి సంవత్సరం అక్టోబరు 4వ తేదీ నుండి అక్టోబరు 10వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించబడుతుంది. 1957 అక్టోబరు 4న స్పుట్నిక్ 1 అనే తొలి మానవ నిర్మిత ఉపగ్రహాన్ని ప్రారంభించి అంతరిక్ష అన్వేషణకు శ్రీకారం చుట్టగా, 1967 అక్టోబరు 10 చంద్రునితోసహా ఇతర ఖగోళ ప్రాంతాలలో అన్వేషణ వివిధ దేశాల కార్యకలాపాల నిబంధనలపై సంతకం చేయబడింది. అక్టోబరు 4,అక్టోబరు 10 తేదీలు ప్రపంచ అంతరిక్ష చరిత్రలోచారిత్రక సంఘటనలకు గుర్తుగా 1999, డిసెంబరు 6న ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో ఆ రెండురోజుల మధ్య ఉన్న వారాన్ని అంతరిక్ష వారంగా ప్రకటించబడింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద వార్షిక అంతరిక్ష కార్యక్రమం.విక్రం సారాభాయ్‌ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుట్నిక్‌ను ప్రయోగించినప్పుడు శాటిలైట్ అవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962,భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడైన హోమీబాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్‌ను ఏర్పరచాడు. కేరళలో త్రివేండ్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరితలాన్ని అధ్యయం చేయడం మొదలుపెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తిస్థాయి రాకెట్‌లను తయారుచేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమేకాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన అవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్. ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉపగ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన 'ఆర్యభట్ట' పేరు పెట్టారు. భారతదేశపు మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయవంతంగా ప్రయోగించారు.ఇన్‌శాట్ లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ అనేది సమాచారం,వాతావరణం, ప్రసారాలు మొదలైన బహుళ ప్రయోజనాలకోసం ఇస్రో తయారుచేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలైన ఇన్‌శాట్, ఆసియా,పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశంలోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్ణాటకలోని హాస్సన్, భోపాల్‌ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంత



రిక్ష పరిశోధనల్లో మనదేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించేవారికి దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళ్‌యాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే. ఖర్చుపెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్‌లో ప్రతిష్ఠాత్మక ప్రయోగ కేంద్రాలున్నాయి. కేరళలో తిరువనంతపురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగకేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రంగా ఉన్న తుంబానెమ్మదిగా రాకెట్లకుఅవసరమైన ప్రొపెల్లర్లు,ఇంజన్లు తయారు చేసి అమర్చగలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారైంది.భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువైన ప్రదేశమైన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్లురుపేట దగ్గర ఉంది. ఈఅంత రిక్ష కేంద్రం పేరు 'సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం' దీనినే 'షార్' అనికూడాపిలుస్తారు. ఇది భారతదేశంలోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడ నుండి ఎన్నో పి.ఎస్.ఎల్.వి, జి.ఎస్.ఎల్.వి ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి.ఈ రెండింటివల్ల ప్రతి యేడాది ఆరుశాటిలైట్లను ప్రయోగించే వీలుఉంది. బలేశ్వర్ ఒడిశాలోఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా,దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచ్‌ప్యాడు ఆపరేషన్‌ను,2008లో చంద్రయాన్, 2014లో మంగళ్‌యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలిపరీక్ష, 2016లో ఒకే రాకె ట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం, అప్పటికి ఇది ఇస్రోరికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104ఉపగ్రహాల ప్రయోగం ఇది ప్రపంచ రికార్డు. 2017 జిఎస్ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయవంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధిచేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అతరిక్ష రంగసంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగ ళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన,అభివృద్ధి సౌకర్యాలు కలిగిఉంది. ఇస్రో భారతప్రభుత్వపు అంతరిక్షశాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధానమంత్రి,అంతరిక్ష కమిషన్ ఆధీనంలో ఉంటుంది. ఇస్రో కిందవిభా గాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాలలోకి ప్రైవేట్‌రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేలక్ష్యంతో ప్రధానమంత్రి అధ్యక్షతన సమావేశమైన కేంద్రకేబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంత రిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకునే సామర్థ్యం మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరితగతిన అభివృద్ధి చెందటమే కాకుండా అంత రిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలకపాత్ర పోషించేందుకు వీలవుతుంది. ●

# ఆయన చాలా తెలివైన వ్యక్తి

## ప్రధాని మోడీకి పుతిన్ ప్రశంసలు



**మాస్కో, అక్టోబరు 5:** ప్రధాని మోడీపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసల జల్లు కురిపించారు. మోడీ చాలా తెలివైన వ్యక్తి అని అభినందించారు. ఈస్టర్న్ ఎకనామిక్ ఫోర్‌లో పాల్గొన్న పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ సాధించిన విజయాల గురించి ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించారు. దేశీయంగా తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు 2014లో భారత ప్రధాని ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా'ను పుతిన్ మెచ్చుకొన్నారు. దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడంలో భారత్ అనుసరిస్తున్న విధానం నుంచి రష్యా ఎంతో నేర్చుకోవాలన్నారు.' ప్రధాని నరేంద్ర మోడీతో నాకు చాలా మంచి రాజకీయ సంబంధాలున్నాయి. ఆయన తెలివైన వ్యక్తి. మోడీ నాయత్వంలో భారత్ గొప్ప ప్రగతిని సాధిస్తోంది. ఇదే అజెండాతో భారత్-రష్యా కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించేందుకు భారత్ వంటి మిత్ర దేశాలు అనుసరిస్తున్న విధానాలను రష్యా కూడా అనుసరించాలనుకుంటోంది' అని పుతిన్ తెలిపారు. జి20 సదస్సులో భాగంగా ఢిల్లీ డిక్లరేషన్‌ను రష్యా ఓ కీలక మైలురాయిగా అభివర్ణించింది. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో రష్యా గురించి ప్రస్తావించకుండా శాంతి అంశాన్ని భారత్ నొక్కి చెప్పడం వంటి చర్యలు ఇరు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేశాయి.

# భయంతో పనిచేస్తున్నాం



## సిజెఐకి మీడియా సంస్థల లేఖ

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** దేశంలోని దర్యాప్తు సంస్థలు జర్నలిస్టులను విచారించేందుకు, వారి నుంచి పత్రాలు, హార్డ్‌డిస్క్‌లు, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు వంటివి స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక విధివిధానాలను రూపొందించాలని కోరుతూ 15 మీడియా సంస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కే లేఖ రాశాయి. జర్నలిస్టులపై ప్రతీకార దాడులు జరగకుండా వారు నిజాలు మాట్లాడగలిగినంత కాలం దేశంలో స్వేచ్ఛ సురక్షితంగా ఉంటుందని పాత్రికేయ సంస్థలు దీనిలో పేర్కొన్నాయి. కొద్దిరోజుల క్రితం న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్‌లో పనిచేసే 46 మంది ఉద్యోగుల ఇళ్లలో ఢిల్లీ పోలీసులు సోదాలు చేశారు. ఈ సందర్భంగా పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేసిన అంశాన్ని లేఖలో ప్రస్తావించాయి. దేశంలోని దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ, తమపై ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా వివిధ మీడియా సంస్థలు ఆరోపించాయి. 'దేశంలో చాలా మంది పాత్రికేయులు ప్రతీకార దాడులు జరుగుతాయనే భయంతో పనిచేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించి కొంతమంది జర్నలిస్టులు రాసే వార్తలను ప్రభుత్వం అంగీకరించడం లేదు. వారిని కట్టడి చేసేందుకు సోదాల పేరిట ప్రతీకార దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తోంది. పాత్రికేయులు చట్టానికి అతీతులు కారు. అలా ఉండాలని మేము కోరుకోవడం లేదు. కానీ పత్రికా స్వేచ్ఛను అడ్డుకుంటే సమాజంలో ప్రజాస్వామ్య పునాదులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. జర్నలిస్టులుగా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం' అని సిజెఐకి రాసిన లేఖలో ఆయా సంస్థలు పేర్కొన్నాయి.



# బైడెన్ శునకానికి.. వైట్‌హౌస్ బై బై!

**వాషింగ్టన్, అక్టోబరు 5:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పెంపుడు శునకం 'కమాండర్' వైట్‌హౌస్‌లో భద్రతా సిబ్బందిపై వరుస దాడులతో బెంబేలెత్తించిన విషయం విదితమే. జర్మన్ షెపర్డ్ జాతికి చెందిన ఈ శునకం ఇటీవలే మరో అధికారిని కరిచి, వార్తల్లో నిలిచింది. ఇది 11వ సారి కావడం విశేషం. ఈ క్రమంలోనే దాన్ని తాజాగా శ్వేతసౌధం నుంచి వేరే చోటికి తరలించినట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్ ప్రతినిధతి ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. ప్రస్తుతం దాన్ని గుర్తుతెలియని ప్రదేశానికి తరలించినట్లు చెప్పారు.' వైట్‌హౌస్‌లో విధులు నిర్వహించి సిబ్బంది భద్రత విషయంలో అమెరికా అధ్యక్షుడు, ప్రథమ మహిళ చాలా శ్రద్ధ వహిస్తారు' అని జోబైడెన్ సతీమణి జిల్ బైడెన్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ ఎలిజబెత్ అలెగ్జాండర్ తెలిపారు. కమాండర్ విషయంలో అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది చూపించిన సహనం, అందించిన మద్దతు విషయంలో కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కమాండర్ ప్రస్తుతం వైట్‌హౌస్ క్యాంపస్‌లో లేదన్నారు. అయితే ఆ శునకాన్ని ఎక్కడికి పంపించేశారు? శాశ్వతంగా తరలించారా? తదితర వివరాలు తెలియరాలేదు. కమాండర్ చివరిసారిగా సెప్టెంబరు 30న వైట్‌హౌస్‌లో కనిపించింది. 2021లో జో బైడెన్ దాన్ని వైట్‌హౌస్‌కు తీసుకొచ్చారు. ఇది 2022 అక్టోబరు నుంచి 2023 సెప్టెంబరు మధ్య కనీసం 11 సార్లు సీక్రెట్ సర్వీస్ అధికారులను కరిచింది. వాస్తవానికి ఈ సంఖ్య ఎక్కువే ఉంటుందని పేర్కొన్నాయి. అంతకుముందు మేజర్ అనే శునకం బైడెన్ వద్ద ఉండేది. అది కొంత మంది సీక్రెట్ సర్వీస్ అధికారుల్ని, శ్వేతసౌధం సిబ్బందిని కరుస్తుండడంతో డెలావర్‌లోని తన మిత్రుల వద్దకు ఆయన పంపించేశారు.

# రూ.100 లంచం తీసుకుంటూ దొరికిన ప్రభుత్వ అధికారి

## 16 యేళ్ల తర్వాత తీర్పు ఇచ్చిన హైకోర్టు!

**ముంబయి, అక్టోబరు5:** లంచం తీసుకోవడం చట్టరీత్యా నేరం. లంచాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు అవినీతి నిరోధక సంస్థలను ఏర్పాటు చేసి ప్రజల నుంచి ప్రభుత్వ అధికారులు డబ్బులు తీసుకోకుండా చర్యలు తీసుకుంటారు. అయితే ఓ వ్యక్తి వద్ద ఓ ప్రభుత్వ అధికారి రూ.100 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అయితే కేసు నమోదు చేసిన యాంటీ కరెప్షన్ బ్యూరో ఎసిబి స్పెషల్ కోర్టులో ప్రవేశపెట్టింది. అయితే ఈ కేసులో విచారణ జరిపిన కోర్టు నిందితుడిని నిర్దోషిగా విడుదల చేస్తూ తీర్పును ప్రకటించింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లగా 16 ఏళ్ల తర్వాత కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 2007లో చోటు చేసుకున్న అవినీతి సంఘటనకు సంబంధించి తాజాగా బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఓ వ్యక్తి నుంచి ఒక ప్రభుత్వ వైద్య అధికారి రూ.100 లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన ఘటనలో నిందితుడిని బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 2007లో లంచంగా రూ.100 తీసుకోవడం చాలా చిన్న విషయమని, ప్రభుత్వ వైద్య అధికారిని నిర్దోషిగా విడుదల చేస్తూ కీలక తీర్పు చెప్పింది. గతంలో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించిన జస్టిన్ జితేంద్ర జైన్‌తో కూడిన సింగిల్ బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. ఈ తీర్పు సందర్భంగా 16 ఏళ్ల తర్వాత కింది కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేయడంపై కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కేసు వివరాల్లోకి వెళితే మహారాష్ట్ర పుణె జిల్లాలోని ఫౌడ్ గ్రామంలో ఉన్న గ్రామీణ ఆసుపత్రిలో వైద్యాధికారిగా డాక్టర్ అనిల్ షిండే పనిచేసేవారు. అదే గ్రామానికి చెందిన ఎల్టీ పింగళే అనే వ్యక్తి తన మేనల్లుడు చేసిన గాయాలను ధృవీకరించడానికి డాక్టర్ సర్టిఫికెట్ కోసం డాక్టర్ అనిల్ షిండే దగ్గరికి వెళ్లాడు. అయితే ఆ సర్టిఫికెట్‌ఇచ్చేందుకు డాక్టర్ అనిల్ షిండే రూ.100 లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఎల్టీ పింగళే ఆరోపించాడు. అయితే ఈ విషయంపై ఎసిబి అధికారులకు ఎల్టీ పింగళే ఫిర్యాదు చేయగా డాక్టర్ అనిల్ షిండే డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు 2012లో డాక్టర్ అనిల్ షిండేను నిర్దోషిగా విడుదల చేస్తూ తీర్పును ఇచ్చింది. అయితే ఈ కేసులో ఎలాంటి మెరిట్ లేదని తేల్చిన బాంబే హైకోర్టు నిందితుడిగా ఉన్న డాక్టర్ అనిల్ షిండే నిర్దోషి అని తేల్చింది. దీంతో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ తీర్పు వెలువరించింది. అయితే ఈ ఘటన 2007లో జరిగితే ట్రయల్ కోర్టు 2012లో తీర్పు వెలువరించింది. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత 2023లో తీర్పును సవాల్ చేయడాన్ని బాంబే హైకోర్టు తప్పు పట్టింది. ఈ సందర్భంగా అవినీతి నిరోధక చట్టంలోని కొన్ని నిబంధనలను కోర్టు గుర్తు చేసింది. సంతృప్తి కోసం ఇచ్చిన లంచం చిన్నదైతే సదరు ప్రభుత్వ అధికారిని అవినీతిపరుడిగా భావించడానికి కోర్టు నిరాకరించవచ్చని తెలిపింది.

# సిక్కింలో కొనసాగుతున్న వరదలు

## 14 మంది మృతి, 100 మందికిపైగా అదృశ్యం



**గ్యాంగ్‌టక్, అక్టోబరు 5:** సిక్కింలో క్లౌడ్ బరస్ట్ వల్ల భారీ విధ్వంసం సంభవించింది. సౌత్‌లొనాక్ సరస్సుకి వరదలు పోటెత్తడంతో తీస్తా నది నీటి మట్టం పెరిగింది. దీంతో తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. అయితే భారీ వర్షాలు కురిస్తే లొనాక్ సరస్సు ప్రమాదకరంగా మారుతుందని గతంలోనే ఓ నివేదిక వెల్లడించింది. జియోమార్ఫాలజీ జర్నల్ 2021లో ప్రచురించిన ఓ అధ్యయనం ప్రకారం ఆ సరస్సుపై భారీ వర్షాలు కురిస్తే తీర ప్రాంత ప్రజలకు పెను ముప్పు పొంచి ఉంటుంది. అక్టోబర్ 3,4 దక్షిణ లొనాక్ సరస్సుపై భారీ వర్షం కురిసింది. దీంతో తీర ప్రాంతంలోవరదలు సంభవించాయి. వరదల ధాటికి 14 మంది మరణించారు. 22 మంది సైనిక సిబ్బందితో సహా 102 మంది గల్లంతయ్యారు. ఈ ఘటన సిక్కింలో అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు అయిన చుంగ్తాంగ్ డ్యామ్‌కు డ్యామేజ్ చేసింది.

వరదల ప్రభావం పొరుగునే ఉన్న వెస్ట్ బెంగాల్ రాష్ట్రాన్ని తాకింది. తీస్తా నదికి దిగువనున్న ప్రాంతాలకు భారీగా వరద వచ్చి చేరింది.

బెంగాల్‌లోని కాళింపాంగ్ జిల్లా తీస్తా బజార్‌లో ఇళ్లలోకి వరదల నీరు చేరింది. కొన్ని ఇళ్లు కొట్టుకుపోగా మరికొన్ని ఇళ్లల్లో పూర్తిగా ధ్వంసమయ్యాయి. సిక్కింలో మొత్తంగా 11 వంతెనలు కొట్టుకుపోయియి. వేలాదిగా నిరాశ్రయులయ్యారు. దీంతో ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసింది.

# గ్రేటర్ నోయిడాలోఘోరం.. ఉపాధ్యాయురాలిపై అత్యాచారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఉపాధ్యాయురాలిపై పాఠశాల యజమాని అత్యాచారానికి పాల్పడిన ఘటన గ్రేటర్ నోయిడా పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకరి వెళితే గ్రేటర్ నోయిడా పరిధిలోని సెక్టార్ సిగ్మా-2లో ఓ మహిళ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తుంది. ఈ క్రమంలో ఆమెపై పాఠశాల యజమాని కన్నేశాడు. దీంతో ఓ రోజు పని ఉందంటూ సదరు వ్యక్తి ఉపాధ్యాయురాలిని పాఠశాలకు పిలిపించాడు. ఒంటరిగా ఉన్న తనపై ఆ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే ఇటీవలే ఆ ఉపాధ్యాయురాలు తనకు జరిగిన అన్యాయాన్ని తన భర్తకు తెలిపింది. దీంతో భార్యభర్తలు ఇద్దరూ పోలీసులను ఆశ్రయించారు. విచారణలో భాగంగా స్కూల్ యజమానిని తనను అత్యాచారం చేశాడని, ఆ తతంగాన్ని విడియో రూపంలో రికార్డ్ చేశాడని ఆరోపించింది. అలా చాలా సార్లు ఆ విడియోను చూపించి తనను బ్లాక్‌మెయిల్ చేసి తనపై పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని పోలీసులకు వెల్లడించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిపై ఐసిసి 376, 507 సెక్షన్ల కింద సెప్టెంబరు 29న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు సెక్టార్ బీటా-2 పోలీసులు నిందితుడిని మంగళవారం చుహద్‌పూర్ అండర్‌పాస్ సమీపంలో అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని స్థానిక కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# మణిపూర్‌లో మళ్లీ హింస.. ఇళ్లు తగులబెట్టిన దుండగులు



**ఇంఫాల్, అక్టోబరు 5:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చల్లారడంలేదు. నిత్యం ఏదో ఓ ప్రాంతంలో నిరసనకారులు ఆందోళనలు చేస్తున్నారు. తద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. తాజాగా రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో గుర్తుతెలియని దుండగులు ఇళ్లకు నిప్పు పెట్టారు. బుధవారం రాత్రి 10 గంటలకు ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇంఫాల్ పశ్చిమ జిల్లా పట్సోయి పోలీసు పరిధి న్యూ కెయిథెల్ మన్బిలో రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఆ తర్వాత రెండు ఇళ్లకు నిప్పు పెట్టి అక్కడి నుంచి పారిపోయారు. భద్రతా బలగాలు మంటలను అదుపులోకి తెచ్చారు. మణిపూర్‌లో కుకేయి, మైతేయి తెగల మధ్య రిజర్వేషన్ అంశంలో చెలరేగిన వివాదం చినికి చినికి గాలివానలా మారింది. ఇరు వర్గాలు ఘర్షణలతో రాష్ట్రం అట్టుడుకింది. తర్వాత జరిగిన హింసాత్మక ఘర్షణల్లో 175 మంది మృత్యువాత పడ్డారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. అదే సమయంలో ఓ వర్గం మహిళలపై లైంగిక దాడులు జరిగిన విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విడియోలు దేశ ప్రజల్ని దిగ్భ్రాంతికి గురి చేశాయి. హింసను ఆపడంలో విఫలం అవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు మందలించింది.

# ఇరాన్ అక్రమ ఆయుధాలు ఉక్రెయిన్‌కు

## అమెరికా కీలక నిర్ణయం



**వాషింగ్టన్, అక్టోబరు 5:** ఇరాన్ నుంచి గతేడాది స్వాధీనం చేసుకొన్న ఆయుధాలు, మందుగుండును ఉక్రెయిన్‌కు పంపించాలని అమెరికా నిర్ణయించింది. గతేడాది డిసెంబర్‌లో ఎటువంటి దేశ ఫ్లాగ్ లేకుండా మార్వాన్-1 అనే నౌక అనుమానాస్పద స్థితిలో యెమన్‌కు వెళుతుండగా, అమెరికాకు చెందిన సెంట్రల్ కమాండ్ దళాలు తనిఖీలు చేశాయి. ఆ సమయంలో 7.62 క్యాలిబర్ రకానికి చెందిన దాదాపు 11 లక్షల తూటాలు దొరికాయి. వీటితో పాటు వేలకొద్ది రైఫిల్స్‌ను కూడా స్వాధీనం చేసుకొంది. ఇక్కడ దొరికిన తూటాలను సోవియట్ కాలం నాటి తుపాకులు, లైట్ మెషీన్‌గన్స్‌లో ఉపయోగిస్తారు. అంతేకాకుండా ఫ్రాన్స్ దళాలు మరో 3వేల తుపాకులు, 23 యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణులను కూడా స్వాధీనం చేసుకొనేందుకు అమెరికా సాయం చేసింది. అమెరికా ప్రభుత్వం ఈ మందుగుండుపై ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్‌కు వ్యతిరేకంగా పౌర సంపత్తి జప్తు విధానంలో యాజమాన్య హక్కులను సంపాదించింది. ఈ మందుగుండు యెమన్‌లో ఇరాన్ మద్దతుతో పోరాడుతున్న హౌతి రెబల్స్‌కు పంపిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. దీనిపై అమెరికా సెంట్‌కామ్ స్పందిస్తూ' ఈ ప్రాంతంలో ఇరాన్ పంపే ఆయుధ సాయాన్ని మా సహచరులు, భాగస్వాములతో కలిసి చట్టపరమైన పద్ధతిలో అడ్డుకొంటాము' అని పేర్కొంది. మరోవైపు గతేడాది ద్వితీయార్థం నుంచి ఇరాన్ కూడా రష్యాకు సాయుధ సాయం చేస్తోందనే ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఫలితంగా నాటోలో ఆయుధ కొరత ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని నాటో మిలటరీ కమిటీ చైర్మన్ ఆడమ్ రాబ్ బ్యూరో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బైడెన్ కార్యవర్గం స్వాధీనం చేసుకొన్న ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో భాగంగా ఇప్పటికే సోమవారం 10 లక్షల తూటాలను ఉక్రెయిన్‌కు అందించింది. ఈ విషయాన్ని బుధవారం ప్రకటించింది. దీంతో ఆయుధాల కోసం ఉక్రెయిన్ నుంచి వస్తున్న ఒత్తిడి కొంత తగ్గుతుందని భావిస్తున్నారు.

# నీ ఛానల్ మూసేయ్ - యూట్యూబర్‌పై మద్రాసు హైకోర్టు ఆగ్రహం

**చెన్నై, అక్టోబరు 5:** రోడ్లపై బైక్‌తో స్టంట్‌లు చేసి ప్రమాదానికి గురైన కేసులో అరెస్టయిన ఓ యూట్యూబర్‌కు బెయిల్ ఇచ్చేందుకు మద్రాసు హైకోర్టు నిరాకరించింది. ర్యాష్ డ్రైవింగ్‌పై యువతను ప్రేరేపిసేత్తున్న అతడు గుణపాఠం నేర్చుకోవాల్సిందేనని న్యాయస్థానం ఆగ్రహించింది. అతడు తన యూట్యూబ్ ఛానల్‌ను మూసివేయాలని ఆదేశించింది. అసలేం జరిగిందంటే..తమిళనాడు చెందిన టిటిఎఫ్ వాసన్ యూట్యూబ్‌లో చాలా పాపులర్. బైక్ స్టంట్లు, రోడ్ ట్రిప్పులపై విడియోలు చేసి పోస్ట్ చేస్తుంటాడు. అతడి ఛానల్‌కు లక్షల మంది ఫాలోవర్లున్నారు. సెప్టెంబరు 17న అతడు ఓ రోడ్ ట్రిప్‌లో భాగంగా చెన్నైక్న-వేలూరు హైవేపై ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యాడు. దమాల్ సమీపంలో బైక్‌పై స్టంట్స్ చేస్తుండగా అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లాడు. అయితే ఆ సమయంలో అతడు హెల్మెంట్, రేస్ సూట్ వేసుకుని ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. అతడి చేతికి ఫ్రాక్చర్ అయింది. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. సెప్టెంబరు 26న అతడి బెయిల్ పిటిషన్‌ను కాంచిపురం సెషన్స్ కోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలోనే అతడు మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు. వాసన్ పిటిషన్‌పై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదిస్తూ' వాసన్‌కు యూట్యూబ్‌లో 45 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అతడు రూ.20 లక్షల ఖరీదు చేసే బైక్‌పై రూ.3 లక్షల రేస్ సూట్ ధరించి ప్రమాదకర ర్యాష్ డ్రైవింగ్ వైపు ప్రేరేపిస్తున్న అతడి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం. ఇది అతడికో గుణపాఠం కావాలి. ఇక ఆ యూట్యూబర్ తన ఛానల్‌ను తక్షణమే మూసివేయాలి' అని కోర్టు ఆదేశించింది. ఈ తర్వాతే కోర్టును ఆశ్రయించాలని వాసన్‌కు సూచించింది. అయితే ప్రమాదంలో గాయపడ్డ అతడికి అవసరమైన చికిత్సను అందించాలని జైలు అధికారులను న్యాయస్థానం ఆదేశించింది.



# దేశంలో కరోనా తాజా కేసులు -38

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 38 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,954కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,524 మంది కోలుకోగా 396మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,034కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,641కి చేరగా,80,22,954 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,319కి చేరింది.అందులో 68,35,254మంది కోలు కున్నారు.72,043 మంది మరణించారు.

# పేదవారికి ఆరోగ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## బాబు చేయలేని పని జగన్ చేశారు మంత్రి రోజా

**పుత్తూరు, అక్టోబరు 5 ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యానికి సంబంధించి రాష్ట్రంలో 40 ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబునాయుడు అమలు చేయలేని పలు పథకాలను కేవలం నాలుగేళ్లలోనే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అమలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. ప్రతి పేదవానికి ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. గురువారం గేట్‌పుత్తూరులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. ఆరోగ్యం కోసం పేదవాడు అప్పుల పాలవకూడదని దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ తీసుకువస్తే... జగన్మోహనరెడ్డి దాదాపు 3300 వ్యాధులు, పరీక్షలను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకువచ్చారని తెలిపారు. గత నాలుగేళ్లలో 1.40 కోట్ల కుటుంబాల ఆరోగ్యం కోసం రూ. 8,865 కోట్లను ఖర్చు పెట్టారన్నారు. శస్త్ర చికిత్స చేసుకున్న తర్వాత జీవనోపాధి కోల్పోయిన వారికి ఆరోగ్య ఆసరా ద్వారా రూ. 5,000 వేల చొప్పున 16.19 లక్షల మందికి రూ. 1,004 కోట్లను అందించారని తెలిపారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద బాలింతలు, పిల్లల పౌష్టికాహారం కోసం 35 లక్షల మందికి సుమారు రూ. 6,687 కోట్లు ఇచ్చారని, వైఎస్సార్ కంటి వెలుగు కింద రూ.113 కోట్లతో కంటి ఆపరేషన్లు చేయించారని తెలిపారు. మొత్తం 7,668 అత్యవసర అంబులెన్స్‌లు, 910 మొబైల్ క్లినిక్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తోనే 108, 104 సర్వీసులు ప్రజలకు సేవ చేస్తున్నాయని తెలిపారు. మునిసిపల్ కమిషనర్ కె.ఎల్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ద్వారా పుత్తూరు మునిసి పాలిటీలోని పల్లూరు, రాచపాలెం, సత్యనారాయణకాలనీ, దాసరిగుంట వీధి, గోవిందపాలెం, అంబేద్కర్ సర్కిల్, పిళ్లారిపట్టు సచివాలయాల పరిధిలో 7716 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు.



# బ్యాంకుల చుట్టూ తిరగక్కర లేకుండా రైతుల రుణం కోసం కేంద్రం వెబ్ పోర్టల్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు, వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా రైతులకు పంట రుణాల మంజూరును సులభతరం చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వెబ్ పోర్టల్‌ను రైతులకు అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటి వరకూ అన్నదాతలకు రుణాలు మంజూరు చేసేందుకు ఎలాంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్ అందుబాటులో లేదు. తాజాగా తీసుకొచ్చిన ఈ కొత్త వెబ్ పోర్టల్ ద్వారా రైతులు వ్యవసాయ రుణాలు తీసుకునే వెసులు బాటును కల్పించింది. అన్నదాతలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు పీఎం కిసాన్ రిన్ పోర్టల్ అనే ఒక వెబ్ సైట్‌ను తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రులు నిర్మలాసీతారామన్, నరేంద్రసింగ్ తోమర్‌లు ప్రారంభించారు. రైతులకు కేంద్రం అందిస్తున్న అన్ని రకాల పథకాలతో పాటు, రుణాలు, వాటి వడ్డీ రేట్లతో సహా పూర్తి వివరాలను కిసాన్ రిన్ పోర్టల్ ద్వారా అందించడం జరుగుతుంది. ఈ పోర్టల్‌లో రైతుల పూర్తి డేటా, రుణాల మజూరు, వడ్డీ రాయితీ, వాటిని క్లెయిమ్ చేసుకోవడం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ పోర్టల్‌లో 97 కమర్షియల్ బ్యాంకులు, 58 రీజనల్ రూరల్ బ్యాకులు, 512 సహకార బ్యాంకులు అందుబాటులో ఉండి రైతులుకు రుణాలు మంజూరు చేస్తాయి.

# చిన్నారులపై లైంగిక వేధింపులు, కేర్‌టేకర్‌కు 690 యేళ్ల జైలు శిక్ష

**వాషింగ్టన్, అక్టోబరు 5:** బేబీ కేర్‌టేకర్‌గా పనిచేస్తూనే చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు ఓ దుర్మార్గుడు. ఈ క్రమంలో వారిని మానసిక, శారీరక వేధింపులకు గురిచేశాడు. ఆ తర్వాత విషయం బయటపడడంతో అతడికి న్యాయస్థానం 690 యేళ్ల జైలు శిక్షను విధించింది. ఈ ఘటన అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియాలో చోటు చేసుకుంది. మాథ్యూ జక్రజెవ్‌స్కీ అనే 34యేళ్ల వ్యక్తి బాలుర కేర్‌టేకర్‌గా వ్యవహరిస్తున్నాడు. అతడు బేబీకేర్ సెంటర్ నిర్వహించడంతోపాటు చిన్నారులను చూసుకునేందుకు వారి ఇళ్లకు కూడా వెళ్లేవాడు. ఈ క్రమంలోనే ఆ వ్యక్తి పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఇలా ఎంతో మంది చిన్నారులను వేధించాడు. ఈ క్రమంలోనే ఒక రోజు లగునా బీచ్‌కు చెందిన దంపతులు తమ చిన్నారిని మాథ్యూ వద్ద విడిచి వెళ్లారు. వారు తిరిగి అక్కడికి వచ్చిన సమయంలో అతడి అసభ్యకర ప్రవర్తనను గమనించారు. దీంతో అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘోరం వెలుగులోకి వచ్చింది. 2014 నుంచి 2019 వరకు మాథ్యూ ఎంతో మంది పిల్లలతో ఇలానే ప్రవర్తించినట్లు గుర్తించారు. మొత్తం 16 మంది చిన్నారులు అతడి బారినపడినట్లు విచారణలో తేలింది. సదరు వ్యక్తిని అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరుపర్చగా బాధిత బాలురు అతడికి వ్యతిరేకంగా తేలింది. అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరుపర్చగా, బాధిత బాలురు అతడికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పారు. నిందితుడు కాలిఫోర్నియాలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోని చిన్నారులపై కూడా లైంగిక దాడికి పాల్పడినట్లు తేలింది.



# పార్లమెంట్ సాక్షిగా ట్రూడో చిల్లర చేష్టలు

**ఒట్టావా, అక్టోబర్5:** కెనడా పార్లమెంట్ సాక్షిగా ప్రధాని జస్టిన్ ట్రూడో చేష్టలపై నెటిజన్లు ఫైరవుతున్నారు. దేశ ప్రధాని స్థానంలో ఉన్న వ్యక్తి ప్రదర్శించాల్సిన తీరు కాదని విమర్శలు గుప్పిస్తున్నారు. కెనడా పార్లమెంట్‌లో నూతన స్పీకర్ కొలువుదీరిన నేపథ్యంలో జస్టిన్ ట్రూడో నాలుకతో సంజ్ఞలు చేస్తూ కన్నుగీటారు.ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. కెనడా పార్లమెంట్‌లో నూతన స్పీకర్ గ్రెగ్ ఫెర్గస్ ప్రధాని జస్టిన్ ట్రూడోను సభకు పరిచయం చేస్తూ గౌరవనీయులైన ప్రధాని అని సంబోధించారు. ఇంతలోనే ట్రూడో మధ్యలో కలగ చేసుకుని చాలా గౌరవనీయులైన ప్రధాని అని సరిచేశారు. ఈ క్రమంలోనే స్పీకర్ గ్రెగ్ వైపు చూస్తూ నాలుకతో సంజ్ఞలు చేస్తూ కన్నుగీటారు.ప్రధాని స్థానంలో ఉండి ట్రూడో వైఖరి చిన్నపిల్లల వలె ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కన్ను గీటడం, నాలుకతో సజ్ఞలు సాధారణ పౌరులకే ఇబ్బందికరంగా ఉంటాయి. అలాంటిది పార్లమెంట్ సాక్షిగా ఇలా ప్రవర్తించడం దారుణమని కామెంట్లు పెట్టారు. ఈ వ్యవహారంపై ప్రతిపక్ష నాయకులు విమర్శలు సంధించారు. నాజీ సైన్యంలో పనిచేసిన ప్రముఖునికి పార్ల మెంట్‌లో గౌరవ సన్మానం చేసిన వ్యవ హారంలో మాజీ స్పీకర్ ఆంటోనీ రోటా తన పదవికి రాజీనామా చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పర్యటన సందర్భంగా ఈ ఘటన జరిగింది. యూదులను ఊచకోత కోసిన హిట్లర్ తరపున యుద్ధంలో పాల్గొన్న వ్యక్తికి సన్మానం చేయడం వివాదాస్పదంగా మారింది. దీంతో మాజీ స్పీకర్ రాజీనామా చేయడంతో కొత్త స్పీకర్‌ను నియమించాల్సిన అవసరం ఏర్పడింది.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

06 శుక్రవారం, అక్టోబర్ 2023 

# ఎరువుల దూకణములపై విజిలెన్స్ దాడులు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 5 (ప్రభాతవార్త):**

ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.కుమార్ ఆద్వర్యంలో విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో సంయుక్తముగా తూర్పు గోదావరి జిల్లాలలోని నిడదవోలు పట్టణములోని సత్యనారాయణ ట్రేడర్స్ ఎరువులు,పురుగు మందుల దుకాణంను తనిఖీ చేసి డీలర్ ఎరువులు సెప్టెంబర్ 9 వ తేదినే వినాయక ఆగ్రో ఫ్వర్టిలిజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నెల్లూరు నుండి వచ్చినప్పటికి ఈఫోస్ మెషీన్‌లో నమోదు చేయకుండా ఎరువులను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. మండల వ్యవసాయ అధికారి సుమారు 73,500 విలువ గల 7.350 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకములను నిలుపుదల చేసారు.ఈ సందర్భముగా ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె. కుమార్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో ఎరువులు, విత్తనములు పురుగుమందుల దుకాణలలో నిరంతరం తనిఖీలు కొనసాగుతాయి అని ఎవ్వరైనా ఎరువులు, విత్తనములు పురుగుమందులను గరిష్ట అమ్మకపు ధర కన్న ఎక్కువ ధరకు అమ్మకము చేసిన, అక్రమ నిల్వలు వుంచిన, నకిలీ విత్తనములు అమ్మకములు చేసిన ఫిర్యాదు చేస్తే సదరు దుకాణలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనిఖిలలో డి.ఎస్.పి ముత్యాలు నాయుడు, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్ కానిస్టేబుల్ వీరబాబు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి.

# -కలెక్టర్ మాధవీలత.

**కడియం అక్టోబర్ 5 ప్రభాతవార్త:-**

మనం నివసించే ప్రాంతం, చదువుకునే ప్రాంతంలో పరిశుభ్రత పాటించడం ద్వారా అనారోగ్యం గురికాకుండా ఉండేందుకు సహాయ పడుతుందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కె. మాధవీలత అన్నారు. కడియం మండలం మురమండలో జరిగిన "స్వచ్ఛత ఏక్ సంకల్పం" కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో స్వచ్ఛత సేవా ప్రతిజ్ఞ చేయించి, శానిటేషన్ వర్కర్స్ తో తేనీటి విందు స్వీకరించి, అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ చెత్తను బయట వెయ్యకూడదని, ఎవ్వరినీ వెయ్య నివ్వకుండా చూడాలని, పిల్లలు పెద్దల్లో, చుట్టూ పక్కల వారిలో అవగాహన కలిగించాలని అన్నారు. చెత్తను మనం వెయ్యడం వల్లనే పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చెత్తను ఇష్టానుసారంగా ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని తెలిపారు. ప్రతి గ్రామంలో విద్యార్థులు స్వచ్ఛతా బృందాలుగా ఏర్పడి స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం తరపున శానిటేషన్ కార్మికులు చెత్తను సేకరించి, పరిశుభ్రత పరిరక్షణ చేస్తుంటారని, వారందరికీ మనం కృతజ్ఞతలు తెలపాలని కోరారు. మనం అనారోగ్యం బారిన పడకుండా అనునిత్యం పనిచేస్తుంటరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏ. రుక్మిణి, డిపివో జేవి సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ డి. బాల శంకర్ రావు, ఐసిడిఎస్ పిడి కె విజయ కుమారీ, డిఈవో ఎస్ అబ్రహం, స్థానిక ప్రజా ప్రతినిధులు స్టాలిన్, ఎంఈఓ వి లజపతిరాయ్ ,వీరబాబు మండల స్థాయి అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా వినూత్న సంఘీభావం

### - పూతరేకులు, కూరగాయలతో ఐ యామ్ విత్ సిబిఎన్

**రావులపాలెం, అక్టోబర్ 5, (ప్రభాతవార్త) :**

స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టయిన మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ రైతులు వినూత్నంగా సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆద్వర్యంలో రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారం 23వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆత్రేయపురం మండలానికి చెందిన ముఖ్య నాయకులు, చిరు వ్యాపారులు కూరగాయలు, పూతరేకులతో రూపొందించిన ఐ యామ్ విత్ సిబిఎన్ అనే అక్షరాలతో చంద్రబాబు నాయుడికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ అన్ని వర్గాలవారు అధినేతకు మద్దతు తెలియజేస్తున్నారన్నారు. సాధారణంగా ఎవరినైనా అరెస్టు చేసి జైలుకు పంపితే వారి అవినీతి మరింత బయట పడుతుందన్నారు. కానీ చంద్రబాబు విషయంలో ఆయన విజన్, అభివృద్ధి బయటపడి రాష్ట్ర, దేశ విదేశాల నుండి మద్దతు పెరిగి నిరసనల వెల్లువెత్తుతున్నాయని, అదీ చంద్రబాబు గొప్పదనమని బండారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, మెర్లపాలెం గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామచంద్రమూర్తి (రాము), పాలంగి రవిచంద్ర, టిడీపీ శ్రేణులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బిసి కుల గణన జరిగి తీరుతుంది... ఎమ్మెల్సీ కుడుపూడి ...

**అమలాపురం టౌన్, అక్టోబరు 05 ప్రభాతవార్త.**

కుల గణన జరగడం వల్ల బిసి ల స్థితి గతులు పూర్తిగా మారిపోతాయని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ అన్నారు. స్థానిక గ్రాండ్ పార్క్ హెూటల్ లో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన చేయడానికి ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో బిసి లు వెన్నుదన్నుగా నిలబడతారని సూర్యనారాయణ అన్నారు. తమ ముఖ్య మంత్రి గణన విషయం లో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో దోబూచులాడుతుందని కుడుపూడి అన్నారు. మండల కమిషన్ సమయంలో బి సి హక్కులు కోసం పోరాటం చేశామన్నారు. 15 శాతం వున్న అగ్రకులాలు దేశాన్ని శాసిస్తున్నాయని కుడుపూడి అన్నారు.బిసిల్లో విద్యా, ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. రాజకీయ రిజర్వేషన్ కోసం కాదు. తమ పిల్లలు బాగుండాలనే కుల గణన కోరుతున్నామనిబోంతు భూషణ్ అన్నారు. బిసిల్లో ఉపాధి కూలీలు అధికంగా వున్నారన్నారు. కులగణన చేయడం వల్ల తమ కులాల్లో ఎంతోమంది ముందు వరసలో నిలబడతారని ఆయన ఆశాభం వ్యక్తం చేశారు. ఆర్ధికంగా బీసీలు నిలబడాలంటే ఈ గణన అవసరం అని భూషణం అన్నారు. పాత్రికేయులు సమావేశంలో కుడి పూడి త్రినాథ్,గుత్తుల భాను ప్రకాష్, దండుమెను రూపేష్ కుమార్ ముంగర ప్రసాద్ కరుణాకర్ కె . దుర్గ,సత్తిబాబు, కుదుపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్యలో ఆడపిల్లలు.. ఆక్రందనలు...

### - మైనర్ బాలికలను వేధిస్తున్న కీచక ఉపాధ్యాయులు

### - బాలికలు ముందే ఫిర్యాదు చేసిన పట్టించుకోని పాఠశాల యాజమాన్యం....

**పిఠాపురం, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**

తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో ఆశతో ఉన్నత చదువులు చదివించి అత్యున్నత స్థానానికి పంపించాలన్న వ్యయ ప్రయాసలకోర్చి చిన్నారులను చదివిస్తుంటే.... విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు కామంతో కళ్ళు మూసుకుపోయి చిన్నపిల్లలని కూడా చూడకుండా మైనర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వైనం పలు ప్రాంతాలలో తీరని వ్యధ మిగిలిస్తుంది. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన జిల్లాలోని పిఠాపురం మండలం పిఠాపురం పట్టణంలో ఆదిత్య పబ్లిక్ స్కూల్ లో చదువుతున్న ఏడవ తరగతి విద్యార్థినిపై పాఠశాలలో పనిచేస్తున్న సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థినిని తరచూ లైంగికంగా వేధించ సాగాడు. దీంతో విద్యార్థిని మొదటి రోజే తరగతి ఉపాధ్యాయురాలికి సమాచారం ఇవ్వడంతో ఆమె సదరు ఉపాధ్యాయుడిని మందలించారు. అంతటితో ఆగక మరల ఉపాధ్యాయుడు తనతో పాటు ఫిర్యాదు చేసిన మరి కొంతమంది పిల్లలను లైంగికంగా వేధించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, మాట్లాడడం కొనసాగించాడు. ఒక దశలో బాధిత విద్యార్థిని మానసిక స్థితిని కోల్పోయే పరిస్థితి రావడంతో తల్లిదండ్రుల విషయాన్ని గమనించి ఆరా తీయడంతో విషయం బయటకు వచ్చింది. దాదాపు రెండు నెలలుగా ఈ వ్యవహారం సాగుతుండగా పాఠశాలకు వెళ్లాలంటే భయపడేదని బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు మీడియాతో వాపోయారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు బంధువులకు తెలిపి గురువారం యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చి సదరు ఉపాధ్యాయుని తీసుకురావాలని తగిన బుద్ధి చెప్పాలని కోరడంతో యాజమాన్యం, పాఠశాల సిబ్బంది వచ్చిన వారిపై దురుసుగా మాట్లాడి విషయం గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నిస్తూ ఉపాధ్యాయుని పాఠశాలలోకి తీసుకు రాకుండా దాట వేస్తున్నారని ఘోరావ్ చేయడంతో ఇప్పటివరకు తనవరకు రాలేదంటూ ప్రిన్సిపల్ ఉపాధ్యాయిని పిలిపించి అన్ని విషయాలు తెలుసుకుంటానన్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి సదరు ఉపాధ్యాయిని పిలిపిస్తానని చెబుతూ కాలయాపన చేయడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పాఠశాల ముందే నిరసనకు దిగారు. అమాయక ఆడపిల్లలు ఆక్రందన చేస్తున్న అదుపు చేయాల్సిన పాఠశాల యాజమాన్యం పట్టించుకోకపోవడంతో బాధిత విద్యాధిని తల్లిదండ్రులు బంధువులు కోపంతో రగిలిపోయారు. పోలీసులకు బాధిత విద్యార్థిని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో ఉపాధ్యాయుని అదుపులో తీసుకుని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంతకీ ఉపాధ్యాయుని తీసుకురాకపోవడంతో బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాఠశాల వద్దకు చేరుకుని బయటయించారు. తగిన న్యాయం జరిగేంత వరకు ఉపాధ్యాయుడికి బుద్ధి చెప్పేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించి కూర్చున్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి -ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

**గండేపల్లి అక్టోబర్ 5 (ప్రభాతవార్త):**

జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గండేపల్లి మండలం ఎర్రం పాలెం లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాలను ఆయన సందర్శించి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉచితంగా 14 రకాల వైద్య పరీక్షలను నిర్వహించటంతో పాటు 140 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని వీటి అన్నిటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, కందుల చిట్టిబాబు,ఒబిణ్ణి వీరబాబు, ఎంపీడీవో వెంకట్రామన్, ఈఓపిఆర్డి మూర్తి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైఎస్ఆర్ పార్టీ నాయకులు రవి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## 23వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

**అమలాపురం టౌన్, అక్టోబరు 05 ప్రభాతవార్త.**

మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ పై అమలాపురం పట్టణ%శీ%లో షాదీఖాన వద్ద " మేము సైతం బాబు కోసం" గురువారం రిలే నిరాహార దీక్షలు జరిగాయి, ఇప్పటికి 23వ రోజులు గా జరుగుచున్న ఈ కార్యక్రమం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో, అల్లవరం మండలం అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా అమలాపురం అసెంబ్లీ అబ్జార్వర్ పెచెట్టి బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, పెచెట్టి చంద్రమౌళి పాల్గొన్నారు.అనంతరం సైకో ప్రభుత్వం పోవాలి...సైకిల్ ప్రభుత్వం రావాలని చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులు కొట్టివేయలని,రాష్ట్రంలో యువత కి ఉద్యోగాలు లేకుండా చేసి,వారికి నెలకు 5000 రూపాయలు వచ్చే ఉద్యోగం కల్పించి వారి జీవితాలు నాశనం చేశారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐటి ఉద్యోగం చేసే ఉద్యోగులను చులకన చేసి మాట్లాడటం చాలా దారుణం అని, లేని స్కీములో చంద్రబాబు ను ఇరికించి ఈ వయసులో ఆయనని ఇబ్బంది పెడుతున్నారని, అక్రమంగా 23 రోజులుగా జైలు లో పెట్టి నిర్బంధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు,టౌన్ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ,మల్లుల పోలయ్య,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి,రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రీ రామస్వామి,మాజీ ఎంపీ అయితాబత్తుల బుచ్చి మహేశ్వరావు,రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు బత్తుల సాయి,పొలామూరి ధర్మాపాల్,చిక్కాల గణేష్,బడుగు సత్యనారాయణ,ఆశెట్టి ఆదిబాబు,పెద్దిరెడ్డి రాము,వేగిరాజు వెంకటరాజు,బొర్రా ఈశ్వరావు,అల్లవరం నాయకులు వేగిరాజు వెంకటరాజు,కడలి వెంకటేశ్వరరావు, గోసంగి స్టాలిన్ బాబు,పోతుల నాగరాజు ,పశ్చిమాల ఏడుకొండలు,ఐ టిడిపి కాట్రు శ్రీను బాబు , పట్టణ,మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి ఎంపీపీ, జడ్పిటిసి

**గోకవరం సెప్టెంబర్ 5 ప్రభాత వార్త**



గోకవరం.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ అన్నారు. గోకవరం గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముందుగా ఎంపీపీ జడ్పిటిసి వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడికి వచ్చిన సభ్యు లను ఉద్దేశించిన వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని సత్ఫలితాలు పొందాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరయ్యే రోగులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి గల రోగాన్ని నిర్ధారణ చేయడంతో పాటు వారికి అన్ని రకాల మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరయ్యి ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డి సుగుణ,ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జెడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్,గోకవరం గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి, పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాస్, వైయస్సార్ పార్టీ కన్వీనర్ చింతల అనిల్,ఉనుకూరి యేసు రత్నం,తదితర నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలన దిశగా ఏపి రూపాంతరం ప్రభుత్వం కృషి - కొమ్మినేని

**అమలాపురం టౌన్, అక్టోబరు 05 ప్రభాతవార్త.**



వైయస్సార్ ఇంటిలిక్యువల్ ఫోరం మరియు సి. రాఘవాచారి మీడియా అకాడమీ ఆంధ్రప్రదేశ్ వారిచే "సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం" అనే కార్యక్రమం స్టానిక సెంట్రల్ బ్యాంక్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మినేని మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందించాలనే ధ్యేయం తో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో ఎన్నికల మేనిపెస్టో నవ రత్నాలు అమలు లో భాగంగా సంక్షేమ కార్యక్రమాలు చారిత్మాత్మకమని, ప్రజల అవసరతను గుర్తించిన ప్రభుత్వం బాధ్యత నెరిగి కార్యక్రమాలు రూపొందించడటం ప్రజల్లో ఎనలేని గుర్తింపును తీసుకు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ ఆకుల వీర్రాజు, కుడిపూడి శైలజ, మునికుమారి, వంగా గిరిజ కుమారి, షేక్ ఖాధర్, సంసాని నాని ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సి.సి.రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**మామిడికుదురు.అక్టోబర్ 05 ప్రభాతవార్త.**



మామిడికుదురు మండలం లోని ఈదరాడ గ్రామంలోని సాకిరేవు చెరువుగట్టు ప్రాంతంలో 15వ.ఆర్థిక సంఘం నిధులు రూ 5 లక్షలతో నిర్మించనున్న సి.సి.రోడ్డు పనులకు ఎంపిపి కుసుమ వనజకుమారి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం సి.సి.రోడ్లను ఒక ప్రాధాన్యత క్రమంలో పటిష్టంగా ఉండే విధంగా నిర్మిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుట్టుగుల్ల లక్ష్మి,పార్టీ నాయకులు యెరుబండి సూరిబాబు,వడ్డి ఆదిబాబు,చాట్ల సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు యెరుబండి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ వైద్య లింగం పుట్టినరోజు వేడుకలు....

**యానం అక్టోబర్ 5, ప్రభాతవార్త**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి పార్లమెంట్ సభ్యులు, పుదుచ్చేరి పిసిసి అధ్యక్షులు వీ వైధిలింగం 74 వ పుట్టినరోజు వేడుకలను యానాం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధని దినేష్ ఆధ్వర్యంలో నాయకులు మల్లాడి సత్తిబాబు, దున్న చక్రవర్తి, లంక వెంకన్న బాబు(బంగారం) గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. స్థానిక పెర్రి రోడ్డు లో గల మల్లాడి సత్తిబాబు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అభిమానుల సమక్షంలో భారీ కేక్ ని కట్ చేశారు అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కి మోటార్ బైక్ ర్యాలీగా వెళ్లి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్ లు పంచారు. ఈ సందర్భంగా సత్తిబాబు, దినేష్, బీరాస్వామి లు మాట్లాడారు యానం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాత్ర పోషించిందని కోట్లాది రూపాయల నిధులతో అనేక కట్టడాలు, ఉపాధి, సంక్షేమానికి పెద్దపెట్టవేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అనంతరం చిన్న సెంటర్, పిల్లరాయ స్టేట్,స్టేట్ బ్యాంక్ మీదుగా చింత వారి వీధి మీదుగా స్థానిక ప్రభుత్వ అసుపత్రి కి చేరుకుని అక్కడ ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాడి బీరాస్వామి, దున్న చక్రవర్తి, లంకె నాగూర్, లంకె అంజయ్య, లంకే శ్రీను, వేపాటి వెంకటేశ్వర్లు, లంకే జాన్, కే ఎస్ ఆర్ చౌదరి, లంక బంగారం తదితరులు పాల్గొన్నారు వందలాది మంది యువకులు నాయకులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.



# రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న ధ్యేయం... కొండేటి.

**మామిడికుదురు.అక్టోబర్05 ప్రభాతవార్త.**



రాష్ట్ర ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, జగనన్న ఆరోగ్య సురక్ష పధకాన్ని ప్రవేశపెట్టారని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. మండలం లోని బి.దొడ్డవరం గ్రామంలో ఆయన గురువారం ఆరోగ్య సురక్ష క్యాంపు ను ప్రారంభించారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్టు వారి ఫుడ్ ప్రొడక్ట్స్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెల్లుబోయిన రామ శివ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ వాసంశెట్టి వెంకట రమణ,కాండ్రేగుల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు కేదారిశెట్టి మల్లి, తహశీల్దార్ రియాజ్ హుస్సేన్,ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు,ఐసీడీఎస్ సీడీపీఓ వై.విజయశ్రీ,వైద్యులు పాల్గొన్నారు.

# ఇంద్ర పాలెం లో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కరపత్రాలు పంపిణీ

**కాకినాడ రూరల్, అక్టోబర్ 5(ప్రభాతవార్త):**

రూరల్ మండలం ఇంద్ర పాలెం గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో గెలవలేక దిగజారుడు రాజకీయాలు చేస్తూ చంద్రబాబు పై తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా జైల్లో పెట్టారని అన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం రిలే నిరాహారదీక్ష చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోనికి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో అభివృద్ధిని గాలికి వదిలి కేవలం టిడిపి నాయకులు పైన కార్యకర్తల పైన తప్పుడు కేసులు నమోదు చేస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. తెదేపా హాయంలో తాము చేసిన అభివృద్ధిలో కనీసం పదోవంతైన రాష్ట్రంలో అభివృద్ధి చేపట్టరా అని ప్రశ్నించారు.. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులో ఇప్పటివరకు ఆధారాలు చూపకుండా కేసును పొడిగిస్తున్నారే తప్ప నిజనిర్ధారణ చేయలేదన్నారు. అవినీతి జరిగి ఉంటే ఇప్పటివరకు ఆధారాలు ఎందుకు చూపడం లేదన్నారు.చంద్రబాబు బెయిల్ కోసం చూసి ఉంటే ఇప్పటికే ఆయన బయటకు వచ్చే వారని అలా కాకుండా క్వాష్ పిటిషన్ వేసి కేసులో నిజాలు ప్రజలకు తెలియాలనే కోర్టు తీర్పు కోసం వేచి చూస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మట్టా ప్రకాష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు, బోళ్ల కృష్ణమోహన్ ,క్లస్టర్ ఇన్చార్జిలు దాయన రాంప్రసాద్, తాతపూడి రామకృష్ణ, మిరపల ప్రకాష్ నాయకులు కాళ్ళ శ్రీను, గుబ్బల సత్తిబాబు, వాసంశెట్టి రాంబాబు, పడమటి వీరబాబు, వాసంశెట్టి సత్యనారాయణ, చల్మాజీ, బొజ్జ భవాని సాంబశివరావు, గంటా రమణ, కాదా చిన్న, దొమ్మేటి వెంకటరమణ, గొల్లపల్లి లక్ష్మి, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ అంతరాయం ... ఈఈ రవి కుమార్...

**అమలాపురం టౌన్, అక్టోబరు 05 ప్రభాతవార్త.**

అమలాపురం మున్సిపాలిటీ పరిధి లోగల విద్యుత్ వినియోగదారులకు నేడు విద్యుత్ అంతరాయం తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరుగునని ఏపిఇపిడిసిఎల్ విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రవి కుమార్ ఒక ప్రకటన లో తెలియజేశారు. అమలాపురం మున్సిపాలిటీ పరిధి లోగల బాలయోగి ఘాట్ 33/11 కె.వి సబ్ స్టేషన్ - 11 కె.వి గవర్నమెంట్ హాస్పిటల్ ఫీడరు , విద్యుత్ లైన్స్ మరమ్మతుల నిమిత్తం ఈ నెల 6వ తేది శుక్రవారము ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగును. ఈయొక్క ఫీడరు పరిధిలోగల ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం, బాలయోగి ఘాట్ 33/11 కె.వి సబ్ స్టేషన్ -11కె.వి గవర్నమెంట్ హాస్పిటల్ ఫీడరు :- దుడ్డివారి అగ్రహారం, ముక్తేశ్వరం రోడ్,గవర్నమెంట్ హాస్పిటల్ ,నల్లవంతేన ,వంటెద్దువారివీధి,తామరచెరువు ,వానపల్లివారి వీధి,రవణం మల్లయ్య వీధి. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఈఈ రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

# కడియం ప్రభుత్వ ఆసుపత్రి పై స్టాలిన్ ఫిర్యాదు.

**కడియం అక్టోబర్ 5 ప్రభాతవార్త:-**

కడియం మండలం లో గురువారం జగనన్నసురక్ష కార్యక్రమానికి మురమండ గ్రామం వచ్చిన జిల్లాకలెక్టర్ , డి.సి.హెచ్.ఎస్ అధికారిణి సనత్ కుమారి కి కోఆర్డినేటర్ చందననాగేశ్వర్ కు. కడియం సిహెచ్.సి హాస్పిటల్ వైద్యుల పనితీరు బాగాలేదని చిన్నపాటి వైద్య సమస్యలు,ఫస్ట్ ఎయిడ్ చికిత్సకు,ఇక్కడ వైద్యం చేయకుండా రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపించివేస్తున్నారని దీనితో స్థానిక మండల ప్రజలు చాలాఇబ్బందులు పడుతున్నారని కడియంమండల వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ ఫిర్యాదు చేయగా వెంటనే డిసిహెచ్ ఎస్ అధికారి సనత్ కుమారి స్పందించి హాస్పటలకు వచ్చిన ప్రజలకు ఏవిధమైనఅసౌకర్యం కలిగినా వెంటనే ఆమెకు తెలియపర్చమని అన్నారు.




# ఆరోగ్య సేవలు ప్రజల చెంతకే ఎమ్మెల్యే దొరబాబు

**యు.కొత్తపల్లి, అక్టోబర్ 5 (ప్రభాతవార్త):**

ఆరోగ్య సేవలను ప్రజల చెంతకే తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని కొత్త మూలపేటలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో 380 నాగులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సౌజన్య పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షల కోసం ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. గుర్తించిన వైద్య పరీక్షలను జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాలలో నిర్వహించడం%జీ% జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటింటికి సర్వే చేసి రోగాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎన్ వివి సత్యనారాయణ,వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ రమేష్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఆర్. విక్టర్,, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, ఎస్సీ ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు, సర్పంచులు పులి జయబాబు నక్కా మణికంఠ, రావి రమేష్, మాజీ సర్పంచ్ వడ్డి నాగమణి ఎంపీడీవో వెంకటనారాయణ, తాసిల్దార్ జి వి ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) శిక్షణ

**గండేపల్లి అక్టోబర్ 5 (ప్రభాతవార్త):**



అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఎస్.ఐ.వై.బి చిన్న వ్యాపారాన్ని ప్రారంభించడం అభివృద్ధి పర చడం మరింత మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచడం అనే అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ అధ్యక్షతన యువతకు స్వయం ఉపాధి అవకాశాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధి అవకాశాల ప్రాముఖ్యత, వ్యవ స్థాపక సామర్థ్యాలను బలోపేతం, వ్యాపార ప్రణాళిక పరిశ్రమ నిర్వహణ, మార్కెట్ పరిశోధన విభజన, సిబ్బంది సంస్థ నిర్వహణ, ఖర్చు ఆర్థిక ప్రణాళిక, ప్రారంభ మూలధన పెట్టుబడి, మార్కెటింగ్ ప్రణాళిక, ఋణ సదుపాయాలు, డిజిటల్ వ్యాపారం, ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, పరిశ్రమ స్థాపనకు కావలసిన రిజిస్ట్రేషన్ మొదలగు వాటి పై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కు ముఖ్య అతిథిగా పుల్లూరు హేమాద్రి, ఎస్.ఐ.వై.బి మాస్టర్ ట్రైనర్, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ), న్యూఢిల్లీ డా. జి. . రామకృష్ణ, డీన్ కర్రి మనోజ్ కుమార్ రెడ్డి,కె. బాల శివ తరుణ్ కుమార్, బి సాయి తేజ, పాల్గొన్నారు. ఆసక్తి గల వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలి అని నిర్వాహకులు తెలిపారు.

# ఆధునిక హంగులతో రావులపాలెం బస్టాండు పునః నిర్మాణం

- బస్టాండును పరిశీలించిన ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

- ఫలించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కృషి - ఆర్టీసీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**రావులపాలెం, అక్టోబరు 05 (ప్రభాతవార్త) :**

రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలకు కనెక్టివిటీ కలిగి ఎంతో ప్రాధాన్యత ఉన్న రావులపాలెం బస్టాండు రూపురేఖలు మారుస్తూ త్వరలోనే పునః నిర్మాణం చేస్తామని ఏ.పీ.ఎస్ ఆర్టీసీ ఎం.డి ద్వారకా తిరుమలరావు అన్నారు. గురువారం ఆయన ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డితో కలిసి రావులపాలెం బస్టాండు, డిపోలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి బస్టాండులోని సమస్యలను ఎం.డికి వివరించారు. 38 సంవత్సరాల క్రితం నిర్మించిన రావులపాలెం బస్టాండు చుట్టూ ఉన్న 216 ఏ జాతీయ రహదారి, ఇతర రహదారుల ఎత్తు పెరిగిపోవడంతో వర్షం వస్తే బస్టాండు ప్రాంగణంలో నీరు నిలిచిపోయి ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళామని జగ్గిరెడ్డి చెప్పారు. దీనిపై ఎం.డి తిరుమలరావు మాట్లాడుతూ త్వరలోనే పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య (పి.పి.పి) పద్ధతిలో అత్యాధునిక హంగులతో బస్టాండు పునః నిర్మిస్తామని చెప్పారు. తద్వారా వర్షం వస్తే బస్టాండ్ ప్రాంగణం మునిగిపోయే పరిస్థితి ఉండదన్నారు. ఏపిఎస్ ఆర్టీసీ అభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా 1500 డీజిల్, 1000 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. దసరాకు ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా 5000 పైగా ప్రత్యేక బస్సులు నడుపుతామని చెప్పారు. అప్ అండ్ డౌన్ ముందుగా బుక్ చేసుకున్న వారికి 10 శాతం డిస్కౌంట్ కూడా కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈ.డి గోపినాథ్ రెడ్డి, డి.ఈ శ్రీనివాస్, రీజనల్ మేనేజర్ ఒర్.వి.ఎస్. నాగేశ్వరరావు, డిపో మేనేజర్ కె.డి.ఎం.ఎస్. కుమార్, యూనియన్ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష... అందరికీ శ్రీరామరక్ష..

**అమలాపురం రూరల్, అక్టోబర్ 5, ( ప్రభాతవార్త):**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష అందరికీ శ్రీరామరక్షగా నిలుస్తోందని అమలాపురం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జె వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి గ్రామ సచివాలయం-2లో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామంలోని ప్రతీ ఒక్కరికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందని ఎంపీడీవో వివరించారు. ఇది ఇలాఉంటే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నారు. రోగ నిర్ధారణను బట్టి వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఆయా కౌంటర్లలో రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. జనరల్, స్పెషలిస్ట్, కంటి వైద్య నిపుణులు వైద్య సేవలు అందించారు. అదేవిధంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆకుకూరలు, కూరగాయలు, పళ్ళు, చిరుధాన్యాలు వంటివి స్టాల్స్ లో ఏర్పాటు చేశారు. అంగన్వాడీ ద్వారా అందించే బాలామృతం పిండితో తయారు చేసిన వంటకాలు భలే రుచిగా కనిపించాయి. ఆ బాలామృతంతో కేక్, సున్నుండలు, కుడుములు వంటివి తయారు చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ విజయకుమారి మాట్లాడారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అటువంటి ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నామని, అర్హులైన లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈదరపల్లిలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభించిందని చెప్పడానికి అక్కడ కనిపించిన వైద్యసేవలే నిదర్శనం. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దంగేటి దోలమణి రుద్ర, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ అడపా వెంకట సుబ్రహ్మణ్యం, సర్పంచ్ రాయుడు వరలక్ష్మి, మాజీ సర్పంచ్ నక్కా సంపత్, ఉదయ్, బ్రహ్మాజీ పంచాయితీ కార్యదర్శి కోడూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.....

## : కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కన్నబాబు

**కాకినాడ రూరల్, అక్టోబర్ 5(ప్రభాతవార్త):**

రాష్ట్రంలోని సామాన్య ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. స్థానిక 49వ డివిజన్ గైగోలుపాడు లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదు రూరల్ డివిజన్లకు సంబంధించి గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ ఏఎన్ఎంలు, వాలంటీర్లు, వైద్య సిబ్బంది ద్వారా రాష్ట్రంలోని కోటి 60 లక్షల కుటుంబాల వద్దకు వెళ్లి సర్వే ద్వారా ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే వైద్య సేవలు అందిస్తోందన్నారు. నిపుణులైన వైద్యుల ద్వారా పరీక్షలు చేయించి అవసరమైన వారికి అత్యున్నత వైద్యాన్ని కూడా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటో%శీ%దన్నారు. ప్రజల వద్దకే వెళ్లి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని మరీ వైద్య సేవలు అందించే వినూత్న విధానం ఆంధ్రప్రదేశ్లో అమలు జరుగుతోందన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలపై ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేశారని, దీని ఆధారంగా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గరగా అందించాలని లక్ష్యంతోనే గతంలో జగనన్న సురక్ష పథకం ద్వారా వివాహ, ఆదాయ, కుల ధృవీకరణ వంటి పత్రాలను ఉచితంగా జారీ చేశామని, ఇప్పుడు ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందఅన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఐ. శ్రీను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ క్లస్టర్ ఇన్చార్జ్ కడియాల చిన్నబాబు. వైఎస్ఆర్సిపి నాయకులు పాలిక రమణ, పెండ్యాల నాగేశ్వరరావు, నాగబాబు, పాటి సూరిబాబు, దేవరాజు పలువురు వైద్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం.. ఎంపీపీ దొమ్మేటి..

**అంబాజీపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త..**

రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. కె. పెదపూడిలో డిప్యూటీతహసీల్దార్ పి.నాగపద్మలక్ష్మి, ఎంపీడీఓ కె.సత్యనారాయణల పర్యవేక్షణలో సర్పంచ్ బీరశాంతి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును గురువారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సచివాలయంపరిధిలో 9009 మంది జనాభా ఉండగా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్ళి వైద్య పరీక్షలుచేసి 876 మందికి వివిధ లోపాలను గుర్తించి కూపన్లు ఇచ్చారని, వారందరికీ ఈమెడికల్ క్యాంపులో పరీక్షలు నిర్వహించారన్నారు.ఈ కార్య క్రమంలో డిఎల్డిఓ ఎం. ప్రభాకర్, సొసైటీ అధ్యక్షులుదొమ్మేటి సత్యమోహన్, నందుల ఆదినారాయణ, నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, వాసర్లమరిడి,యర్రా గణపతి, చిక్కం రాము,బీర రాజారావు, బీర రావులు, అంబటి శ్రీను, ఉందుర్తి నాగబాబు, కుడుపూడి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న 2.7 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

**రావులపాలెం, అక్టోబరు 05 (ప్రభాతవార్త) :**

ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పి.డి.ఎస్ (రేషన్) బియ్యాన్ని కొందరు అక్రమంగా తరలిస్తుండగా రావులపాలెం మండలం ఈతకోట వద్ద గురువారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్చార్జి అధికారి కె.కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు రావులపాలెం మండలం ఈతకోట టోల్ గేట్ సమీపంలో ఒక రవాణా ఆటోని విజిలెన్స్, రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారుల బృందం అడ్డుకుని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సదరు వాహనంలో 56 బస్తాల్లో ఉన్న సుమారు 2700 కేజీల పి.డి.ఎస్ బియ్యాన్ని గుర్తించారు. ఆలమూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవరు గంగూలీ వీర గణేష్ అత్తిలి గ్రామానికి చెందిన బొర్రా మహేష్ నుంచి ఈ పి.డి.ఎస్ బియ్యాన్ని కేజీ రూ.18 చొప్పున కొనుగోలు చేసి రూ 20 కి నర్సిపూడి గ్రామ పరిసర ప్రాంతాల ఇటుక బట్టి కార్మికులకు విక్రయించే నిమిత్తం తరలిస్తున్నట్లు తేలింది. ఈ బియ్యం రవాణాకు సంబందించి సరైన బిల్లులు లేకపోవడంతో అధికారులు ఆటోతో పాటు అందులో ఉన్న 2700 కేజీల పి.డి.ఎస్ బియ్యాన్ని సీజ్ చేసి 6 ఏ క్రింద కేసు నమోదు చేసారు. బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న వాహన యజమాని, బియ్యం యజమాని, సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులకు సిఫార్సు చేసారు. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కుమార్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాల్లో పి.డి.ఎస్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవరైనా ఈ బియ్యాన్ని కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ డి.ఎస్.పి ముత్యాల నాయుడు, వ్యవసాయాధికారి భార్గవ మహేష్, కానిస్టేబుల్ వీరబాబు, రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అరెస్టుపై మనస్తాపానికి గురై అభిమాని మృతి

**రాజవొమ్మంగి, అక్టోబరు 5, ప్రభాతవార్త**



అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామానికి చెందిన గురుజు లక్ష్మి అనే టిడిపి మహిళా అభిమాని బ్రెయిన్ స్ట్రోక్ కు గురై కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ గురువారం ఉదయం మరణించడం జరిగిందని గణజాల తాతారావు ప్రకటనలో పేర్కొన్నారు. జడ్డంగి గ్రామస్తులు రాజవొమ్మంగి సొసైటీ మాజీ అధ్యక్షుడు,జిల్లా లారీ ఓనర్స్ ఉపాధ్యక్షుడు, జడ్డంగి సీతారామరాజు లారీ ఓనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ గురుజు మల్లిఖార్జునరావు(కాసులు) భార్య గురుజు భూలక్ష్మి కి ఇరువురు కుమారులు. చిన్న కుమారుడు 2014 సం.నుండి 2019సం. వరకూ తెలుగుదేశం ప్రభుత్వంలో రాజవొమ్మంగి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు గా పనిచేసారు. గురుజు భూలక్ష్మి చంద్రబాబు అభిమాని. చంద్రబాబు అరెస్ట్ విషయంలో తీవ్ర మనస్థాపానికి గురి అవ్వడం జరిగింది. అప్పటివరకూ కుటుంబ సభ్యులతో గడిపిన భూలక్ష్మి వార్తలు చూస్తూ ఆ విషయమై చర్చిస్తూ హఠాత్తుగా బి.పి.పెరగడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లగా బ్రెయిన్ స్ట్రోక్ గా వైద్యులు నిర్ధారించి ఆపరేషన్ వగైరా వైద్యం చేసినా ఫలితం లేకపోయింది..పార్థీవ దేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులును పరామర్శించారు.

# సామాన్యుల చెంతకె కార్పొరేట్ ఉచిత వైద్యం...

## సర్పంచ్ కించు వెంకటలక్ష్మి

**రాజవొమ్మంగి, అక్టోబరు 5, ప్రభాతవార్త**

సామాన్యులకు కార్పొరేట్ వైద్యసేవలను ఇంటి వద్దకే అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమని అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం అమినాబాద్ సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అన్నారు. గురువారం అమినాబాద్ కాలనీ యం. పి.యూ.పి పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ వెంకటలక్ష్మి ప్రారంభించారు.యం. పి.డి.ఓ ఎల్ .యాదగిరేశ్వరరావు పర్యవేక్షణలో వైద్యశిభిరం జరిగింది.జడ్డంగి పి.హెచ్.సి డా.సేవ సుజి, లాగరాయి పి.హెచ్.సి డా. రవీంద్ర, గర్భిణీ వ్యాధి నిపుణులు డా. అఫ్రీన్, జనరల్ స్పెషలిస్ట్ డా. ధర్మ కిషోర్, అప్తాలమిక్ అసిస్టెంట్ నానాజీ లు కలిసి 252 మందికి వైద్యసేవలను అందించారు. .బి.పి107మంది, షుగర్ 66 మంది, కంటి వ్యాధులు 89, గర్భిణీ 12, బాలింతలు నలుగురు, 108 మందికి టెస్ట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, ఎంపీడీఓ ఎల్. యాదగిరేశ్వరరావు, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, లక్ష్మణరావు,వెంకట రమణ, కుమారి, మురళి, రమ్య, భవాని, లక్ష్మి, నాగేశ్వర రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లు శామ్యూల్, పద్ధరాజు, 104 సిబ్బంది శ్రీనివాస్,శివ కనకరాజు, మల్లీశ్వరి, ఆశలు వెంకటలక్ష్మి, ఉషారాణి, జమున, రాజులమ్మ, అంగన్వాడీ సూపర్ వైజర్ అమ్మిరాజు, అంగన్వాడీ వర్కర్లు, సచివాలయం సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.



# ముక్తి మార్గం కోసం సమయాన్ని కేటాయించు కావాలి..

## శ్రీనివాస రామానుజ దాసు..

**అంబాజీపేట,అక్టోబర్ 5, ప్రభాతవార్త..**




ముక్తి మార్గం కోసంభగవధ్యానానికి కేటాయించ వలసిన సమయాన్ని మానవులు ఆశాస్వతమైనదే హాసుఖాల కోసం కేటాయిస్తున్నారని,నిత్యానందమైన భగవంతుని కృప కోసం అన్వేషించాలని, ఇందుకు ధ్యానమేమోక్షమార్గమని నంబూరు చంద్ర కాళీ ప్రసాద్ మాతాజీ, కాశీ వన ఆశ్రమానికి చెందినశ్రీనివాస రామానుజ దాసు భక్తులకు వివరించారు. అంబాజీ పేట పెద్ద వీధిలో ఉన్నఏవీఆర్ గ్రాండ్ ఏ.సి కళ్యాణ మండపంలో రెండవ రోజు గురువారం శ్రీమద్భాగవతప్రవచనాలు కొనసాగించారు. ఈ సందర్భంగా రామానుజ దాసు మాట్లాడుతూ జీవితంలో భగవద్గీత పఠనం ఒక భాగంగా చేసుకోవాలన్నారు. ఎవరి విధి నిర్వహణవారు చేసుకుంటూనే భగవధ్యానాన్ని కొనసాగించాలన్నారు. భగవంతుడు భక్తి పారవశ్యానికే ప్రసన్నడవు తాడాని, ప్రతి ఒక్కరూ భగవధ్యానాన్ని అలవర్చుకొని మోక్షమార్గం కోసం పయనించాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు

## కత్తి పూడి లోజగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం ఎమ్మెల్యే పర్వత

**శంఖవరం అక్టోబర్ 5 ప్రభాతవార్త**

ప్రతి పేదవానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే పర్వత పేర్కొన్నారు. కత్తిపూడి సచివాలయం 2 పరిధి లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య రంగంలో ఏపీలో అమలు చేస్తున్న పాలనా సంస్కరణలు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపును తెచ్చాయన్నారు. పట్టణ ప్రాంతాలలో యూ పీ హెచ్ సి ల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాలలో ప్రతి రెండు వేల జనాభాకు వెల్ నెస్ సెంటర్ల ఏర్పాటు, పోస్టుల భర్తీ వంటి ఎన్నో చర్యలు సీఎం తీసుకున్నారన్నారు. 24 గంటలూ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ చేయడమే సీఎం లక్ష్యమన్నారు.. నిపుణులైన వైద్యుల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంతోపాటు, అవసరమైతే మెరుగైన వైద్యం కోసంతోడ్పాటునందిస్తామన్నారు. శంఖవరం వైద్యాధికారి ఎస్ఎస్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు 262 మందికి వైద్య సేవలు అందించడం జరిగిందని, ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టరు సౌమ్యశ్రీ డాక్టర్ ఎన్ చందన శృతి డాక్టర్ సిహెచ్ చినబాబు లు వైద్యసేవలు అందించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు ఎంపీడీవో శివరామకృష్ణయ్య సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ వైసీపీ నాయకులు గాబు కృష్ణ గౌతు అర్జీ బాబు ఎంపిటీసీ చల్లా ప్రసాద్ జిలకర లక్ష్మణరావు దడాల బాబ్జి మదేపల్లి మహేష్ పంచాయతీ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి,వీరబాబు,శివరామకృష్ణ బొడ్డపు రాంబాబు సచివాలయం సిబ్బంది ఏ ఎన్ ఏం లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# అంగన్వాడీ స్టాల్స్ ని పరిశీలించిన ఎంపిపి

**గోకవరం,అక్టోబర్ 5ప్రభాత వార్త**



గోకవరం పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అంగన్వాడీ పౌష్టికాహార స్టాల్స్ ని ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇక్కడ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంతో పాటు అందరికి ఉపయోగ పడే పౌష్ఠికాహారాల వస్తువులను ప్రదర్శన నిర్వహించారు. ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి, తాసిల్దార్ సుగుణ లు పరిశీలించారు. ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికి వీటి ఉపయోగం గురించి వివరించాలని సూచించారు. ఎన్ని రకాల వస్తువులు ఏర్పాటు చేశారు, ఏ ఏ రకాల ఆకుకూరలు ప్రదర్శనలో ఉంచారు అనే వివరాలు కనుక్కున్నారు. ప్రతి ఒక్కరు పౌష్ఠికాహార వస్తువులు వాడడం ద్వారా ఆరోగ్యం బావుంటుందని ఎంపిపి అన్నారు.

# ఆర్టీసీ అధికారి పై జేసీ కి పిర్యాదు.

**అమలాపురం,అక్టోబరు5,ప్రభాతవార్త.**

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్టీసీ ప్రజా రవాణా అధికారి కార్మిక వ్యతిరేక విధానాలపై జాయింటు కలెక్టర్ కి యునైటెడ్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సెప్టెంబర్ 14న 33 డిమాండ్స్ తో కూడిన మెమోరాండం ను ధర్నా నిర్వహించి జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో ఇవ్వగా డిపిటిఓ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడడానికి నిరాకరించారని వారు ఆరోపించారు.మరలా సెప్టెంబర్21 న అసోసియేషన్ ప్రతినిధులు డిపిటిఓని సమస్యలు నివేదించుటకు సమయం కోరగా తిరస్కరించారన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేయడానికి వెళితే సమయం ఇవ్వకుండా తిరిగి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఛార్జిషీట్లు జారీ చేయించారని జాయింటు కలెక్టరు వద్ద ఆవేదన వ్యక్తంచేశారు. మెమోరాండంలోని 33 డిమాండ్లు కూడా ఆర్టీసీలో పనిచేస్తున్నటు వంటి క్రింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు అందరికీ సంబంధించిన న్యాయమైన డిమాండ్స్ అని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.ప్రభుత్వ పెన్షన్ లేదని, ఉన్న ఉద్యోగానికి భద్రత లేని నిబంధనలు తీసుకొచ్చారని, చిన్నపాటి తప్పులకు రిమూవలైన ఉద్యోగులకు అప్పీళ్ళలో ఇంకా ఉద్యోగాలు ఇవ్వడం లేదని వాపోయారు. మెడికల్ అన్ ఫిట్ అయిన వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, 1/2019 సర్క్యులర్ ని సక్రమంగా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు రావలసిన 2017 పేస్కేలు ఏరియర్స్ నేటికీ చెల్లించలేదని,తాము కష్టపడి ఏర్పాటు చేసుకున్న ఎస్ ఆర్ బి ఎస్,ఎస్ బి టి స్కీములను రద్దుచేసి ఆ డబ్బుని నేటికీ తమకు ఇవ్వలేదని,గత నాలుగు సంవత్సరాలుగా లీవ్ ఎన్ క్యాష్మెంట్ కూడా ఇవ్వలేదని, ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని పేర్కొన్నారు. నైట్ అవుట్ సర్వీసు లకు రెస్ట్ రూములు లేవని, టాయ్లెట్స్ లేక బహిరంగ మల విసర్జన చేయాల్సిన%శీ%దున సిగ్గుగా ఉందని వాపోయారు.ఈ 33 డిమాండ్ లలో ఏ ఒక్క డిమాండ్ ని కూడా పరిష్కారం దిశగా తీసుకెళ్లకుండా తన యొక్క అణిచివేత ద్వారా అత్యంత నిరంకుశంగా మరియు రాజ్యాంగ విరుద్ధంగా ఆ ధర్నాలో పాల్గొన్నటు వంటి ప్రతి సభ్యునికి కూడా ఛార్జిషీట్లు జారీచేయడం అన్యాయమని మొరపెట్టు కున్నారు. డి.పి.టి ఓ. మొండి వైఖరి కారణంగా కార్మికుల్లో తీవ్రమైన అశాంతి నెలకొంటుందని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రచార ఆందోళనలు మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి 128 డిపోల్లో ఏదో ఒక మూలన ప్రతిరోజు జరుగు తూనే ఉన్నవని ఎక్కడా కూడా ఇటువంటి మొండి నిరంకుశ వైఖరిని ప్రదర్శించే అధికారులు లేరనీ,కేవలం కోనసీమ జిల్లా అధికారి మాత్రమే నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.కార్మికులతో సమన్వయం పాటిస్తూ ఆర్టీసీని అభివృద్ధి పదంలో నడిపించాల్సి నటువంటి డి.పి.టి.ఓ అత్యంత నిరంకుశంగా ప్రవర్తించడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రతినిధులు తెలియజేసిన సమస్యలను జాయింటు కలెక్టరు సావధానంగా విన్నారు.ఆర్టీసీ డిపిటిఓ తో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలను మేనేజింగ్ డైరెక్టర్కి పంపిస్తామని చెప్పడంతో అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.డీపీటీవో వైఖరికి నిరసిస్తూ ఈ నెల 12న అమలాపురం డిపో వద్ద గేట్ మీటింగు నిర్వహించుటకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.పి.రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.గణపతి, కార్యదర్శి బిఆర్కె కుమారి,ప్రచార కార్యదర్శి కే.రంగ ప్రసాద్, నారాయణ,రమేష్, మంగేశ్వరరావు,చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.




# థియేటర్ అటెండెంట్ పోస్టుకు15న రాత పరీక్ష

**యానాం అక్టోబర్ 5,ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాం పుదుచ్చేరి పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న థియేటర్ అటెండెంట్ పోస్టుకు ఈనెల 15న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ రాతపరీక్ష నిర్వహించనున్నట్లు డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు.అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ డ్రైవర్ గ్రేడ్-3 పోస్టులకు రాతపరీక్ష పుదుచ్చేరిలోని భారతీదాసన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 0413-2233398 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# 90 గ్రామాల్లో మూడో దశ రీ సర్వే పనులు: కలెక్టర్ డా. కృతికా శుక్లా

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



జిల్లాలో చేపట్టిన మూడో దశ రీ సర్వే పనులను ప్రణాళికాయుతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర భూ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, సర్వే అధికారులతో కలిసి హాజరయ్యారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకానికి సంబంధించిన రీ సర్వే పనుల పురోగతిని జిల్లాల కలెక్టర్లతో సీసీఎల్ఎ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా జిల్లాలో మూడో దశ కింద 90 గ్రామాల్లో రీ సర్వే పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు ప్రణాళికబద్ధంగా పనిచేసి గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ వంటి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు సర్వే పనులు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏడీ సర్వే బి.లక్ష్మీనారాయణ, ఇతర సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పర్వతను సత్కరించిన వైసిపి నేతలు

**శంకవరం అక్టోబర్ 5 ప్రభాత వార్త**



ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణ చంద్రప్రసాద్ ను మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ సర్పంచ్ సత్యనారాయణ లు ఘనంగా సత్కరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే ను"రాష్ట్ర అంచనాల కమిటీ సభ్యులుగా" నియమించి నందుకు కత్తిపూడి విచ్చేసిన ఆయన ను సత్కరించారు ఈ సందర్భంగా పర్వత మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి పథకం పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులందరికీ అందేలా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని అని పేర్కొన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని అని తెలిపారు. అనంతరం అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్ సందర్శించి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు ఎంపీడీవో గరగా శివరామకృష్ణయ్య గౌతు అర్జీబాబు దడాల బాబ్జి జీలకర్ర లక్ష్మణరావు జిలకర లక్ష్మణరావు మాదే పల్లి మహేష్ పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి సత్తిబాబు తదితరుల పాల్గొన్నారు

# అక్రమ మద్యం పట్టివేత...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 5, (ప్రభాతవార్త):**



ఒక ఇంట్లో అక్రమంగా దాచిపెట్టిన యానం మద్యాన్ని ఎస్ఈబీ పోలీసులు గురువారం పట్టుకున్నారు. అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామ పంచాయతీ గుడ్డువాని చింత సమీపంలో ఒక ఇంట్లో మద్యం దాచి పెట్టినట్లు ఎస్ఈబీ పోలీసులకు సమాచారం అందింది. దాంతో జిల్లా అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా ఆదేశాల మేరకు ఎస్సై స్వామి రెడ్డి ఆధ్వర్యంలో మెరుపు దాడులు చేశారు. ఒక ఇంట్లో అక్రమంగా దాచిపెట్టిన యానం మద్యాన్ని పట్టుకున్నారు. 560 మద్యం బాటిల్స్, 20 బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం సీసాలను దాచిపెట్టిన మామిడిశెట్టి వెంకట సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా మద్యం సీసాల రవాణాకు ఉపయోగించిన మోటార్ సైకిల్ ను సీజ్ చేశారు. వీఆర్వో గుబ్బల నాగేంద్ర కుమార్ సమక్షంలో కేసు నమోదు చేసి అనంతరం వెంకట సత్యనారాయణ అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై స్వామి రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఈబీ పోలీసులు ఎం నూతన ప్రసాద్, బి కరుణ, కె తాతారావు, మహిళా పోలీస్ పెనుమళ్ళ నీలిమ పాల్గొన్నారు.

# కిమ్స్ వైద్యులచే ఉచిత దంత వైద్య శిబిరం

**అమలాపురం,అక్టోబరు5,ప్రభాతవార్త.**



"ఇండియన్ ఆర్థోడోంటిక్స్ డే" ని పురస్కరించుకొని కిమ్స్ దంత వైద్య కళాశాల వైద్యులచే స్థానిక మిరియం స్కూల్, డిగ్రీ కాలేజీ నందు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.శివ కుమార్ ఆద్వర్యంలో ఇది జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగకరగా వచ్చిన మరియు ఎత్తుగా ఉన్న పళ్ళను సరిచేసి సక్రమంగా,ఆహారం నమలడానికి వీలుగా ఉండడమే కాక చూడడానికి అందంగా కూడా ఉండేలా చికిత్స చేసే దంత వైద్యులను ఆర్థోడోంటిక్స్ అని పిలుస్తారని తెలిపారు.పాల పళ్ళు ఊడక ముందే కొత్త పళ్ళు ఒక దాని మీద ఒకటి రావడం, ప్రమాదాలలో విరిగి పోవడం లేదా ఎత్తు పళ్ళు వంటి దంత సమస్యలతో బాధ పడే వారికి కిమ్స్ దంత కళాశాలలో వైద్య నిపుణులు తగిన చికిత్స చేయగలరని ప్రముఖ ఆర్థో డోంటిస్టులు డా.హర్ష తెలిపారు. బాల్యం నుండి తరచూ దంత వైద్యుని సంప్రదించడం ద్వారా చిన్న పిల్లలకు ఈ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోగలమని ఆయన తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో ఆర్థోడోంటిస్టులు డా.హర్ష, డా.ఏకవేణిక, డా.రవళి పాల్గొని షుమారు 200 మంది విద్యార్థినీ విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు జరిపారు. అవసరమైన వారికి కిమ్స్ దంత వైద్య కళాశాలలో అతి తక్కువ ఖర్చు తో చికిత్స అందిస్తామని కిమ్స్ దంత వైద్య కళాశాల మేనేజర్ విజయ్ తెలిపారు. కిమ్స్ దంత వైద్య కళాశాలలో అత్యాధునిక సాంకేతిక పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్యులచే దంత వైద్య సేవలు అందిస్తున్నామని, స్థానిక ప్రజలందరూ ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని కిమ్స్ చైర్మన్.కె.వి.వి.సత్యనారాయణ రాజు, ఎం.డి.రవి కిరణ్ వర్మ జె.ఎం.డి. శేష పవిత్ర తెలిపారు.

# జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి కి పితృవియోగం

## - నివాళులర్పించిన జ్యోతుల నెహ్రూ, ప్రముఖులు

**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 5 (ప్రభాతవార్త):**



జగ్గంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాగబాబు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు అత్తులూరి సాయిబాబు, ప్రముఖ వ్యాపారవేత్త అత్తులూరి శ్రీనుబాబు ల తండ్రి అత్తులూరి నాగేశ్వరరావు(90) వృద్ధాప్యంతో మృతి చెందారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి వెళ్లి నాగేశ్వరరావు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం నాగబాబు సాయిబాబు, శ్రీను బాబులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పైడిపాల సూరిబాబు, ముండ్రు ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.మాజీ మంత్రి తోట నరసింహం సాయిబాబు కుటుంబ సభ్యులను ఫోన్ లో పరామర్శించి తన ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు.ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఫోన్ లో పరామర్శించారు. ఒమ్మి రఘురామ్, బండారు రాజా, ఎంపిపి లు చలగళ్ళ దొరబాబు, తోట రవి,రామకుర్తి మూర్తి, తోట అయ్యన్న, గఫూర్ తదితరులు పరామర్శించి అత్తులూరి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# లోకేష్‌కు ఘనస్వాగతం

## - పెద్దఎత్తున తరలివచ్చిన టిడిపి శ్రేణులు -నేతలు, కార్యకర్తల నినాదాలతో హోరెత్తిన ఎయిర్‌పోర్ట్ ప్రాంగణం



**అమరావతి, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ గురువారం రాత్రి గన్నవరం ఎయిర్‌పోర్టులో పార్టీ నేతలు, కార్యకర్తలు,అభిమానులు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబు అరెస్టు, తదితర పరిణామాల అనంతరం న్యూఢిల్లీలో న్యాయనిపుణులతో బిజీగా గడిపిన నారా లోకేష్ దాదాపు మూడు వారాల తర్వాత తిరిగి మళ్లీ విజయవాడకు రావటంతో అభిమానులు ఒక్కసారిగా గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు.. ఈసందర్భంగా లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు.. పార్టీ ముఖ్యనేతలతోపాటు పలువురు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, లోకేష్ రాజమహేంద్రవరంలో జైలులో ఉన్న తన తండ్రి పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతో శుక్రవారం జైలులో ములాఖత్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరం విచ్చేసిన లోకేష్‌కు పార్టీ రాష్ట్రనాయకులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున చంద్రబాబుకు సంఘీభావం తెలపటంతోపాటు జై తెదేపా అంటూచేసిన నినాదాలతో ఎయిర్‌పోర్టు పరిసరాలు హోరెత్తాయి.

# రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వమే భరోసా



## - మార్కెట్‌లేక నష్టపోయామనే మాట రైతుల నోట రాకూడదు - వ్యవసాయ మార్కెటింగ్ శాఖ పూర్తిగా రైతులకు అండగా ఉండాలి - రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం,అమ్మకాలు జరిపించడం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ బాధ్యత : సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి

**విజయవాడ.అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ ఉత్పత్తుల్లో అత్యధిక భాగం ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టింది.ఇప్పటికే ధాన్యం ఏ స్థితిలో ఉన్నా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్న ప్రభుత్వం చిరు ధాన్యాలు,ఉద్యాన పంటలను కొనుగోలును చేపట్టింది.మిల్లెట్స్ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అండగా నిల్వనున్నది.రైతులు తమ ఉత్పత్తులు మార్కెట్‌లేక నష్టపోయామనే మాట రాకూడదని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశలో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో నిమగ్నమై చర్యలు చేపట్టింది.రాష్ట్ర సమాచార శాఖ అధికారుల ద్వారా లభించిన బట్టి సీఎం జగన్ వ్యవసాయరంగంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. వ్యవసాయధరలకు గిట్టుబాటు ధర కల్పన విషయంపై అధికారులను శ్రద్ధ పెట్టాలని సూచిస్తున్నారు.రైతులకు వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెట్ కల్పిస్తోందని వారికి అవగాహన కల్పించాలని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టీకరించారు.రైతుల ఉత్పత్తులలో స్థానిక మార్కెట్లు,30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు,. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సీఎం జగన్ సూచించారు.రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాలన్నారు.మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. వ్యాపారుల వివరాలు కుడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు. ఆర్‌బికెలను అందుకు అనుగుణంగా రూపొందించాలన్నారు. వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు, ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సీఎం వైఎస్ జగన్ అన్నారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక ్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్దీకృతంగా సిద్దం కావాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు 70శాతం మార్కెట్ కల్పనతో పాటు 30శాతం పంట విక్రయాలు స్దానికంగా చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టా మన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి (కోల్డుస్టోరేజీ) నిర్మిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతులు ఆర్దికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖరు ్చకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున ్న వ్యవసాయాన్ని అభివృద్ది చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్దను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణం,రైతు భరోసా కేంద్రాల.పనుల పురోగతిపై సీఎం జగన్ అధికారుల నివేదికలు వాస్తవికతకు దగ్గరగా ఉండాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.వచ్చే సీజన్‌నాటికి రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిది రకాల పంటను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు.పంటలు అమ్ముడు పోవడం లేదని,వచ్చే తొమ్మిది నెలలు కాలంలో రైతులు ఆందోళన పడకూడదన్నారు. వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నివేదిక సిద్దం చేయాలన్నారు..ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్,మండల ,నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోను నిత్యావసర విని యోగంతో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.

# షిరిడిసాయికి ప్రత్యేకపూజలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 5 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తి లో గురువారం గురుదక్షిణామూర్తికి విశేష హోమాలు నిర్వహించారు.అలాగే పుణ్యక్షేత్రంలోని కర్నాల వీది, మద్రాసురోడ్డులోని సాయిబాబా ఆలయాల్లో గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణా మూర్తి ఆలయంలో పూజలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరు కాగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,ఉప కార్యనిర్వాహణాధికి జె.వెంకట సుబ్బయ్య, ఇఇ నూకా రత్నం తదితరులు హాజర య్యారు. పుణ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మికతతో పునీతమౌతుంది.



గురుదక్షిణామూర్తికి అభిషేకాలు నిర్వహిస్తున్న కరుణాకర్ గురుకుల్

**గురువుకు దండాలు:**

**అభిషేకాలు:** చదువుల గురువు గురుదక్షిణా మూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు.ఆలయంలోని గురుదక్షిణా మూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**ఆకట్టుకున్న అలంకరణలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం గురుదక్షిణామూర్తికి అభిషేకాలు నిర్వహిస్తున్న కరుణాకర్ గురుకుల్ క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేద పండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతు లిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి, నాగ భూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు,అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.


# వరసిద్ధునికి మహానందీశ్వరుని పట్టువస్త్రాల సమర్పణ



**కాణిపాకం, అక్టోబర్ 5 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధునికి శ్రీమహానందీశ్వర స్వామివారి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలనుసమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున ఛైర్మన్ మహేశ్వరరెడ్డి దంపతులు, ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు, ఆలయ అర ్చకులు, అధికారులు శుక్రవారం కాణిపాకం చేరుకుని పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వారికి ఆలయ ఈఓ వెంకటేశు, తాజా మాజీ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీమహానంది ఆలయ ఛైర్మన్, ఈఓలు స్వామివారి సేవలో పాల్గొనా ్నరు, వారికి వేదమండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, శ్రీమహానంది ఆలయ సూపరెండెంట్ వెంకటేశ్వర్లు, సిబ్బంది, అర్చకులు, వేదపండితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడ- కోదాడ - సూర్యాపేట హైద్రాబాద్ రైల్వేలైను చేపట్టాలి

**విజయవాడ్న,అక్టోబరు 5, ప్రభాతువార్త' :** సికింద్రాబాద్ రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో గురువారం సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు జీఎమ్ కమ్ చైర్మన్ అరుణ్‌కుమార్ జైన్ అధ్యక్షతన జరిగిన దక్షిణ మధ్య రైల్వే 75వ బోర్డు మీటింగ్‌లో బోర్డు మెంబర్ పృద్వీరాజ్ నాయక్ ప్రధానంగా కోదాడ సూర్యాపేట మీదుగా హైదరాబాద్-విజయవాడ లైను గురించి పట్టుబట్టారు. ఈ లైనుకి సంబంధించి కావాల్సిన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను కోరారు. ఈ లైన్ ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రయాణీకులకు మేలు జరుగుతుందని సూచించారు. అలాగే విజయవాడ సికింద్రాబాద్ నుంచి అరుణాచలం (తిరువన్నామలై)కు రెగ్యులర్ రైలు నడపాలని కోరారు. అయ్యప్ప స్వాములు శబరిమలై దర్శన నిమిత్తం రైళ్ళ రద్దీతో ఇబ్బందులకు గురవుతున్నారని వారికోసం అయ్యప్ప సీజన్లో రెగ్యులర్ ప్రత్యేక రైళ్లను నడపాలని బోర్డు దృష్టికి తీసుకెళ్ళారు. తాను ప్రతిపాధించిన అంశాలపైన తగు చర్యలు చేపడతామని బోర్డు జీఎం హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే పోలీస్ కమీషనర్ అరోమా సింగ్ ఠాకూర్, జీఎం అరుణ్‌కుమార్ జైన్, డిప్యూటీ జీఎమ్ ముత్యాలనాయుడు, బోర్డు సభ్యులు ఇతర ఉన్నత రైల్వే అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పృద్వీరాజ్ నాయక్

# సుపరిపాలన దిశగా ప్రభుత్వం కృషి

## - రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 5, ప్రభాతవార్త :** వైఎస్సార్ ఇంటిలిక్యువల్ ఫోరం సి. రాఘవాచారి మీడియా అకాడమీ ఆంధ్రప్రదేశ్ వారిచే ్ర సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరయి అనే కార్యక్రమం స్థానిక సెంట్రల్ బ్యాంక్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మినేని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందించాలనే ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సారధ్యంలో ఎన్నికల మేనిఫెస్టో, నవరత్నాలు అమలులో భాగంగా సంక్షేమ కార్యక్రమాలు చారిత్రాత్మకమని, ప్రజల అవసరతను గుర్తించిన ప్రభుత్వం బాధ్యత నెరిగి కార్యక్రమాలు రూపొందించడం ప్రజల్లో ఎనలేని గుర్తింపును తీసుకు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ ఆకుల వీర్రాజు, కుడిపూడి శైలజ, ముని కుమారి, వంగా గిరిజ కుమారి, షేక్ ఖాదర్, సంసాని నాని, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 23వ రోజు కొనసాగిన టిడిపి దీక్షలు



**అమరావతి, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ, తెదేపా శ్రేణుల ఆందోళనలు 23వ రోజు కొనసాగాయి.. చంద్రబాబును వెంటనే విడుదల కావాలని కోరుకుంటూ విశాఖ తూర్పు నియోజకవర్గంలో మరలా జగన్ లాంటి సైకోకు రాష్ట్రాన్ని అప్పగిస్తే ప్రజలు అడుక్కుని బతకాల్సిందే అని రోడ్డుపై వాహనదారులను భిక్షాటన చేసూనత వినూత్నంగా నిరసనలు తెలిపారు..ఎమ్మిగనూరు నియోజకవరగనంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గోనెగండ్ల గ్రామంలో దశమి సందర్భంగా శ్రీ చింతలముని నల్లారెడ్డిస్వామిని దర్శించుకుని నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుకున్నారు.. టిడిపి, జనసేన నాయకులు 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదోని నియోజకవర్గంలో ఇన్‌చార్జి మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఈడిగ గౌడ కులస్థులు దీక్షలు కూర్చునాననరు. గౌడ కులస్తులు కల్లుముంతలు,ఈత చెట్టు కొమ్మలతో ముంతలకో బాబు కోసం మేము సైతం' అంటూ అక్షరాల రూపంలో రాసుకుని బాబుకు మద్దతుగా వినూత్నంగా నిరసన తెలిపారు.. నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు ఆధ్వరనయంలో పూసపాటిరేగ మండల బర్రెపేట గ్రామం బర్రెపేట సముద్రంలో పడవల మీద నిలబడి టిడిపి నాయకులు నినూత్నంగా నిరసన తెలిపారు.. కొత్తపేట నియోజకరవ్గంలో ఇన్‌చార్జి బండారు సత్యానందరావు ఆధ్వరనయంలో 23వ రోజు రావుపాలెంలో రిలేదీక్షలు చేపట్టారు.. రైతులు కూరగాయలతో,చిరువ్యాపాఉలు పూతరేకులతో ఐ యామ్ విత్ సిబిఎన్' అని చంద్రబాబుకు మద్దతు తెలిపారు.. ఉదయగిరి మండల కన్వీనర్ బయ్యన్న యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.. గిద్దలూరులోని క్లబ్‌రోడ్డులో కొనసాగతున్న రిలే నిరాహారదీక్షలు 23వ రోజుకు చేరుకునానయి. అర్ధవీడు మండలానికి చెందిన తెదేపా శ్రేణులు వినూత్నంగా అర్ధనగ్న ప్రదర్శనతో , నోటికి నల్ల బ్యాడ్జీలను కట్టుకుని మేము సైతం బాబుకోసం' అంటూ జగన్ సర్కార్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.. సంతనూతలపాడు నియోజకవర్గంలో మాజీఎంపిపి వీరయ్య చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు.. చదలవాడలో దీక్ష చేస్తున్న వీరయ్యను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు.. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా వీరయ్య 4 రోజులుగా దీక్ష చేపట్టారు.. అద్దంకి నియోజకవర్గం రావినూతలలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవి సైకిల్ ర్యాలీ చేపట్టారు. రావినూతల నుంచి రాచపూడి వరకు 10 కిలోమీటర్లు మేర సైకిల్ యాత్ర చేపట్టగా భారీగా తెదేపా శ్రేణులు , కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయా నిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చియ్యచౌదరి, బొండా ఉమామహేశ్వరరావు, రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, పీతాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్, పల్లా శ్రీనివాసరావు, బుద్ధా నాగజగదీశ్వరరావు, నెట్టెం రఘురామ్,తెనాలి శ్రావణ్‌కుమార్, జీవి ఆంజనేయులు, ఏలూరి శేషగిరిరావు, బికె పార్థసారధి,. మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహయాదవ్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు, (గణబాబు), నిమ్మకాయల చినరాజప్ప, వేగుళ్ల జోగేశ్వరరావు, నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహనరావు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలా వీరాంజయనేయస్వామి, మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొండ్రుమురళి, గొల్లపల్లి సూర్యారావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్‌బాబు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు, రాష్ట్ర,మండల పార్టీ నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.


# వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను అమ్మాలనేది బిజెపి విధానం సీతారాం ఏచూరి

**విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త** :కంద్రంలోని బిజెపి సర్కారుపై సిపిఎం పారీట అఃల భారత ప్రధానకర్యదర్శి సీతాఆం ఏచూరి విమర్శలు గుప్పించారు. వైజాగ్‌స్టల్‌ప్లాంట్‌ను అమ్మాలనే బిజెపి విధానం. అమ్మదాన్ని ఉపసంహరించే వరకుమేము పోరాడుతాం. గంగవరం పోర్టును ప్రైవేటీరణ చేసారు. మోదీసర్కారు వచ్చినప్పటి నుంచి ప్రైవేటీరణలను చేస్తుంది. రాష్ట్ర విభజన జరుగుతున్న సమయంలోఎపికి ప్రత్యేక హోదా.ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని మేము కోరాం. మాప్రభుత్వం వస్తే... ఐదేళ్లుకాదు, 10ఏళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని నాడు వెంకయ్య నాయుడు అన్నారని వివరించారు.ఏమైందో అందరికి తెల్సు నన్నారు.ప్రైవేట్‌వ్యక్తులకు రునాలుమాఫీ చేసారు. స్టీల్‌ప్లాంట్‌కి ఎందుకు అలా రుణాలను మాఫీ చేయలేదని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ లాభాల బాట పట్టించవచ్చు..కనీ బిజెపి అలా చేయడం లేదు. విశాఖ స్టీల్‌పాలంట్ ఉద్యమానికిమేము సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలకుయజమానులు ప్రలు..పాలకులు, ఉద్యోగస్తులు, యజమానులు ఇబ్బందులు కల్గితే..ఉద్యోగాలుపోతాయని నేటి పాలకులు గుర్తు పెట్టుకోవాలి అన్నారు. మన దేశాన్ని మోదీ తాకట్టుపెడుతున్నారు. దేశంలో ధరలు, నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతున్నాయి.ప్రస్తుతం చెడ్డవారి చేతుల్లో అమృతం ఉంది. దానిని మంచివారు తీసుకోవాలి.చెడ ్డ వారిని గద్దెదించి దేశాన్ని కాపాడుకోవాలి స్టీల్‌ప్లాంట్ అమర వీరులకు జోహర్లు అర్పిస్తునా ్నమన్నారు.

# జర్నలిస్టులపై జరిగిన దాడులకు నిరసనగా

# భాగ్యనగరంలో భారీగా ప్రదర్శన

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** ఢిల్లీలో న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపైన, జర్నలిస్టులపైన పోలీసులు జరిపిన దాడిని ఖండిస్తూ టియూడబ్ల్యూజే, హెచ్‌యుజె ఆధ్వర్యంలో ఆనేక మంది జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నేతలు, మేధావులు, గురువారం నగరంలో భారీగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ప్లకార్డులు చేబూని, మూతికి నల్ల రిబ్బన్‌లు ధరించి పాల్గొన్నారు. ఈ నిరసన ప్రదర్శన బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్ నుంచి ప్రారంభమై లిబర్టి మీదగా ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఐజెయు జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి, రామారావు, కె.శ్రీనివాస్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ జడ్జి బి.చంద్రకుమార్, ప్రొఫెసర్ జి.హరగోపాల్, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ, టియూడబ్ల్యూజె అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేఖర్, విరాహత్‌అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను, అధికార పార్టీ భావజాలాన్ని విమర్శిస్తూ వార్తలు, కథనాలను రాసే వారిని లక్ష్యంగా పెట్టుకుని దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. పోర్టల్ సంస్థలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ళలోకి వెళ్ళి సోదాలు చేయడం, వేధించడం దారుణమన్నారు. పోర్టర్ సంస్థకు చైనా నుంచి పెట్టుబడులు వస్తున్నాయని ప్రభుత్వం ఈ విధంగా దాడులు చేయడం సమంజసం కాదని, పోర్టల్ సంస్థపై విషం కక్కడం న్యాయం కాదన్నారు. ఈ దాడులను సమైక్యంగా ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. అసలు దేశంలో భావ స్వేచ్ఛా ప్రకటనకు, ప్రజాస్వామ్యం రోజురోజుకు దెబ్బతింటుందన్నదన్నారు. ఇందులో భాగంగానే న్యూస్‌క్లిక్ పోర్టల్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రశ్నించి కొందరిని అరెస్టు చేయడం దేశంలోని జర్నలిస్టులకు విస్మయం కలిగిస్తున్నదన్నారు. స్వేచ్ఛను కాపాడుకునేందుకు ఐక్యంగా అందరం ఉద్యమిద్దామన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో వివిధ సంఘాల నేతలు ఎస్.వేణుగోపాల్, ఎన్.నరేందర్‌రెడ్డి, మాజీద్, వి.సంధ్య, సజయ, పశ్యపద్మ తదితరులు పాల్గొన్నారు.




నిరసన ప్రదర్శన చేస్తున్న ప్రముఖ పాత్రికేయులు, ప్రజా సంఘాల నేతలు

# నేడు ఘట్‌కేసర్‌లో బిజెపి నేతల కీలక సమావేశం

## హాజరుకానున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి గెలుపే లక్ష్యంగా కీలక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే గురువారం వేరువేరుగా 14 కమిటీలు ప్రకటించగా, మరోవైపు జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఘట్‌కేసర్‌లో శుక్రవారం కీలక సమావేశం నిర్వహించనున్నారు. దాదాపు 1000 సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఢీ కొట్టేందుకు ఈ కీలక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసిందే. ఇప్పటికే బిజెపి నేతలు పలు సర్వేలు నిర్వహించారు. ఈ సర్వేల ఆధారంగా ముందుకు పోతున్నారు. అందులో భాగంగానే సర్వేల ద్వారా అందించిన సమాచారం మేరకు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించి, ఆ ప్రాంతాలలో కాంగ్రెస్‌ను ఓడించడంతో పాటు బిఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కోవాలని అధిష్టానం భావిస్తుంది. అందులో భాగంగానే ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇప్పటికే రెండు బహిరంగ సభలలో పాల్గొనగా, మరో రెండు సభలకు ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా హోంమంత్రి అమిత్‌షా ఈనెల 10వ తేదిన రాష్ట్రానికి వస్తున్నారు. ఈ ఎన్నికలను ధీటుగా ఎదుర్కొనేందుకు, ఎన్నికల వ్యూహాలపై చర్చించేందుకు శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించ నున్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన పధాధికారుల సమావేశంలో చర్చించిన పలు అంశాలపై శుక్రవారం నిర్వహించే సమావేశంలో ఆమోద ముద్ర వేయనున్నారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఘట్‌కేసర్‌లోని విబిఐటి కళాశాలలో కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి జాతీయ స్థాయి నేతలతో పాటు రాష్ట్రస్థాయి నేతలు సైతం హాజరు అవుతున్నారు. ఏదిఏమైనా రాష్ట్రంలో కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు బిజెపి నేతలు తీవ్ర స్థాయిలో కసరత్తును ప్రారంభించారు.

# సింగరేణి కార్మికులకు రూ.711 కోట్ల దసరా బోనస్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** సింగరేణి కార్మికులకు దసరా సందర్భంగా లాభాల్లో వాటాగా 711.18 కోట్ల రూపాయల మేర బోనస్‌ను సంస్థ యాజమాన్యం ప్రకటించింది. ఈ మేరకు గురువారం సంస్థ ఎండి శ్రీధర్ ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపారు. గత ఏడాది సింగరేణికి 2,222.46 కోట్ల రూపాయలు లాభం వచ్చిందన్నారు. ఆ ఏడాది 46,326 మంది ఉద్యోగులు పనిచేశారని పేర్కొన్నారు. సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయం మేరకు వీరికి లాభంలో 32 శాతం చొప్పున బోనసును ఈ నెల 16వ తేదీన చెల్లించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సగటున ఒక్కో ఉద్యోగికి 1.52 లక్షల రూపాయల మేర బోనస్ అందనుందన్నారు.

# రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు ఐటి శాఖ నోటీసులు

## కొమురవెల్లి, రాజన్న, బాసర ఆలయాలకు తాఖీదులు

## హిందూ సంఘాలు, భక్తుల ఆగ్రహం

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలకు ఐటీ శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ కొమురవెల్లి మల్లికార్జున స్వామి, బాసర సరస్వతి, వేములవాడ రాజన్న దేవాలయాలకు తాఖీదులు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఐటీ శాఖ నోటీసులు జారీ చేసిన జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయం తొలి స్థానంలో ఉంది. కొమురవెల్లి దేవస్థానం రూ.కోట్ల ట్యాక్స్ కట్టాలనీ, సకాలంలో పన్ను కట్టని కారణంగా మరో రూ.3 కోట్లు జరిమానా రూపంలో చెల్లిం చాలని నోటీసులలో పేర్కొన్నారు. ఐటీ రిటర్న్‌ల దాఖలు, 12ఏ రిజిస్ట్రేషన్ గడువు గత నెల 30వ తేదీతో ముగిసింది. ఈ దేవాలయం ఐటీ రిటర్న్ దాఖలు చేయకపోవడంతో పాటు 12ఏ రిజిస్ట్రేషన్ చేయించుకోకపోవడంతో ఈ నోటీసులు జారీ చేశారు. అలాగే, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయానికి కూడా ఐటీ శాఖ నోటీసులు జారీ చేసింది. లెక్క ప్రకారం చెల్లించాల్సిన ఆదాయపు పన్ను కట్టలేదంటూ నోటీసులు జారీ చేయడంతో పాటు వెంటనే సంబంధిత మొత్తాన్ని చెల్లించాలని నోటీసులలో పేర్కొంది. అలాగే, బాసరలోని సరస్వ తి అమ్మవారి ఆలయంతో పాటు ఇంకా పలు దేవాలయాలకు సైతం నోటీసులు అందాయి. కాగా, రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలకు ఐటీ శాఖ నోటీసులు జారీ చేయడం తీవ్ర చర్చ నీయాంశంగా మారింది. ఐటీ శాఖ నోటీసులపై భక్తులు, హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వ్యాపార సంస్థలు, వ్యక్తుల విషయంలో వ్యవహరించినట్లు ఆలయాలపై ఐటీ శాఖ కఠిన వైఖరిని అవలంబించడం సరికాదని పేర్కొంటున్నారు. పన్నులు ఎగ్గొట్టే వ్యాపారులను వదిలిపెట్టి ఆధ్యాత్మిక కేంద్రమైన దేవాలయాలకు పన్ను కట్టాలని నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్ని స్తున్నారు. దేవాలయాలకు ఐటీ శాఖ నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమం జసమనీ, ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని మండిపడుతున్నాయి.



వెంకటస్వామి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి రాష్ట్రష అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ నాయకులు సంజయ్, లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి తదితరులు

# ఆశ్వారావుపేటలో ఉరి వేసుకొని యువ జంట ఆత్మహత్య

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో ఓ యువ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మపేట మండలం నెమలిపేట గ్రామానికి చెందిన రమ్య(21) అశ్వారావుపేట పట్టణంలోని ఓ బట్టల దుకాణంలో పనిచేసేది. అదే షాప్‌లో పనిచేస్తున్న పట్టణంలోని మద్ది రావమ్మగుడి సెంటర్‌కు చెందిన యర్రం కృష్ణ(24)తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. దీంతో వీరు ఇరువురు మూడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుండి స్థానికంగానే జీవిస్తున్నారు. కొంత కాలం తరువాత రమ్య దుకాణంలో మానేసి ఇంటి వద్దే ఉంటుండగా కృష్ణ తాపీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అంత వరకూ బాగానే ఉండగా గత కొంత కాలంగా ఇరువురి మధ్య మనస్పర్థలు రావడంతో గొడవలు జరుగుతున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం. గురువారం భార్యభర్తలు ఇరువురు పట్టణంలో ఓ వైద్యశాలకు వెళ్ళి తిరిగి ఇంటికి వెళ్ళి తలుపులు వేసుకున్నారు. ఎంతకీ తలుపులు తీయక పోవడంతో స్థానికులు తలుపులు పగలగొట్టి లోపల చూశారు. కాగా రమ్య మంచంపై విగత జీవిగా పడి ఉండగా కృష్ణ ఫ్యాన్‌కు వేలాడు తూ మృతిచెంది కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సిఐ కరుణాకర్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# సిఎంకు నైతిక విలువలుంటే రాజీనామా చేయాలి

## సంసారం చేయలేకపోతున్న స్పౌజెస్

## టిఎస్‌పిఎస్‌సిని అంగట్లో అమ్మకానికి పెట్టారు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన చూస్తే తెలంగాణ ఎందుకు వచ్చిందని బాధ అనిపిస్తుందని పాలనను స్తంభింపచేసిన ముఖ్యమంత్రికి నైతికతవుంటే వెంటనే రాజీనామా చేయాలని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ గత 15రోజులుగా కెసిఆర్ చీకట్లోకి వెళ్ళిపోయారని ఎకసెక్కాలు చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అంగట్లో అమ్మకానికి పెట్టిన సరుకుగా మారిందని ఆవేదన చెందారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు ఒకే చోట పనిచేసే అవకాశం కల్పించాలని కొని ఏళ్ళుగా పోట్లాడుతున్నా ముఖ్యమంత్రి ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ భార్యభర్తలు సంసారంచేయలేని దుస్థితికి తీసుకొచ్చారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులతో ఫ్రెండ్లీగా వుంటుందని ఆయన భరోసా నింపారు.నిరుద్యోగ యువత మెగా డిఎస్సీ కోసం రోడ్లు ఎక్కుతున్నా పట్టించుకోవడంలేదు. తెలంగాణ ఉద్యమకాలంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల పాత్ర చాలగొప్పది అలాంటి వారి పట్ల చాలా ఉదాసీ నంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం ఒకలక్షా 90వేల ఖాళీలు ప్రభుత్వ శాఖల్లో ఉండగా వాటిని భర్తీకి చర్యలు చేపట్టలేదు. ప్రభుత్వం ప్రకటించిన 5శాతం ఐఆర్ పునఃసమీక్ష చేయాల్సిన అవసరం వుంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 20శాతం మధ్యంతర భృతి పెంచాలని ఆయన కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగాన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నర్సయ్యగౌడ్, చక్రవర్తి, సురేష్, మనోహార్ తదితరులు

# సిఎం గారూ .. మా సమస్యలపై దృష్టి సారించండి

## తెలంగాణ గెజిటెడ్ పాలిటెక్నిక్ ఆల్ లెక్చరర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** సాంకేతిక విద్యను బోధిస్తున్న తమ సమస్యలపై దృష్టి సారించాలని తెలంగాణ గెజిటెడ్ పాలిటెక్నిక్ ఆల్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిజిపిఎల్ఏ) సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సయ్యగౌడ్, చక్రవర్తిలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో అప్పటి ఉద్యమ నేత నేటి ముఖ్యమంత్రికి అండగా ఉన్న తమపై నిర్లక్ష్యం చేయడం తీవ్ర విచారకరమన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు పాలిటెక్నిక్ విద్యకు ఉన్న ప్రాధాన్యత స్వరాష్ట్రంలో లేకఏపోవడం తమను తీవ్రంగా కలిచివేస్తుందన్నారు. పూర్వ పాలిటెక్నిక్ విద్యార్థి అయిన మంత్రి హరీష్రావుకు ఎన్నిసార్లు తమసమస్యలు విన్నవించినా తమను పట్టించుకోవడం లేదనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 56 కాలేజీల్లో 40వేలమంది విద్యార్థులు ఉంటే కేవలం 1200 మంది లెక్చరర్స్ ఉన్నారని అన్నారు. అలాగే కాలేజీ బిల్డింగ్‌లు, వర్క్‌షాప్‌లు సైతం శిథిలావస్థలో ఉన్నాయన్నారు. అలాగే ఉద్యోగులకు 2021లో వేతన సవరణ చేసినప్పటికీ2016 నుంచి 2021 వరకు రావాల్సిన వేతన బకాయిలు ఇప్పటికి తమ భవిష్యనిధి ఖాతాలో జమ చేయలేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కెసిఆర్ తమ సస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ సురేష్, మురళీ మహనోహార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రాథమిక చికిత్స నుంచి ప్రాణాంతక వ్యాధులకూ వైద్య సేవలు

- మెడికల్ కళాశాలల ఏర్పాటుతో పేద, కూలీల, రైతుల పిల్లలు డాక్టర్లవుతున్నారు: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రాథమిక చికిత్స నుంచి ప్రాణాం తక వ్యాధులకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్సలు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం రూ. 3.50 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ సర్వజన వెయ్యి పడకల వైద్యశాల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో ప్రభుత్వ అసుపత్రిని వంద పడకల నుంచి వెయ్యి పడకల అసుపత్రి స్థాయికి తీసుకరావడం జరిగింద న్నారు. తెలంగాణ సాధించుకోవడం సిఎం కెసిఆర్ కావడంతోనే వెయ్యి పడకల అసుపత్రిని నిర్మించుకున్నా మన్నారు. ప్రతి జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకున్నా మన్నారు. మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకోవడం వలన పేద, కూలీల, రైతుల పిల్లలు డాక్టర్లగా తయారు అవుతున్నారని పేర్కొన్నారు. అసుపత్రిలో సౌకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని గాంధీ, ఉస్మానియా అసుపత్రుల్లో అందే వైద్య సేవలు ఇక్కడ లభిస్తాయన్నారు. 280 మంది వైద్యులు అసుపత్రిలో రాత్రింభవళ్లు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.సిద్దిపేట మెడికల్ కాలేజీలో 175 మంది ప్రతి యేటా అడ్మిషన్లు పొందుతున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి వైద్య విద్యను చదువుతున్నరంటే తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో అర్థమవుతుందన్నారు. గతంలో సిద్దిపేట ప్రాంత వాసులు గాంధీ, ఉస్మానియా అసుపత్రికి వైద్య కోసం వెళ్లే వారని నేడు వైద్య సేవలు ఇక్కడే అందుతాయన్నారు. క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి సైతం శంకు స్థాపన చేసుకోవడం జరిగిందని క్యాన్సర్ చికిత్స కూడా ఇక్కడే అందించడం జరుగుతుందన్నారు. అసుపత్రిలో 40 పడకల డయాలసిస్ బెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 15 అత్యాధునిక అపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశామన్నారు. 100 ఐసీయూ పడకలతో సేవలు అందించనున్నట్లు తెలిపారు. రూ.23 కోట్లఓ 50 పకడల సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. ప్రతి యేటా 62 మంది పీజీ విద్యార్థులు చదివే అవకాశం ఉందన్నారు. ఇక నుంచి స్టాఫ్ నర్సుల పేరును మారుస్తూ నర్సింగ్ డాక్టర్‌గా పిలుస్తే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సిద్దిపేట ప్రాంతంలో సిఎం కెసిఆర్ కరువు అనే మాట లేకుండా చేశారని తెలిపారు. సిద్దిపేటలో వెయ్యి పడకల అసుపత్రిని ఏర్పాటు చేయడంతో నా జన్మధైన్యమైందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎండి చంద్రశేఖర్‌రెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ విమలథామస్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, ప్రజాప్రతినిధులు, అధికారులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



గురువారం సిద్దిపేటలో వెయ్యి పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

# హకీంపేటలో టిఎస్ఆర్టీసి ఐటిఐ కొత్త కళాశాల

- అనుమతి ఇచ్చిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్
- నిరుద్యోగ యువతకు బంగారు భవిష్యత్ అందించడమే లక్ష్యం : సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులకు శుభవార్త. హైదరాబాద్ శివారు హకీంపేటలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఐటీఐ కొత్త కళాశాలకు డైరెక్టరేట్ ఆఫ్ ట్రైనింగ్ (డీజీటీ) తాజాగా అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం నుంచే కళాశాలను ప్రారంభించాలని సంస్థ నిర్ణయించింది. 10వ తరగతి విద్యార్హతతో మోటార్ మెకానికల్ వెహికిల్, మెకానిక్ డీజిల్ ట్రేడ్‌లలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 8వ తేదీలోగా ఐటిఐ.తెలంగాణ.విఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం విద్యార్థులకు ఈనెల 9న వాక్ ఇన్ అడ్మిషన్స్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ మాట్లాడుతూ తక్కువ వ్యవధిలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వరంగల్, హకీంపేటలో ఐటీఐ కళాశాలను టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిందనీ, గత విద్యా సంవత్సరం నుంచే వరంగల్ ఐటీఐ కళాశాలను సంస్థ ప్రారంభించిందన్నారు. తాజాగా, హకీంపేట ఐటీఐ కళాశాలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ అనుమతి ఇవ్వడంతో ఆ కళాశాలలో ఈ ఏడాది నుంచి మోటార్ మోకానిక్ వెహికిల్, మెకానిక్ డీజిల్ ట్రేడ్‌లలో ప్రవేశాలు జరుగుతున్నాయి. ఈ కొత్త కళాశాలలో నిపుణులైన అధ్యాపకులతో పాటు అపార అనుభవం కలిగిన ఆర్టీసీ అధికారులచే సంస్థ తరగతులను నిర్వహిస్తుందన్నారు. ఈ ట్రేడ్‌లలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కోరుకున్న టీఎస్ఆర్టీసీ డిపోల్లో అప్రెంటిసిష్ సౌకర్యాన్ని కల్పిస్తారనీ, నిరుద్యోగ యువతకు చక్కటి శిక్షణ, బంగారు భవిష్యత్‌ను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు పూర్తి సమాచారం కోసం 9100664452 నంబరులో సంప్రదించాలని సజ్జన్నార్ సూచించారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏను సంతోష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 5000 కోట్ల రూపాయలతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా జగిత్యాల జిల్లా రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మేడిపల్లి మండల కేంద్రంలో రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రెడ్డి కులస్తులు భారీగా తరలివచ్చారు.గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా పేద రెడ్డి విద్యార్థులకు 25 లక్షల విదేశి విద్యా సహాయనిధిని అందించాలని,50 సంవత్సరాల నిండిన ప్రతి రైతుకు 5 వేల చొప్పున పించన్ ఇవ్వాలని,ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని,పంటలను నష్టపరుస్తున్న కోతుల సంఖ్యను తగ్గించడానికి కోతులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాలని,నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఓసి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని,ప్రతిరైతుకు ప్రభుత్వ ఉద్యోగులవలే 5 లక్షల రూపాయల హెల్త్ కార్డు అందించాలని, ధాన్యపు కొనుగోళ్లలో ఎలాంటి కోతలు విధించకుండా ప్రభుత్వ మద్దతు ధరతో పంటలను కొనుగోలు చేయాలని,పసుపు పంటకు 15 వేల మద్దతు ధరను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకవేళ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు ఆలస్యం చేస్తే అన్ని మండల కేంద్రాలలో ఎక్కడికక్కడ ధర్నాలు నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేస్తామని ప్రభుత్వాలను రెడ్డి కులస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి, ఆల్పోర్స్ విద్యాసంస్థల అధినేత నరేంధర్‌రెడ్డి,ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ,అన్నడి మనోహార్‌రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నేరెళ్ల భూమారెడ్డి, ఎల్లాల రాజేందర్‌రెడ్డి తదితర రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# అక్రమాల బిఆర్ఎస్‌ను పాతరేద్దాం

## టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు



గురువారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** ప్రజావ్యతిరేక విధానాలతో అవినీతి అక్రమాలతో పాలన సాగిస్తున్న బిఆర్ఎస్‌ను పాతరేసేందుకు మహిళా కాంగ్రెస్ నాయకుల కొంగునడుంకు చుట్టుకొని ఎన్నికల సమరంలో పాల్గొనాలని టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావ్ పిలుపు నిచ్చారు. గురువారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాలుగు జిల్లాల అధ్యక్షురాళ్ళ సమావేశానికి సునీతారావ్ ఆధ్వర్యంలో జరిగింది.హైదరాబాద్, ఖైరతాబాద్, సికిందరాబాద్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాలను సోనియాగాంధీ రాహుల్ గాంధీ లాంఛనంగా ప్రకటించారని ఈ విషయం ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె కోరారు.

కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రభుత్వ రంగసంస్థలు మనుగడ కొనసాగిస్తుందని ఇతర పార్టీలు ప్రైవేటీకరణకు మార్గాలు వేసి ప్రభుత్వరంగసంస్థలను విక్రయించి నీకింతా నాకింతా అంటు పంచుకుం టారని అందుకే కాంగ్రెస్‌ను గెలింపించుకోవాలని కోరారు. బిఆర్ఎస్ ఈ ఎన్నికలలో గెలిచేందుకు అనేక మోసాలతో కుట్రలు చేస్తుందని ప్రజలను అప్రమత్తంగా వుంచాలని ఆమె కోరారు. గత తొమ్మిదేళ్ళుగా తెలంగాణలో ఆశించిన అభివృద్ధి జరుగలేదని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ముష్టి ఐదు శాతం ఐఆర్ ఇవ్వడం ప్రభుత్వ ఉద్యోగులు చేపట్టిన తెలంగాణ ఉద్యమాన్ని అవమానపరచడమే అని ఆమె అన్నారు. మహిళా టీచర్లు ఎన్నో ఏళ్ళుగా అనే ఇబ్బందులు పడుతున్నారని వాటిని కాంగ్రెస్ మానవత దృక్పథంతో పరిష్కరమార్గాలు చూపుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ దంపతులు ఒకే చోట బదిలీ చేయాలని కోరుతున్నా ఈప్రభుత్వం వారి మొల ఆలకించడంలేదని మహిళా కాంగ్రెస్ వారికి అండగా వుంటూ పోరాటం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మహిళలకు అన్ని రంగాల వారికి సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆమె తెలిపారు.

# ఘనంగా వెంకటస్వామి 94వ జయంతి వేడుకలు

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** కేంద్ర మాజీమంత్రి జి. వెంకటస్వామి (కాకా) 94వ జయంతి వేడుకలు గురువారం ట్యాంక్‌బండ్ వద్ద గల ఆయన విగ్రహం ఎదుట ఘనంగా జరిగాయి. ఆయన విగ్రహానికి, చిత్ర పటానికి కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యుడు జి.వివేక్ వెంకటస్వామి, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వెంకటస్వామి పేదప్రజలకు విశేషమైన సేవలు అందించారని, కార్మికుల సంక్షేమం, హక్కులు, రక్షణ కోసం అనేక చట్టాలను తీసుకువచ్చారని గుర్తు చేశారు.

# ప్రభుత్వం 15 శాతం ఐఆర్‌ను ప్రకటించాలి

## గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు 5శాతం ఐఆర్ ప్రకటించడం పట్ల తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తమ విచారాన్ని వ్యక్తం చేసింది. ఈమేరకు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్‌లు ఓప్రకటన విడుదల చేశారు. పిఆర్‌సి నియామకం స్వాగతించే విషయమే అయినప్పటికీ అందరూ ఊహించినదానికంటే అతితక్కువ శాతం ఐఆర్ ప్రకటించడం సమంజసం కాదన్నారు. పైగా పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలు, ఇహెచ్ఎస్ ప్రకటించకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్ దీన్ని పున:పరిశీలించి 15శాతం ఐఆర్ ప్రకటించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న హవాలా సొమ్ము స్వాధీనం

**హైదరాబాద్ (గోషామహల్), అక్టోబరు 5 ప్రభాతవార్త:** హవాలా పద్ధతిలో డబ్బులు అక్ర మంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను షాహినాయత్‌గంజ్ పోలీసులు నాకా బంధీలో పట్టుకున్నారు. గురువారం షాహినాయత్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్, ఈస్ట్ డిసిపి కిరణ్‌ఖారే, గోషామహల్ ఏసిపి వెంకట్ రెడ్డిలతో కలిసి నగర అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా పురానాపూల్ చౌరస్తా వద్ద పోలీసులు నాకా బంది నిర్వహిస్తున్నారు. అదే సమయంలో ఆత్తాపూర్ ప్రాంతానికి చెందిన బాలేశ్వర్‌గిరి కుమారుడు రోహిత్‌గిరి (28) ద్విచక్రవాహనంలో నగదు పెట్టుకుని వెళ్తున్నాడు. పోలీసులకు అనుమానం వచ్చి ద్విచక్రవాహనంపై ఉన్న రోహిత్‌గిరి నిలిపి సోదాలు చేయగా అందులో సుమారు 18లక్షల రూపాయలు దొరికాయి.దీంతో అదుపులోకి ప్రశ్నించగా తాను కమీషన్ ఏజెంట్ అని, అసలు సూత్రదారి ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన అమీదుల్లా(45) అని చెప్పడంతో పోలీసులు అతని ఇంటిపై సోదాలు చేయగా అతని వద్ద 17లక్షల 50వేల రూపాయల నగదు దొరికింది. దీంతో పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. సుమారు 35లక్షల 50వేలన నగదుకు ఎలాంటి దస్తావేదులు చూపించకపోవడంతో నగదును న్యాయస్థానంలో డిపాజిట్ చేయనున్నట్లు వివరించారు.

రానున్న ఎన్నికల నేపథ్యంలో హవాలా రాకెట్ ముఠాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.వ్యాపారులు ఎవరైనా తమ వ్యాపారాలకు చెందిన నగదుతోపాటు సంబంధించిన దస్తావేదులు తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఎన్.రవీందర్, ఎస్ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్

# ప్రముఖ సినీనటుడు, సంగీతదర్శకుడు ఎస్.వి.కృష్ణారెడ్డికి జీవితసాఫల్య పురస్కారం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 5, ప్రభాతవార్త :** ప్రముఖ సాంస్కృతిక కళాసంస్థ కాకినాడ మ్యూజికల్ గ్రూప్ హైదరాబాద్ ఆధ్వర్యం లో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన ప్రముఖ సినీ నటుడు సంగీత దర్శకుడు ఎస్.వి. కృష్ణారెడ్డికి జీవిత సాఫల్య పురస్కారం ఈ నెల 9 సోమవారం కాకినాడ సూర్యకళా మందిరం లో సాయంత్రం 5గంటలకు జరిగే ప్రత్యేక కార్యక్ర మంలో ప్రముఖ అతిథుల చేతులమీదుగా ఘనంగా స్కరించి ప్రదానం చేయ నున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు జి.ఎస్.జె.కుమార్, కార్యదర్శి రవికుమారిలు హైదరా బాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రకటించారు.

సభకు ముందు ప్రముఖ వర్ధమాన గాయకులచే సినీ సంగీత సుస్వారాలు శీర్షికన అలనాటి ఆణిముత్యాల్లాంటి సినీగీతాలను సుమధురంగా ఆలపించి వీనుల విందు చేయనున్నట్లు పేర్కొంటూ అధికసంఖ్యలో సినీ సంగీతప్రియులు, ఎస్.వి.కృష్ణారెడ్డి అభిమానులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాలను ఆస్వాదించి విజయవంతం చేయాలని వారు కోరారు.



జీవితసాఫల్య పురస్కార స్వీకర్త ఎస్.వి.కృష్ణారెడ్డి



# ముత్యమంత పసుపు చాలు !

**మూడు పదులు దాటకుండానే ముఖంపై ముడతలా? మచ్చలూ, కళ్లకింద నల్లటి వలయాలు ఇబ్బంది పెడుతున్నాయా? ఇందుకు వాతావరణ కాలుష్యం, ఆధునిక జీవనశైలి వంటివెన్నో కారణాలు. ఈ సమస్యలను తగ్గించడానికి ఈ సహజ చిట్కాలు కొంత ఉపయోగపడతాయి.**

- పసుపులో యాంటీఆక్సిడెంట్ యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువ. దీన్ని తేనె. గంధం పొడి. పెరుగు వంటి వాటితో కలిపి చర్మంపై మరింత సమర్ధవంతంగా పనిచేసేలా చేయచ్చు. రెండు చెంచాల గంధం పొడికి కొన్ని పాలు కలిపి పేస్టులా చేసుకోవాలి. దాన్ని ముఖానికి రాసి అరనిచ్చి గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే సరి. క్రమంగా మచ్చలు తొలగిపోతాయి.
- బయట ఎక్కువ తిరిగితే ముఖానికి ట్యాన్ పట్టడం సహజం. పావు చెంచా పసుపులో చెంచా చొప్పున గులాబీ పొడి పెసర పిండి కలపాలి. దీన్ని రోజ్ వాటర్‌తో పేస్ట్‌లా కలిపి ముఖానికి రాసి మృదువుగా రుద్దాలి. ఇలా పదిహేను నిమిషాలు చేసి ఆపై ఆరనిచ్చి కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే సమస్య దూరమవుతుంది. చర్మఛాయ మెరుగుపడుతుంది.
- చెంచా పసుపు తీసుకుని పావుకప్పు బొప్పాయి గుజ్జులో కలపాలి. ఇందులో చెంచా చొప్పున సెనగపిండి నిమ్మరసం కూడా చేర్చి పేస్టులా చేయాలి. దీన్ని, ముఖం మెడకు మాస్క్‌గా వేసుకుంటే సరి. చర్మం మృదువుగా మారుతుంది. తరచూ ఇలా చేస్తుంటే ముడతలు కనుమరుగవుతాయి. ❑

# అరుదైన ప్రపంచ రికార్డు !

ఆరేళ్ల వయసులో పిల్లలందరూ ఆడుకుంటుంటే.. తను మాత్రం పుస్తకాలను చదువుతూ కూర్చునేది. తరగతి గదిలో టీచర్ చెప్పేపాఠాలు వినడం కంటే.. ప్రయోగాత్మకంగా సబ్జెక్టును నేర్చుకోవడానికే మక్కువ చూపేది. ఈ లక్షణాలే 16 ఏళ్ల మహ్నూర్ చీమాకు ప్రపంచ రికార్డు తెచ్చిపెట్టాయి. యుకె, యూరోపియన్ యూనియన్‌లలో ప్రతిష్టాత్మకంగా భావించే 'జనరల్ సర్టిఫికెట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (జిసిఎస్ఇ) విద్యార్హతలో భాగంగా.. అత్యధికంగా 34 సబ్జెక్టుల్లో టాపర్‌గా నిలిచింది మహ్నూర్. ఇప్పటివరకు ఇన్ని సబ్జెక్టుల్ని ఎంచుకున్నా.. అన్నింట్లోనూ ఎ గ్రేడ్‌తో పాసైన వారు లేరు. అలాంటిది ఎంచుకున్న ప్రతి సబ్జెక్ట్‌లోనూ ఎ గ్రేడ్‌తో టాపర్‌గా నిలిచి.. అరుదైన రికార్డు నమోదు చేసిన మహ్నూర్‌కు.. ఇదంతా ఎలా సాధ్యమైందో తెలుసుకుందాం...

**అసలేంటీ జిసిఎస్ఇ ? ....** జనరల్ సర్టిఫికెట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (జిసిఎస్ఇ) అనేది యుకె. యురోపియన్ యూనియన్‌లలో ప్రతిష్టాత్మకంగా భావించే విద్యార్హత. ఈ సర్టిఫికెట్‌కు అక్కడి స్కూళ్లు, కళాశాలలు. కార్పొరేట్ సంస్థలు అత్యధిక ప్రాధాన్యమిస్తాయి. పాఠశాల విద్యాభ్యాసం పూర్తిచేసి.. ఉన్నత విద్యను అభ్యసించాలంటే ప్రతి విద్యార్థికి ఈ సర్టిఫికెట్ అవసరం. ఇందులో భాగంగా.. 60కి పైగా సబ్జెక్టులు, వృత్తిపరమైన సబ్జెక్టులు అందుబాటులో ఉంటాయి. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చేరాలంటే విద్యార్థి కనీసం ఐదు జిసిఎస్ఇ సబ్జెక్టుల్లో పాసై ఉండాలి. ఇలా విద్యార్థి ఉన్నత భవిష్యత్తు. విద్యా కెరీర్ అవకాశాలనడు అందిపుచ్చుకునే క్రమంలో కీలకంగా మారే ఈ విద్యార్హతను పొందడానికి 14–16 ఏళ్ల మధ్య వయసున్న విద్యార్థులు అర్హులు. ఈ క్రమంలో వాళ్ల కెరీర్ ఆసక్తుల్ని బట్టి నచ్చిన సబ్జెక్టుల్ని ఎంచుకొని.. స్కూల్లోనే సంబంధిత కోర్సు పూర్తి చేసి పరీక్ష రాయాల్సి ఉంటుంది. అది కూడా రాత పరీక్ష లైవ్ ప్రాజెక్టులు చేయడం ఫీల్డ్ వర్క్, ఆర్ట్ వర్క్, ప్రయోగాత్మక పరిశోధనాత్మక పద్ధతులు.. ఇలా వివిధ కోణాల్లో వారు కనబరిచిన నైపుణ్యాల్ని బట్టి పరీక్ష ఫలితాల్ని 'ఎ' నుంచి 'సి' గ్రేడ్లుగా నిర్ణయిస్తారు. ఈ విద్యార్హతలో భాగంగా.. 34 సబ్జెక్టుల్ని ఎంచుకొని.. అన్నింట్లోనూ 'ఎ' గ్రేడ్‌తో టాపర్‌గా నిలిచిన ఏకైక విద్యార్థిగా ఇటీవలే ఘనత సాధించింది మహ్నూర్.

**అలా నేర్చుకోవడమంటే ఇష్టం ...** పాకిస్థాన్ లాహోర్‌లో పుట్టింది మహ్నూర్ ఆమె తండ్రి న్యాయవాది. తల్లి కూడా ఉన్నత విద్యావంతురాలు. మహ్నూర్‌కు ఓ చెల్లి. తమ్ముడు ఉన్నారు. 2016లో తన 9వ ఏట లాహోర్ నుంచి యుకె వచ్చి స్థిరపడింది. మహ్నూర్ కుటుంబం. వెస్ట్ లండన్‌లోని లాంగ్లీ గ్రామర్ స్కూల్లో చేరిన ఆమెకు చిన్న వయసు నుంచే చదువు. పుస్తకాలంటే మక్కువ. గ్రాహ్య శక్తి ఎక్కువ. అలాగని గంటల తరబడి పుస్తకాలకే పరిమితం కాకుండా.. ప్రయోగాత్మకంగా, పరిశోధనాత్మకంగా సబ్జెక్టును నేర్చుకోవడానికి ఇష్టపడేది మహ్నూర్. 'నా ఆరేళ్ల వయసులో తోటి విద్యార్థులందరూ ఆడుకుంటుంటే. నేను మాత్రం హ్యారీపోటర్ పుస్తకం చదువుతూ కూర్చునేదాన్ని. ఇక యుకె వచ్చిన మొదట్లో టీచర్ ఇచ్చిన హోమ్‌వర్క్‌తోనే సమయం సరిపోయేది. నిజానికి ఇలా హోమ్‌వర్క్ పేరుతో గంటల తరబడి పుస్తకాలకే పరిమితమవడం. టీచరున్న చెప్పే పాఠాలతోనే సబ్జెక్టునడు పెంచుకోవడం నాకు నచ్చేది కాదు. ఎక్కువగా ప్రయోగాత్మకంగా, పరిశోధనాత్మకంగా సబ్జెక్టును నేర్చుకోవడానికి ఆసక్తి చూపేదాన్ని. అలా అన్ని సబ్జెక్టుల్లో పట్టు పెంచుకుంటూ ముందుకు సాగాను. అప్పటికీ రోజుకు ఐదు గంటలే చదువుకున్నా. మిగతా సమయమంతా సొంతంగా సమాచారం సేకరించి, క్రియేటివ్‌గా ఆలోచించి నేర్చుకోవడానికే ప్రాధాన్యమిస్తున్నా.. అంటోన్న ఈ బ్రిటియంట్ గర్ల్ 161 ఐక్యూతో.. తెలివితేటల్లో ఐన్‌స్టీన్ (160)నే అధిగమించింది.





**34 సబ్జెక్టుల్లో టాపర్ ... !** గతేడాది తాను 9వ తరగతిలో ఉన్నప్పట్నుంచే జిసిఎస్ఇ సర్టిఫికెట్‌పై దృష్టి పెట్టిన మహ్నూర్.. అప్పుడు 17 సబ్జెక్టుల్లో 'ఎ' గ్రేడ్ సాధించి.. టాపర్‌గా నిలిచింది. ఇక ఇటీవలే మరో 17 సబ్జెక్టుల్లో 'ఎ' గ్రేడ్‌తో తనకెదురలేదనిపించింది. తద్వారా జిసిఎస్ఇ విద్యార్హతలో భాగంగా.. మొత్తంగా 34 సబ్జెక్టుల్లో 'ఎ' గ్రేడ్ సాధించిన ఏకైక విద్యార్థినిగా ప్రపంచ రికార్డు తన పేరిట లిఖించుకుంది మహ్నూర్. ఈ క్రమంలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్, ఎకనావమిక్స్, సోషియాలజీ, ఆస్ట్రానమీ, సైకాలజీ. చరిత్ర ఆంగ్ల సాహిత్యంతో పాటు లాటిన్, జర్మన్, ఫ్రెంచ్.. వంటి భాషా సబ్జెక్టులు : డ్రామా–ఆర్ట్స్.. వంటి ఒకేషనల్ సబ్జెకక్టులు.. ఇలా మొత్తంగా 34 సబ్జెక్టుల్ని ఎంచుకుందీ టీనేజర్. ఇక వీటన్నింటిలో ఆంగ్ల సాహిత్యం, సైన్స్ తన ఫేవరెట్ సబ్జెక్టులుగా చెప్పే మహ్నూర్.. ఇంగ్లీష్ ఉర్దూ, పంజాబీ భాషల్ని అనర్గళంగా మాట్లాడగలదట. ఫ్రెంచ్, జర్మన్.. ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నానని చెబుతోంది బ్రిలియంట్ గర్ల్. ❑

# అపరిచిత కాల్స్ వేధిస్తుంటే..

**దేశంలో ప్రతి 10 మందిలో 8 మంది మహిళలకు అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయని. అందులో 9 శాతం మందిని నిత్యం ఇలాంటి కాల్స్ వేదిస్తుంటే. 52 శాతం మందికి వారానికోసారైనా ఇలాంటి కాల్స్ వస్తున్నట్లు తేలింది.**

◆ 76 శాతం మంది మహిళలు ఇలాంటి ఫోన్ కాల్స్ రూపంలో అజ్ఞాత వ్యక్తుల నుంచి లైంగిక వేధింపుల్ని ఎదుర్కొంటుంటే. ఇలా కాల్ చేసే వారిలో నాలుగు శాతం మంది మహిళలకు పరిచయస్తులే కావడం గమనార్హం. ఇలాంటి కేసులు ఎక్కువగా ఢిల్లీ, కోలకతా, చెన్నై, పుణేల్లోనే నమోదవుతున్నాయట.

◆ ఇక ఇలాంటి అపరిచిత కాల్స్‌పై సదరు మొబైల్ ఆపరేటర్‌కు ఫిర్యాదు చేయడానికే చాలామంది



మహిళలు మొగ్గు చూపుతున్నారట. అలాగే 85 శాతం మంది ఆయా ఫోన్ నంబర్లు బ్లాక్ చేస్తున్నారని, తమకు న్యాయం జరగదన్న ఉద్దేశంతో కేవలం 12 శాతం మందే పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు సర్వేలో వెల్లడైంది.

**ఇలా చేస్తే ఇబ్బంది ఉండదు....** ఈ రోజుల్లో కెరీర్, వ్యక్తిగత పనులు నిత్యం అత్యవసర కాల్స్ మాట్లాడడానికే చాలామందికి తీరిక దొరకట్లేదు. అలాంటిది ఈ అనవసర కాల్స్ వల్ల సమయమూ వృథా అవడంతో పాటు తమ వ్యక్తిగత గోప్యతకు కూడా భంగం వాటిల్లు తోందని మహిళలు వాపోతున్నారు. అయితే ఒకట్రెండుసార్లు తెలియక ఇలాంటి చేదు అనుభవాలు ఎదురైనా.. ఆపై జాగ్రత్తపడాలంటే కొన్ని చిట్కాలు పాటించడం మంచిదంటున్నారు నిపుణులు. వ్యక్తిగత మొబైల్ నంబర్లను గోప్యంగా ఉంచుకోవాలి. మీకు నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాటిని షేర్ చేయడం మంచిది. ◆ ఈ మధ్య కొన్ని వెబ్‌సైట్‌లో సమాచారం చూడాలన్నా, తెలుసుకోవాలన్నా ముందు మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాల్సి వస్తోంది. అలాంటప్పుడు గబగబా మీ నంబర్ అందులో పొందుపరచకుండా.. ముందు సదరు వెబ్‌సైట్ ప్రామాణికమైందేనా అన్న విషయం తెలుసుకోవాలి. ఇందుకోసం ఆయా సంస్థలకు ఫోన్ చేయచ్చు. లేదంటే మీకు తెలిసినవారి ద్వారానైనా ఈ విషయం అడిగి తెలుసుకోవచ్చు. ◆ కొంతమంది ఫోన్ నంబర్‌ను లాగిన్ ఐడి, పాస్‌వర్డ్‌గా పెట్టుకుంటారు. దీనివల్ల కూడా మీ నంబర్ హ్యాకయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తపడాలి. ◆ కొంతమంది కొన్ని వెబ్‌సైట్ల నుంచి తమకు కావాల్సిన సమాచారన్ని లేదంటే సినిమాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి తమ ఫోన్ నంబర్లను ఎంటర్ చేస్తుంటారు. దీనివల్ల మీకు తెలియకుండానే మీ ఫోన్ నంబర్ వారి చేతుల్లోకి వెళ్లిపోతుంది. అది ప్రామాణికమైన వెబ్‌సైట్ అయితే సరే.. లేదంటే ఏదో ఒక సమయంలో వాళ్ల నుంచి మీకు వేధింపులు తప్పవు.◆ అపరిచిత కాల్స్, మార్కెటింగ్ కంపెనీల నుంచి అనవసర కాల్స్, సందేశాలు రాకుండా అడ్డుకోవాలంటే.. ముందు మీరు 'నేషనల్ డూ నాట్ కాల్ రిజిస్ట్రారీ'లో మీ మొబైల్ నంబర్‌ను నమోదు చేసుకోవాలి. ◆ మొబైల్‌కు వచ్చిన అపరిచిత సందేశాల్ని, వెబ్‌సైట్ లింక్స్‌ని ఆతృతతో ఓపెన్ చేసి చూడడం అస్సలు కరక్ట్ కాదు. దీనివల్ల మీ నంబర్ హ్యాకయ్యే ప్రమాదం ఎక్కువ. ◆ కొంతమందికి తరుచు ఒకే నంబర్ నుంచి అపరిచిత కాల్స్, సందేశాలు రావడం.. వంటివి జరుగుతుంటాయి. ఇలాంటప్పుడు ఆ నంబర్‌ను బ్లాక్ చేయాలనుకుంటే.. కాల్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి బ్లాక్ చేయచ్చు.


◆ అపరిచిత కాల్స్‌కి స్పందించకుండా ఉండాలంటే..కొన్ని కాలర్ ఐడెంటిఫికేషన్ యాప్స్ ఇందుకు ఉపయోగపడతాయి.

◆ అపరిచిత వ్యక్తులు పదే పదే ఫోన్ చేసి వేధిస్తున్నట్లయితే వాళ్ల మాటలు రికార్డ్ చేసుకోవడానికి కొన్ని ఫోన్లలో ఆటోమేటిక్‌గా వాయిస్ రికార్డ్ ఆప్షన్ ఉంటుంది. ఒకవేళ లేకపోయినా.. కాల్ రికార్డింగ్ యాప్స్‌ని ఇన్‌స్టాల్ చేసుకున్నాసరిపోతుంది. ఈ ఆధారంతో మీరు వాళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేయచ్చు. ❑

# పతిభక్తి



భానుమతికి పతి భక్తి, దైవ భక్తి రెండూ ఎక్కువే. అయితే పతి భక్తి అంటే ఆమెకు అపార ప్రేమ. ఆమె రారాజు దుర్యోధనుని భార్య. భర్త మాటకు ఏనాడు ఎదురు చెప్పని వనిత. భర్త చేసే చెడు పనులను కూడా వేలెత్తి చూపలేదు. ద్రైపది వస్త్రాపహారణంలో కూడా ఆమె దుర్యోధనుని కించిత్ మాట కూడా అనలేదు. అన్ని విధాలా భర్త ఏది చేసినా అధి సరైనదేనని భావించిన మహిళ. అయితే ద్రైపది, భానుమతి పట్ల అనురాగం ఉన్నా అది కలిసినంత వరకే భానుమతికి ఎక్కువ చనువు ఉండేది కర్ణునితోనే. కర్ణ, భానుమతిలను ఏనాడు దుర్యోధనుడు అనుమానించ లేదు. అలా అని ఇద్దరూ ఏ తప్పు చేయలేదు. మిత్రుడి భార్యను తోబుట్టువుగానే చూశాడు. భానుమతి కూడా కర్ణుడిని సోదరుడుగానే భావించింది. ఈ విషయం దుర్యోధనునికి తెలుసు. అందుకని వారిద్దరూ ఏమి మాట్లాడుకున్నా, ఏమి చెప్పుకున్నా దొంగచాటుగా వినలేదు. ఊడలేదు. కర్ణుడు అంటే అంత ఇష్టం దుర్యోధనునికి భానుమతికి కూడా కర్ణుడికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించింది. యుద్ధంలో దుర్యోధనుడికి విజయం తెచ్చి పెడతాడాని ఓ బలమైన నమ్మకం ఉండేది భానుమతికి. కర్ణుడు మరణించినప్పుడు ఎక్కువగా బాధపడింది భానుమతియే. కథన రంగంలో తొడలు విరిగి పడిపోయిన దుర్యోధనుని చూసి ఆమె ఏమి ఆనలేదు. స్వామి అని తలను బడిలో ఉంచుకుని దీనంగా చూసింది. ఆదే చివరి చూపు అప్పుడే దుర్యోధనుడు ఆమె ఒడిలోనే కన్నుమూశాడు. భానుమతి కూడా ఆ క్షణమే తనువు దాలించిందని అంటారు. ఇది ఎంత వరకు సత్యమో తెలియదు కాని కురుక్షేత్ర సమరం తర్వాత భానుమతి ఊసే లేదు. ఆమె ఆధ్యాత్మిక చింతనలో ఎక్కువ కాలం గడిపి దైవ సన్నిధి చేరింది అని ఓ వాదన. ఏమైనా ఆమె ఆధ్యాత్మికత ఎన్నదగినంది. ❑



ఆధ్యాత్మికం

# ముల్లంగి కోఫ్తా

**కావలసినవి :** ముల్లంగి–అర కెజి, కొబ్బరి తురుము – ఒక టేబుల్ స్పూను, పల్లీలు – అర టేబుల్ స్పూను, వేయించిన సెనగపిండి – 2 టేబుల్ స్పూన్లు, గరం మసాలా–ఒక టేబుల్ స్పూను, ఎండుమిర్చి – 2, పచ్చిమిర్చి – 1, ఉల్లిపాయ–1, కొత్తిమీర–ఒక టేబుల్ స్పూను, ఉప్పు–తగినంత, నూనె–డీప్ ఫ్రైకి తగినంత.

**గ్రేవి కోసం :** ఎండుమిర్చి–4, వెల్లుల్లి ముద్ద – ఒక టీ స్పూను, ధనియాల పొడి – ఒక టీ స్పూను, పసుపు – అర టీ స్పూన్లు, ఉల్లి తరుగు – ఒక కప్పు, ఉల్లి ముద్ద–ఒక టేబుల్ స్పూను, నూనె – 100 మి.లీ. పెరుగు– అరకప్పు, గరం మసాలా – ఒక టీస్పూను, ఏలకులు – 4.



**తయారీ :**
- ముల్లంగిని చిన్న చిన్న ముక్కలుగా తరిగి ఒక పాత్రలో వేసి, తగినన్ని నీళ్లుజతచేసి స్టౌ మీద ఉంచి, ఉడికించి, దింపేయాలి.
- నీరంతా ఒంపేసి, ముల్లంగి ముక్కలు మిక్సీలో వేసి మెత్తగా చేయాలి.
- ఒక పాత్రలో కొబ్బరి తురుము, పల్లీలు, సెనగ పిండి, గరం మసాలా, ఎండు మిర్చి వేసి బాగా కలపాలి.
- పచ్చి మిర్చి తరుగు, ఉల్లి తరుగు, కొత్తిమీర జతచేసి మరోమారు కలపాలి.
- ఉప్పు, ముల్లంగి ముద్ద జత చేసి బాగా కలియబెట్టాలి.
- స్టౌ మీద బాణలిలో నూనెకాగాక, ఈ పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసి నూనెలో వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి.

**గ్రేవీ తయారీ :-** మిక్సీలో ఎండు మిర్చి, ఉప్పు, వెల్లుల్లి, కొత్తిమీర, పసుపు వేసి మెత్తగా చేసి, స్టౌ మీద బాణలిలో కొద్దిగా నూనె కాగాక ఈ ముద్దను వేసి వేయించాలి.

- ఉల్లి తరుగు, ఉల్లి ముద్ద జతచేసి మరోమారు వేయించాలి.
- పెరుగు, గరం మసాలా, ఏలకులు, అల్లం తురుము ఒకదాని తరవాత ఒకటి వేస్తూ వేయించాలి.
- అర కప్పు నీళ్లు పోసి, మంట బాగా తగ్గించి, రెండు మూడు నిమిషాలు ఉంచాలి.
- వేయించి ఉంచుకున్న కోఫ్తాలను ఇందులో వేసి, బాగా మెత్తగా అయ్యేవరకు ఉడికించాలి.
- చపాతీలు, ఫ్రైడ్ రైస్, బిర్యానీ, పూరీలలో రుచిగా ఉంటుంది.

❑

## చెలిచిట్కా



మెంతి కూరతో వంటలు చేసేటప్పుడు చేదు తెలియకుండా ఉండాలంటే కాసేపు వేడినీటిలో ఉంచి దానికి కొద్దిగా ఉప్పు, పసుపు కలిపితే సరి.

# జుట్టు చిట్లడానికి కారణం



జుట్టు తడిగా ఉన్నప్పుడే పడుకోవడం, గట్టిగా ఉండే దుప్పట్లు, దిండ్లు, కాలుష్యం, పోషకలేమి, సౌందర్య ఉత్పత్తులు, సాధనాలు, సంరక్షణ లేకపోవడం.. ఇలా జుట్టు చిట్లడానికి బోలెడు కారణాలు..

కురులు ఆరోగ్యంగా, చిట్లకుండా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలి. ముఖ్యంగా ప్రొటీన్, ఇనుము, ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలున్న పదార్థాలను తీసుకోవాలి. పాలు, పాల ఉత్పత్తులు, గుడ్లు, చేపలు ఆకు కూరలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

– జుట్టుకు తప్పనిసరిగా పూతలు, కండిషనర్ వాడాల్సిందే. పూతలు కేశాలకు కావాల్సిన పోషణను అందించి తేమగా ఉంచు తాయి. మూడు నెలలకోసారి జుట్టు చివర్లను కత్తిరిస్తూ ఉండాలి.

4. తేనె, పెరుగు, అరటిపండు, బొప్పాయిలతో పూతలను ఇంట్లోనే ప్రయత్నించొచ్చు. వీటిని జుట్టుకు పట్టించి ఇరవై నిమిషాల తర్వాత

# ఇండక్షన్ స్టవ్‌తో జాగ్రత్తలు..

**ఇండక్షన్ స్టవ్.. మామూలు స్టవ్‌తో పోలిస్తే దీని వాడకంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఇబ్బందుల పాలవ్వక తప్పదు. ఈ క్రమంలో ఇండక్షన్ స్టవ్ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో ఓసారి చూద్దాం.**

❖ చాలామందికి ప్రతి వస్తువు కింద వస్త్రాన్ని పరిచే అలవాటు ఉంటుంది. ఇండక్షన్ స్టవ్ విషయంలోనూ అదే చేస్తారు. ఇలా చేయడం వల్ల దాని నుంచి ఉత్పత్తి అయ్యే వేడికి కింద ఉన్న వస్త్రం కాలిపోయే అవకాశం ఉంటుంది. తద్వారా స్టవ్ కూడా పాడవ్వచ్చు. కాబట్టి ఇండక్షన్ స్టవ్ కింద పేపర్ లేదా క్లాత్ లాంటివి పరచకూడదు.

❖ ఇండక్షన్ స్టవ్ విద్యుత్‌తో పనిచేస్తుంది. కాబట్టి వీలైనంత వరకు దీనిని చెక్క టేబుల్ పైన పెట్టడం మంచిది. అంతే కాకుండా సిరామిక్ టైల్స్, సిమెంట్ ఫ్లోర్ పైన కూడా పెట్టుకోవచ్చు. అయితే ఈ స్టవ్‌ని మెటల్ టేబుల్ పైన మాత్రం పెట్టకూడదు. దీనివల్ల షాక్ కొట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.



❖ ఇండక్షన్ స్టవ్ వాడుతున్నప్పుడు సాధ్యమైనంత వరకు దానికి సరిపోయే పాత్రలనే వాడడం మంచిది.

❖ కొందరు ఇండక్షన్ స్టవ్‌ని సైతం గ్యాస్ స్టవ్ పక్కనే పెడుతూ ఉంటారు. దీనివల్ల సాధారణ సందర్భాల్లో ఎటువంటి నష్టం కలగదు. కానీ ఎప్పుడైనా పొరపాటున గ్యాస్ లీకైతే మాత్రం ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉం టుంది. కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.

❖ ఇండక్షన్ స్టవ్‌ని రేడియోలు, టివిలు, కంప్యూటర్లకు దూరంగా ఉంచాలి. ఎందుకంటే అయస్కాంత క్షేత్ర ప్రభావం వల్ల అవి పాడైపోయే అవకాశాలున్నాయి.

❖ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్స్‌టెన్షన్ ప్లగ్ బాక్సులకు ఇండక్షన్ స్టవ్ ప్లగ్‌ని అనుసంధానించ కూడదు.

❖ మనలో చాలామందికి ఉన్న అలవాటు ఇంట్లో ఉన్న సామాను అంతటినీ సబ్బుతో రుద్ది రుద్ది తోమడం, అదే పనిని ఇండక్షన్ స్టవ్ విషయంలోనూ చేస్తామంటే కుదరదు. ఎందుకంటే ఇలా చేస్తే అది పాడైపోయే ప్రమాదం ఉంది. నీటిని ఉపయోగించకుండా మెత్తని వస్త్రంతో మాత్రమే దీనిని తుడవాలి. ❖. ఇండక్షన్ స్టవ్‌కి ఉన్న రంధ్రాల్లో దుమ్ము, ధూళి చేరకుండా చూసుకోవాలి. స్టవ్‌కి ఏమైనా పగుళ్లు వచ్చినట్లనిపిస్తే దానిని ఉపయోగించకూడదు.

❖. అలాగే స్టవ్‌కి దగ్గరలో ఎటువంటి లోహసామాగ్రిని ఉంచకూడదు. ❑

# అజహారుద్దీన్‌పై అనర్హత వేటు

## హెచ్‌సిఎ ఎన్నికల్లో పోటీ చేయకుండా కమిటీ నిర్ణయం

**హైదరాబాద్,అక్టోబరు 5,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికల్లో పోటీ చేయకుండా మహ్మద్ అజరుద్దీన్‌పై అనర్హత వేటుపడింది. జస్టిస్ లావు నాగేశ్వర్ రావు కమిటీ ఈనిర్ణయం తీసుకుంది.. గతంలో ఏకకాలంలో హెచ్‌సిఏ, డెక్కన్ బ్లూస్ కన్లబ్ అధ్యక్షుడిగా అజహరుద్దీన్ వ్యవరహించారు. హెచ్‌సిఏ అధ్యక్షుడిగా ఉండి నిబంధనలు ఉల్లంఘించినందుకు కమిటీ ఈఅనర్హత వేటు వేసింది. ఈమేరకు హెచ్‌సిఏ ఓటరు జాబితా నుంచి అజహరుద్దీన్ పేరును తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగాఅజహరుద్దీన్ ,ఇతర కార్యవర్గ సభ్యుల మధ్య విభేదాల నేపథ్యంలో హెచ్‌సిఏకు సంబంధించి పలు కేసులు కోర్టుల్లో ఉన్న విషయం తెలిసిందే. దీనిపై పలుమార్లు



విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు .ఈగందరగోళాన్ని తొలగించేందుకు ఎన్నికలు నిర్వహించడమే సరైన మార్గమమని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈనేపథ్యంలోనే నోటిఫికేషన్ జారీ చేసినట్లు సమాచారం. గతేడాది ఆగస్టు 22న హెచ్‌సిఏ పర్యవేక్షణ కోసం జస్టిస్ కక్రూ నేతృత్వంలో కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేయగా ..ఆకమిటీ సభ్యుల్లోనూ విభేదాలు తలెత్తాయి. దీంతో ఆకమిటీని రద్దు చేసిన సుప్రీంకోర్టు ..హెచ్‌సిఏ రోజువారీ కార్యకలాపాల నిర్వాహణ, ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను ..మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వర్‌రావుకు అప్పగించింది.

**అక్టోబర్ 20న ఎన్నికలు ..**

కాగా హెచ్‌సిఏ ఎన్నికలకు గత నెల 30న నోటిఫికేషన్ విడుదదలైంది. హెచ్‌సిఏ ఎన్నికల అధికారి విఎస్ సంపత్ నోటిఫికేషన్ జారీ చేశారు. హెచ్ సిఏ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి,సహాయ కార్యదర్శి,కోశాధికారి,ఈసీ పోస్టులకు అక్టోబర్ 11 నుంచి 13వరకు నామినేషన్ల స్వీకరించనున్నారు. 14న నామినేషన్లను పరిశీలన, 16వ తేదీలోపు నామినేషన్ల ఉపసంహారణకు అవకాశం కల్పించారు. 20న పోలింగ్ నిర్వహించి అదేరోజు సాయంత్రం ఫలితాలు వెల్లడించనున్నారు.

ఆట




# వరల్డ్‌కప్‌లో బోణీ కొట్టిన న్యూజిలాండ్

## డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌పై అదిరిపోయే విక్టరీ

## 9 వికెట్ల తేడాతో ఘనవిజయం..

## సెంచరీలతో అదరగొట్టిన డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర

**అహ్మదాబాద్:** వన్డేప్రపంచకప్ ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ దుమ్మురేపింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌పై అదిరిపోయే విక్టరీ సొంతం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 283 పరుగుల లక్ష్యాన్ని కేవలం ఒక్కవికెట్ మాత్రమే కోల్పోయి 36.2 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. ఓపెనర్ డెవాన్ కాన్వే భారీ సెంచరీ చేశాడు. 121 బాల్స్‌లో 19ఫోర్లు 3సిక్సర్లతో 152 పరుగులు సాదించాడు. మరో ఓపెనర్ విల్ యంగ్ డకౌన్ అయినా ..రచిన్ రవీంద్ర కూడా సెంచరీతో తనసత్తా చాటడంతో న్యూజిలాండ్ స్కోర్ వేగంగా పరుగుల తీసింది. రచిన్ రవీంద్ర 96బాల్స్‌లో 11ఫోర్లు ,5సిక్సర్లతో 123 పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. శామ్ కరణ్ ఒక్కడే వికెట్ సాధించాడు. క్రిస్ వోక్స్, మార్క్‌వుడ్ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అంతకుముందు టాస్‌గెలిచిన న్యూజిలాండ్ ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 282 పరుగులు చేసింది. జో రూట్ పరిణితి చెందిన ఇన్నింగ్స్ ఆడాడు. 86 బాల్స్‌లో 4ఫోర్లు, ఒక సిక్సర్‌తో 77 పరుగులు చేశాడు. అయితే మిగతావాళ్లంతా నిలకడగా ఆడలేకపోయారు. న్యూజిలాండ్ బౌలర్లు సమిష్టిగా రాణించారు. మ్యాట్ హెన్రీ 3వికెట్లు, మిచెల్ శాంట్నర్ 2వికెట్లతో ఇంగ్లండ్ పరుగులు ప్రవాహాన్ని అడ్డుకున్నాడు.

# ఆసియా క్రీడల్లో అదరగొట్టిన భారత్ ఆర్చర్లు

## స్వర్ణ పతకం సాధించిన మహిళలు, పురుషుల జట్లు

## స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్‌లో దీపిక పల్లికట్ జంటకు పసిడి

## పురుషుల సింగిల్స్‌లో సౌరభ్ ఘోషల్‌కు రజతం

**హాంగ్‌జౌ:** ఆసియా క్రీడలోన్ల భారత అర్చర్లు అదరగొడుతున్నారు. గురువారం ఉదయం జరిగిన మహిళల కాంపౌండ్ అర్చరీ టీం విభాగంలో భారత అర్చర్లు జ్యోతి వెన్నం, అదితి స్వామి, పర్ణీత్ కౌర్ బృందం స్వర్ణ పతకం గెలుచుకోగా.. ఇదే విభాగానికి చెందిన పురుషుల టీమ్ కూడా పసిడి పతకం సాధించింది. ప్రవీణ్ బజాస్ ,అభిషేక్ వర్మ ప్రథమేస్ సమాధాన్, జావ్‌కర్ బృందం దక్షిణ కొరియా జట్టుని 235-230 తేడాతో ఓడించడంతో భారత్ ఖాతాలో 21స్వర్ణ పతకం చేరింది. అంతకుముందు జరిగిన సెమీస్‌లో భారత బృందం చైనీస్ తైపీ జట్టుపై 234-224 తేడాతో గెలుపొంది ఫైనల్‌కు చేరింది. సీనియర్ స్క్వాష్ ప్లేయర్ సైరబ్ ఘోషల్ పురుషుల సింగిల్స్‌లో రజత పతకం సాధించాడు. 37ఏళ్ల సౌరబ్ ,తర్వాత పట్టుతప్పి వరుసగా మూడు గేముల్లో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకున్నాడు. స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లో హరీందర్‌పాల్,దీపిక పల్లికల్ జంట మలేషియాపై 11-10, 11-10, తేడాతో గెలిచి పసిడి పతకాన్ని అందుకుంది.

**రెజ్లింగ్‌లో వరో కాంస్యం..**

రెజ్లింగ్‌లో భారత్ మరోకాంస్య పతకం చేరింది. మహిళల 53కిలోల విభాగంలో 19 ఏళ్ల అంతిమ్ పాంగల్





సంచలన విజయం సాధించింది. ఒలింపిక్ మెడలిస్ట్ అయిన బ్యాట్ -ఓచిర్ బోలోర్టుయా (మంగోలియా)ను 3-1 తేడాతో ఉడిచింది. ఈ ఆసియా క్రీడలోన్ల మహిళల రెజ్లింగ్‌లో భారత్‌కి ఇదే తొలిపతకం కావడం విశేషం. మరో కాంస్య పతక పోరులో భారత్‌కు నిరాశే ఎదురైంది. మహిళల 50కేజీల విభాగంలో పుజా గెహ్లాట్ 2-9 తేడాతో అక్టెంగే కెయునిమ్జేవా (ఉబ్జెకిస్తాన్ )చేతిలో ఓటమిపాలైంది. పురుషుల రెజ్లింగ్ కాంస్య పతక పోరులో నవీన్ కూడా పరాజయం పాలయ్యాడు. గ్రీకో రోమన్ (జీఆర్ 130 కేజీలు) విభాగంలో కిమ్ మిన్‌సోక్ (దక్షిణకొరియా )చేతిలో 1-5 తేడాతో ఓటమి చవిచూశాడు.

**సెమీస్‌లో భారత్,పాక్**

భారత మహిళల హాకీ జట్టు సెమీస్‌లో చైనా చేతిలో ఓటమి పాలైంది. భారత్ 0-4 తేడాతో ఘోర పరాజం చవిచూసింది. ఇక మనజట్టు అక్టోబర్ 7న జరిగే కాంస్య పతక పోరులో జపాన్ లేదా దక్షిణ కొరియాతో తలపడనుంది. మరోవైపు పురుషుల కబడ్డీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతుంది. గ్రూప్‌దశలోని నాలుగు మ్యాచ్‌లలో విజయం సాధించి సెమీస్‌కు దూసుకెళ్ళింది. జపాన్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో భారత్ 56-30 తేడాతో విజయం సాధించింది. శుక్రవారం సెమీఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది.



ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిపి డిఎస్ చౌహాన్, ఇతర అధికారులు

# ప్రపంచకప్ వన్డే మ్యాచ్‌లకు పటిష్ట భద్రత : సిపి డిఎస్ చౌహాన్

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 5 ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఐసిసి ప్రపంచకప్ -2023 క్రికెట్ మ్యాచ్‌లకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి చౌహాన్ మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో ఈనెల6వ తేది నుంచి పదో తేది వరకు క్రికెట్ క్రీడలు జరుగుతున్నాయని, స్టేడియంలో సుమారు 39వేల కెపాసిటి ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా 1200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మ్యాచ్‌లు సజావుగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రేక్షకుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. స్థానిక పోలీసులతోపాటు, ట్రాఫిక్, టిఎస్ఎస్‌పి, ఎఆర్ పోర్స్, ఎస్ఓటి, సిసిఎస్, షీటీమ్, మౌంటెడ్ పోలీసులు బందోబస్తులో ఉంటారని తెలిపారు. వీరితో పాటు ఫైర్‌సేఫ్టీ, ఇతర అధికారులు కూడా ఉంటారని తెలిపారు. స్టేడియం చుట్టూ ప్రక్కల వాహన తనిఖీ కేంద్రాలు ఉంటాయని, పార్కింగ్ స్థలాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ నుంచి నిఘా ఉంటుందని, స్టేడియంలో ప్రతి ఒక్కరిని గమనిస్తామని తెలిపారు.బిడి టీమ్‌ల సహాయంతో గస్తీ ఉంటుందని, తణక్షమే స్పందించేందుకు కమ్యూనికేషన్ సదుపాయం ఉందన్నారు. స్టేడియం ఎంట్రీ పాయింట్‌ల వద్ద ప్రత్యేకంగా తనిఖీలు చేస్తామని, అసాంఘిక శక్తుల కదలికలు గమనిస్తామని తెలిపారు.ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై నిఘా ఉంచుతామని, మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రేక్షకులకు స్టేడియంలోకి అనుమతిస్తామని తెలిపారు. క్రికెట్ స్టేడియంలోకి ల్యాప్‌టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిల్స్, కెమెరాలు, సిగరేట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు,అగ్గిపెట్టెలు, లైటర్లు, పదునైన వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యులర్లు, నాణేలు, పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు పరిమళ ద్రవ్యాలు, తినుబండరాలు అనుమతి లేదని తెలిపారు. సెల్‌ఫోన్‌లు మాత్రమే అనుమతి ఇస్తామని, ప్రేక్షకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. స్టేడియంలో ఉచితంగా మంచినీరు అందిస్తారని, తినుబండరాలు అధిక రేట్లకు విక్రయించకుండా నిఘా పెట్టినట్లు తెలిపారు. విక్రయదారులు కూడా ఎక్కడపడితే అక్కడ తిరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ జరిగే రోజుల్లో భారీ వాహనాలను దారి వాహనాలను దారి మళ్లిస్తామని సిపి చౌహాన్ తెలిపారు. మ్యాచ్ జరిగే రోజుల్లో సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి వరకు భారీ వాహానాలను దారి మళ్లిస్తామని తెలిపారు. ఉప్పల్‌కు వచ్చే అన్ని రహదారుల ప్రయాణికులు ఈనెల 6 నుంచి పదో తేది వరకు పోలీసులు సూచనలు పాటించాలని కోరారు.

# న్యూజైసా టెక్నాలజీస్ లిస్టింగ్ ర్యాలీ


**ముంబై, అక్టోబరు 5:** న్యూజైసా టెక్నాలజీస్ ఐపిఒ గురువారం మార్కెట్లో అడుగు పెట్టింది. ఇష్యూ ధర కంటే 51శాతం అధిక ప్రీమియం రేటు రూ.71 వద్ద లిస్టింగ్ జరిగింది. కంపెనీ ఐపిఒ కోసం షేర్ ప్రైస్ బ్యాండ్ రూ.44-47గా నిర్ణయించిన సంగతి విదితమే. కంపెనీ ఐపిఒ కోసం లాట్ పరిమాణం 3వేలు ఈక్విటీ షేర్లను విక్రయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒను సెప్టెంబరు 25 నుంచి సెప్టెంబరు 27 వరకు గతంలో తెరచి ఉంచింది. విశేష్ హండా, ముకుంద్ రాఘవేంద్ర కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నారు. సెప్టెంబరు 16, 2023 నాటికి ప్రమోటర్లు సమిష్టిగా 1,78,56,000 ఈక్విటీ షేర్లను కలిగి ఉన్నారు. ఇది కంపెనీ పోస్ట్-ఇష్యూ సబ్‌స్క్రైబ్డ్, బ్రాండింగ్ వంటి వ్యాపార అవసరాలతో పాటు కార్పొరేట్ ఖర్చులు, వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం




వినియోగించాలని నిర్ణయించింది. 2020లో ప్రారంభించబడిన కంపెనీ రిఫర్బిష్డ్ ఎలక్ట్రానిక్ పరికరాల విక్రయ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఈ కంపెనీ ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, పెరిఫెరల్స్ వంటి ఉపయోగించిన గాడ్జెట్‌లను సేకరించి, వాటిని పునరుద్ధరించి, తుది వినియోగ కస్టమర్ల వ్యాపారాలు లేదా రిటైల్‌కు నేరుగా విక్రయిస్తుంది. ఐటి ఉత్పత్తుల ప్రత్యక్ష విక్రయాలలో నిమగ్నమై ఉంది. న్యూజైసా టెక్నాలజీస్ ఇ-కామర్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విద్యార్థులు, గృహ వినియోగదారులు, ఎస్ఎంఇలు, పని చేసే నిపుణులతో కూడిన పాన్ ఇండియా కస్టమర్ బేస్‌ను కలిగి ఉంది.

# తొమ్మిదేళ్ల గరిష్టానికి సేవల రంగం వృద్ధి

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఈ యేడాది సెప్టెంబర్‌లో భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. కొత్త వ్యాపారంలో సానుకూల డిమాండ్, ఉత్పత్తి కారణంగా సేవల రంగ వృద్ధి గత నెలలో




61 పాయింట్లతో తొమ్మిదేళ్ల గరిష్టానికి చేరాయి. గురువారం విడుదలైన గణాంకాల ప్రకారం, అంతకుముందు ఆగస్టులో ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచి 60.1 పాయింట్లుగా ఉన్న విషయం విదితమే. గతేడాది సెప్టెంబర్‌లో సేవల పిఎంఐ 56.7 పాయింట్లు నమోదైంది. ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగినప్పటికీ, సేవల రంగంలో కార్యకలాపాలు మెరుగ్గా కొనసాగుతున్నాయి. డిమాండ్ బలంగా కొనసాగడం, కొత్త వ్యాపారం 13 యేళ్లలోనే అత్యంత మెరుగ్గా ఉండడంతో భారత సేవా రంగం పెరిగింది. దేశీయంగానే కాకుండా విదేశీ డిమాండ్ సానుకూలంగా ఉందని ఎస్అండ్‌పి గ్లోబల్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పోలియానా డి లిమా అన్నారు. రానున్న సంవత్సరాల్లో సేవా రంగ వ్యాపారం ఆశాజనకంగా ఉంది. వ్యాపారం మెరుగుపడడం ద్వారా ఉద్యోగాల కల్పన నిలకడగా ఉంటుందని డి లిమా పేర్కొన్నారు.

# ఏఐ ఎతిహాద్ పేమెంట్స్‌తో ఎన్‌పిసిఐ డీల్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) అనుబంధ సంస్థ అయిన ఎన్‌పిసిఐఇంటర్నేషనల్ పేమెంట్స్, ఏఐఎతిహాద్ పేమెంట్స్‌తో ఒప్పందం చేసుకోనుంది. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆధ్వర్యంలోని బృందం ఈ నెల 5,6 తేదీల్లో అబుదాబిలో పర్యటించనుంది. ఈ సందర్భంగా ఈ ఒప్పందంపై ఇరువైపులా సంతకాలు చేయనున్నారు. ఈ ఒప్పందంతో సీమాంతర చెల్లింపులకు వీలు కలుగనుంది. పెట్టుబడులకు సంబంధించిన భారత్- యుఎఇ 11వ అత్యున్నత స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశానికి మంత్రి పీయూష్ గోయల్ సహాధ్యక్షత వహించనున్నారు. అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఎండి షేక్ హామీద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ కూడా సహాధ్యక్షత వహిస్తారు. ముబ దాలా ఎండి, సిఇఒ ఖల్దూన్ అల్ ముబారక్‌తో మంత్రి గోయల్ ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. యుఎఇ ఇండియా బిజినెస్ కౌన్సిల్, ఇరు దేశాలకు చెందిన వ్యాపార వేత్తల తోనూ సమావేశం కానున్నారు. ఇరు దేశాల్లో మరో దేశం పెట్టుబడులకు సంబంధించి ఎదురయ్యే సవాళ్లు, ఇతర అంశాలపై రెండు దేశాలు చర్చించనున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు జాయింట్ టాస్క్‌ఫోర్స్ రూపంలో సాధించిన మంత్రి పీయూష్ గోయల్ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక వాణిజ్యం ప్రోత్సాహానికి వీలుగా రెండు దేశాల మధ్య 2013లో జాయింట్ టార్క్‌ఫోర్స్ ఏర్పాటు కావడం విశేషం.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలకు బ్రేక్ పడింది. గురువారం లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ చివరికి 406 పాయింట్లు పుంజుకొని 65,632 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 108 పాయింట్లు పెరిగి 19,544 పాయింట్ల వద్ద నిలిచింది. రెండు రోజుల నష్టాల పరంపరను అధిగమించిన నిఫ్టీ 19,550పైన స్థిరపడింది. ఆటో, బ్యాంకు, ఐటి కేపిటల్ గూడ్స్ లాభపడగా, ఫార్మా, పవర్, పిఎస్‌యు బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు కనిపించాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, లార్సెన్ అండ్ టూబ్రో, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు లాప్ గెయినర్స్‌గా నిలిచాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హిండాల్కో, సిప్లా,



ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియడంతో, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6శాతం పెరిగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.25 వద్ద నిలిచింది.

# ఎల్ఐసికి రూ.84 కోట్ల పెనాల్టీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇండియా ద్వారా కోట్లాది మంది బీమా పాలసీలను పొందుతుంటారు. ప్రజల కోసం ఈ ఎల్ఐసి కంపెనీ రకరకాల పాలసీలను రూపొందిస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను శాఖ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి)కి షాకిచ్చింది. పన్నుకు సంబంధించిన నోటీసులు జారీచేసింది. ఇది మూడు అసెస్‌మెంట్ సంవత్సరాలలో లైఫ్ ఇనూరెన్స్ కార్పొరేషన్ చెల్లించని పన్ను మొత్తం గత వారం ఐటి నోటీసు అమల్లోకి వచ్చింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎల్ఐసి కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. ఎల్ఐసి రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. 2012-13, 2018-19, అలాగే 2019-20 అసెస్‌మెంట్ సంవత్సరాలలో పన్ను చెల్లించనందుకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇండియా (ఎల్ఐసి)కి జరిమానా విధించబడింది. 2012-13 అసెస్‌మెంట్ సంవత్సరానికి, అంటే 2011 -12 ఆర్థిక సంవత్సరంలో రూ.12.61 కోట్ల జరిమానా విధించారు.



2018 -19 అసెస్‌మెంట్ సంవత్సరానికి రూ.3382 కోట్లు, 2019-20 ఆర్థిక సంవత్సరానికి రూ.37.58 కోట్ల జరిమానా విధించబడింది. ఐటి చట్టం 1961లోని సెక్షన్ 271(1)(సి), 270 ఏ నిబంధనలను ఎల్ఐసి ఉల్లంఘించిందని, జరిమానా విధించినట్లు సెప్టెంబరు 29న దాఖలు చేసిన నోటీసులో ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది.

# లండన్ ఆధారిత రెస్టారెంట్ చైన్‌తో రిలయన్స్ జత

**ముంబై, అక్టోబరు 5:** దేశంలో ఈస్తటిక్ కేఫ్‌లు, స్వదేశీ కాఫీ చెయిన్‌లకు డిమాండ్ పెరుగుతున్న వేళ, రిలయన్స్ బ్రాండ్స్ ఇప్పుడు భారతదేశానికి లండన్ ఆధారిత రెస్టారెంట్ చైన్‌తో జతకట్టింది. 'మోస్ట్ ఇన్స్టాగ్రామబుల్ కేఫ్స్' తీసుకొచ్చేందుకు భారీ కసరత్తును మొదలు పెట్టింది. రిలయన్స్ బ్రాండ్ లండన్‌కు చెందిన ఇఎల్అండ్ఎన్ కేఫ్ చైన్‌ను ఇండియాలో ప్రారంభించాలని నిర్ణయించినట్లు ఈ యేడాది జరిగిన త్రైమాసిక సమావేశంలో వెల్లడించింది. ఇఎల్అండ్ఎన్ కేఫ్స్ యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్న ప్రత్యేకమైన ఆహార పానీయాల రిటైల్ బ్రాండ్ ఇప్పటికే ఇది ప్రపంచవ్యాప్తంగా ఫ్రాన్స్, ఇటలీ, లండన్, సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాల్లో తన మార్కెట్‌ను విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా 27కిపైగా సంస్థలను కలిగి ఉంది. ఇఎల్అండ్ఎన్ ఫ్రెంచ్, అరేబియన్-నేపథ్య ఇంటీరియర్స్, యూత్-సెంట్రిక్ వాతావరణంతో అత్యంత సుందరమైన, సౌందర్య కేఫ్‌లను కలిగి ఉన్న బ్రాండ్‌గా గుర్తింపును కలిగి ఉంది. దీనికి ముందు రిలయన్స్ రిటైల్ ప్రముఖ యుకే శాండ్‌విచ్అండ్ కాఫీ చైన్ ప్రెట్ ఎ మాంగర్‌తో జతకట్టింది. దేశంలో తొలి అవుట్‌లెట్‌ను ముంబైలో ప్రారంభించింది. అంబానీల కొత్త కాఫీ చెయిన్ టాటా గ్రూప్‌కు చెందిన స్టార్‌బక్స్‌కు గట్టి పోటీనిస్తుంది. 2024 తొలి నెలల్లో ముఖేష్ అంబానీ దేశంలో మొదటి ఇఎల్అండ్ఎన్ కేఫ్ ప్రారంభం కావొచ్చని తెలుస్తోంది.




# వాణిజ్యం

## జిందాల్ చేతికి ఎంజి మోటార్స్

**ముంబై, అక్టోబరు 5:** దేశీయ కంపెనీలు ప్రస్తుతం ఆటో రంగంలో సంచలనాలకు తెరతీస్తున్నాయి. ప్రపంచ స్థాయి కంపెనీలను చేజిక్కించుకుంటూ ముందుకు సాగుతున్నాయి. తాజాగా జెఎస్ డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, షాంఘైకి చెందిన సేక్ మోటార్ కార్ప్ మధ్య నెలల తరబడి చర్చలు ముగిశాయి. ఈ క్రమంలో ఎండి మోటార్ ఇండియాను నడిపేందుకు ఒక మహా కూటమి కోసం నిబంధనలను ఖరారు చేసుకున్నాయి. దీపావళి నాటికి దీనిపై అధికారికంగా కంపెనీ వర్గాలు ప్రకటన చేసే అవకాశం ఉంది. కాగా ఈ డీల్ కారణంగా ఎంజి మోటార్ ఇండియా విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని తెలుస్తోంది. కొత్తగా ఏర్పడిన కూటమి జనవరి 2024 నాటికి ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేస్తుంది. ఈ ఒప్పందం అనేక దశల్లో అమలు చేయబడుతుందని, దీని ముగింపులో ఎంజి మోటార్ చైనా కంపెనీగా నిలిచిపోతుందని పేర్కొంది. మొదటిదశలో జిందాల్ కంపెనీ 32-35శాతం వాటాలను కలిగి ఉండనుంది. అలాగే మెజారిటీ 51 శాతం వాటాలను సేక్ హోల్డ్ చేస్తుంది. మిగిలిన వాటాలను భారతీయ ఆర్థిక సంస్థ కలిగి ఉండనుందని తెలిసింది. ఇదే క్రమంలో ఎంజి భారతీయ డీలర్లు, స్థానిక ఉద్యోగులు 6-7శాతం కలిగి ఉండనున్నారు. దీనికి అనుగుణంగా ఎంజి మోటార్ ఇండియా తన ఐపిఒను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రారంభించనుంది. దీనిలో సేక్ తన స్టాక్‌ను విక్రయించి చైనా యాజమాన్యాన్ని 38-40శాతానికి తగ్గించింది.

## డీజిల్‌పై రూ.20 పెంచిన షెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** షెల్ ఇండియా డీజిల్ ధరలను కేవలం వారు వ్యవధిలో లీటరుకు రూ.20 పెంచింది. అయితే ఆధిపత్య ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్లు వరుసగా 18వ నెలలో రేట్లను ఫ్రీజ్ చేశారు. అంతర్జాతీయ చమురు ధరలు బ్యారెల్‌కు యుఎస్‌డి 90కి చేరుకోవడంతో, ప్రపంచంలో రెండో అతిపెద్ద చమురు, గ్యాస్‌కంపెనీ యొక్క భారతదేశ యూనిట్ గత వారం ఇంధన ధరలను లీటరుకు రూ.4 చొప్పున ప్రతిరోజూ పెంచడం ప్రారంభించిందని కంపెనీ డీలర్లు, పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఫలితంగా షెల్ ఇండియా, దీని 346 పెట్రోల్ పంపులు ఎక్కువగా దక్షిణ మరియు పశ్చిమ రాష్ట్రాల్లో మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ముంబైలో లీటరు డీజిల్‌ను రూ.130, చెన్నైలో రూ.129గా విక్రయిస్తోంది. షెల్ బంకుల్లో పెట్రోల్ లీటరు రూ.117-118గా ఉంది. అదేవిధంగా ముంబైలోని ప్రభుత్వ రంగ కంపెనీ పెట్రోల్ పంపులలో లీటరు పెట్రోల్ ధర రూ.106.31, చెన్నైలో రూ.102.63లుగా ఉంది. పిఎస్‌యూ పంపుల్లో డీజిల్ ధర ముంబైలో రూ.94.27గా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.